# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

10.10.2025
శుక్రవారం Friday

సంపుటి (volume): 1
సంచిక (Issue): 111

పేజీలు : 12
Pages : 12

వెల రూ. 2.00

Published from : Hyderabad
Circulated to : Telangana









## ముంబైలో బ్రిటన్ ప్రధాని స్టార్మర్కు

# మోడీ స్వాగతం

**ఇరుదేశాల సంబంధాలు బలోపేతంపై స్టార్మర్ వ్యాఖ్యలు**

**భారత్ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతోందని కితాబు**

**ముంబై :** రెండు రోజుల పర్యటనలో భాగంగా బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ భారత్‌లో పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో గురువారం ముంబయిలో ప్రధాని మోదీ–స్టార్మర్ భేటీ అయ్యారు. ఈ సమావేశం కోసం రాజ్‌భవన్‌కు వచ్చిన యూకే ప్రధానిని మోదీ స్వాగతించారు. దీనికి సంబంధించిన చిత్రాలను విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్

మిగతా 2 లో

## ఇజ్రాయెల్, హమాస్ మొదటి దశ శాంతి ఒప్పందం

**ఒప్పందంపై ఇరుపక్షాలు సంతకం చేశాయని ట్రంప్ వెల్లడి**

**ట్రంప్ చొరవను స్వాగతించిన మోడీ**

4

# స్థానిక ఎన్నికల ప్రక్రియకు బ్రేక్

## బీసీ రిజర్వేషన్ల జీవో 9పై హైకోర్టు స్టే

- నోటిఫికేషన్ పైనా స్టే విధిస్తూ ఆదేశాలు
- కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశం
- రెండురోజుల పాటు హైకోర్టులో సమగ్ర వాదనలు
- నోటిఫికేషన్ ఇచ్చాక కోర్టులు జోక్యం చేసుకోరాదన్న ఏజీ

**తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలకు తాత్కాలిక బ్రేక్ పడింది. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల అమలు జీఓ 9పై హైకోర్టు స్టే విధించింది. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ పైనా స్టే విధించి షాక్ ఇచ్చింది. ఈ మేరకు బీసీ రిజర్వేషన్లపై విచారణను 4 వారాలపాటు వాయిదా వేసింది. అనంతరం రెండు వారాల్లోపు అన్ని పార్టీలు కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించింది.**

**హైదరాబాద్, అక్టోబర్ 9:** గురువారం బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో రెండో రోజు వాదనలు జరిగాయి. ఈ సందర్భంగా ప్రభుత్వ వాదనలు విన్న న్యాయస్థానం.. తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేలా జారీ చేసిన జీవో 9పై హైకోర్టు స్టే విధించింది. అయితే, జీవో 9 విడుదల అనంతరం హైకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ మేరకు బుధవారం పిటిషన్లపై న్యాయస్థానం విచారణ చేపట్టి నేటికి వాయిదా వేసింది. ఇవాళ మరోసారి విచారణ చేపట్టిన ధర్మసనం.. ప్రభుత్వం తరఫు వాదనలు విని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో రాష్ట్రంలో ఎన్నికల షెడ్యూల్ తాత్కాలికంగా నిలిచిపోయింది. రాష్ట్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం తరపున సమగ్రమైన కౌంటర్‌ను దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించింది. ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేసిన తర్వాత.. రెండు వారాల్లోపు కౌంటర్ దాఖలు చేయాలని పిటిషనర్లకు సూచించింది. హైకోర్టు ఆదేశాలతో స్థానిక సంస్థల ఎన్నికల పక్రియపై సందిగ్ధత నెలకొంది. ఈ క్రమంలో బీసీలకు స్థానిక సంస్థల

మిగతా 2 లో




## రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం



**స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను నిలిపివేత**

02

# అమెరికా, భారత్ బంధాలు పెంచాలి

**అమెరికా ప్రతినిధుల బృందంతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ**



**హైదరాబాద్, అక్టోబర్ 9:** అమెరికా తీసుకుంటున్న నిర్ణయాలు, అనుసరించే విధానాలన్నీ సానుకూల దృక్పథంతో ఇరు దేశాల మధ్య సంబంధాలను మరింత పెంపొందించేలా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. తెలంగాణకు వచ్చిన అమెరికా హడ్సన్ ఇన్స్టిట్యూట్‌కు చెందిన 16 మంది ప్రతినిధుల బృందంతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గురువారం సచివాలయంలో సమావేశం అయ్యారు.

02



# హైకోర్టు వద్ద ఉద్రిక్తత

- బీసీ సంఘాల నేతల ఆందోళన
- సీఎంకు వ్యతిరేకంగా నినాదాలు

**హైదరాబాద్,అక్టోబర్ 9:** బీసీ రిజర్వేషన్ల జీవోపై హైకోర్టు స్టే విధించడంతో హైకోర్టు ఎదుట బీసీ సంఘాల నాయకులు ఆందోళనకు దిగారు. గేట్ నెం.4 దగ్గర నినాదాలు చేస్తూ.. రోడ్డుపై బైఠా యించారు. సీఎం డౌన్‌డౌన్ అంటూ కోర్టు వద్ద బీసీ సంఘాలు నేత లు నినాదాలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనలు చేశారు.రాష్ట్ర ప్రభుత్వం

మిగతా 2 లో

# రాష్ట్రవ్యాప్తంగా హ్యామ్ రోడ్లు

- దశలవారీగా పనులు వేగవంతం చేయాలి : డిప్యూటీ సీఎం భట్టి
- మొదటి దశలో 10,986 కోట్లతో నిర్మాణం: కోమటిరెడ్డి



02



## రాజకీయ ప్రయోజనాల కోసం పాకులాట

- రేవంత్ సర్కార్ చేతకానితనం వెల్లడైంది
- బీసీ రిజర్వేషన్లపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

02



03

# సర్కార్ నడవట్లేదు.. నడుస్తున్నది

రాష్ట్రంలో సర్కారు నడపట్లేదు.. సర్కస్ నడుపుతున్నారని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వా హక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. బస్ భవన్ వద్ద నిరసనలో భాగంగా ఆయన మాట్లాడారు. ఉదయం మా పార్టీ నేతలను గృహ నిర్బంధం చేశారు.. తర్వాత వెళ్లవచ్చన్నారు. ఇక్కడికి వచ్చాక మళ్లీ అరెస్టు చేస్తున్నారు. ఏం చేస్తున్నారో అర్థం కావట్లేదు.

- మహిళలకు ఉచిత బస్సు.. మగాళ్లపై ఛార్జీల భారం
- బస్ భవన్ వద్ద బిఆర్ఎస్ నేతల ఆందోళన
- ఎండీ నాగిరెడ్డిని కలిసి వినతిపత్రం ఇచ్చిన కేటీఆర్

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# మొక్కజొన్నకు మద్దతు ధర

## ప్రభుత్వమే సేకరించాలని నిర్ణయం



**హైదరాబాద్,అక్టోబర్9:** తెలంగాణలో మొక్కజొన్న రైతులకు శుభవార్త. మొక్కజొన్న పంటను మద్దతు ధరకు సేకరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయం రైతుల్లో ఆనందాన్ని నింపింది. మొక్కజొన్న పంట సేకరణ అంశంపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. రైతుల సమస్యలను వివరించి, మద్దతు ధరకు కొనుగోళ్లను ప్రారంభించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది కూడా కేంద్రం సహకారం లేకుండానే సుమారు 160 కోట్ల వ్యయంతో మొక్కజొన్న, జొన్న పంటలను మద్దతు ధరకు సేకరించింది. రైతులను నష్టాల నుండి రక్షించేందుకు ఇదే విధానాన్ని ఈసారి కూడా కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. పెసర, మినుము, సోయా చిక్కుడు, కంది, వేరుశనగ వంటి పంటలను సేకరించడంలో కేంద్ర ప్రభుత్వం 25శాతం సీలింగ్ విధించింది. కానీ, రాష్ట్ర ప్రభుత్వం రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఆ పరిమితిని మించి పంటల సేకరణ కొనసాగిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని మరోసారి కోరింది.. కేవలం మద్దతు ధర ప్రకటించి వదిలేయడం కాకుండా, మొక్కజొన్న, జొన్న పంటల కొనుగోలుకు రాష్ట్రానికి సహకరించాలని విజ్ఞప్తి చేసింది. అలాగే, మిగతా పంటలపై ఉన్న 25 శాతం సీలింగ్‌ను పూర్తిగా ఎత్తివేయాలని కూడా రాష్ట్రం కోరింది. రైతుల ఆదాయాన్ని రక్షించడానికి, పంటలకు న్యాయమైన ధరలు లభించేలా చర్యలు తీసుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తుమ్మల తెలిపారు.

# భారీ మొత్తంలో మాదకద్రవ్యాల పట్టివేత

## హైదరాబాద్‌లో ఈగిల్ టీమ్ దాడులు

**హైదరాబాద్, అక్టోబర్ 9:** హైదరాబాద్ నగరంలో పోలీసులు భారీ మొత్తంలో మాదకద్రవ్యాలను పట్టుకున్నారు. జీడిమెట్లలో 220 కిలోల ఎఫిడ్రిన్‌ను స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ అంతర్జాతీయ మార్కెట్‌లో రూ.72 కోట్లు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. దేశీయంగా రూ.10 కోట్లు ఉంటుందన్నారు. నగరంలోని ఓ రసాయన పరిశ్రమలో తయారు చేసినట్లు గుర్తించారు. ఈ కేసులో నలుగురు నిందితులను అరెస్టు చేశారు. మరొకరు పరారీలో ఉన్నారని పోలీసులు వెల్లడించారు. ఈ మాదకద్రవ్యాల తయారీలో ప్రధాన నిందితుడిగా శివరామకృష్ణ ఉన్నట్లు గుర్తించారు. డ్రగ్ తయారీకి వాడిన ఫార్ములాను సైతం స్వాధీనం చేసుకున్నారు. ఈగిల్ టీమ్ దాడిలో ఈ ఘటన వెలుగు చూసింది.

# రాజకీయ ప్రయోజనాల కోసం పాకులాట

## రేవంత్ సర్కార్ చేతకానితనం వెల్లడైంది

## బీసీ రిజర్వేషన్లపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**న్యూఢిల్లీ,అక్టోబర్9:** కాంగ్రెస్ పార్టీ బీసీలను రాజకీయంగా వాడుకుంటోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. బీసీలకు న్యాయం చేయాలన్న ఆలోచన కాంగ్రెస్ పార్టీకి ఏనాడూ లేదని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్లలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 9పై హైకోర్టు స్టే విధించడంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. రిజర్వేషన్లలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన విధానం దురదృష్టకరమని పేర్కొన్నారు. రేవంత్ సర్కార్ చేతకాని తనం కారణంగానే.. ఈ తీర్పు వెలువడిందని విమర్శించారు. బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వాలన్న విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఆయన ఆరోపించారు. అందుకే ముందగానే ప్లాన్ 'బీ'ని సిద్ధం చేసుకుని ఇవాళ హైకోర్టులో తూతూమంత్రంగా వాదనలు వినిపించిందని కిషన్ రెడ్డి విమర్శించారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే.. సుప్రీంకోర్టు రిజర్వేషన్లపై 50? క్యాప్‌ను నిర్దేశిరచిందని గుర్తు చేశారు. ఈ విషయం తెలిసినా.. రాజ్యాంగపరమైన నిబంధనలపై కనీస అవగాహన లేకుండా రేవంత్ సర్కారు వ్యవహరించిందని పేర్కొన్నారు. బీసీల రిజర్వేషన్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును బీజేపీ తీవ్రంగా ఖండిస్తోందని కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

# స్టే రావడానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వం

## మైండ్ అప్లై చేయని నేతలు: రామ్‌చందర్ రావు

**హైదరాబాద్,అక్టోబర్ 9 :** బీసీ రిజర్వేషన్లపై స్టే రావడానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వమని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామ్‌చందర్ రావు ఆరోపించారు. 42 శాతం రిజర్వేషన్‌లకు బీజేపీ మద్దతు పలుకుతోందని స్పష్టం చేశారు. బీసీల అంశాని కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ లబ్ధి కోసం వాడుకుంటోందని విమర్శించారు. గవర్నర్‌కి పంపిన తర్వాత బిల్లు కోసం 3 నెలల సమయం ఉంది.. ఎందుకు తొందర పడుతునారని సూచించారు. బిల్లు ఆమోదానికి 3 నెలల సమయం ఉండగా ఎందుకు బిల్లు తెచ్చారో కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పాల్సిన అవసరం ఉందని రామ్‌చందర్ రావు నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీల పట్ల చిత్తశుద్ధి లేదు కాబట్టే.. ఇలాంటి పరిస్థితి వచ్చిందని విమర్శించారు. బీసీ రిజర్వేషన్లను బీజేపీ అడ్డుకుంటుందని మాట్లాడుతారు తప్ప.. కనీసం రిజర్వేషన్ల అంశంపై కాంగ్రెస్ నేతలు మైండ్ అప్లై చేశారా.. అని ఎద్దేవా చేశారు. కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ ఇచ్చిన బాధ్యత మీది. ఆర్డినెన్సు తెచ్చింది మీరు.. బిల్లు తెచ్చింది మీరు.. కానీ బీజేపీనీ అంటునారని రామ్‌చందర్ మండిపడ్డారు. మీరిచ్చిన హామీని మీరు అమలు చేయకుండా బిజెపిపై విమర్శలు ఎలా చేస్తారని అన్నారు.

# స్థానిక ఎన్నికల ప్రక్రియకు బ్రేక్

మొదటి పేజీ తరువాయి

ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు ఇస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 9పై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై స్టే ఇచ్చింది. రిజర్వేషన్ల అంశంపై విచారణను ఆరువారాలకు వాయిదా వేసింది. నాలుగు బీసీ రిజర్వేషన్లపై రెండురోజుల పాటు సుదీర్ఘంగా వాదనలు విన్న ధర్మాసనం ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. గురువారమే స్థానిక సంస్థల ఎన్నికల కోసం నోటిఫికేషన్ విలువడింది. నోటిఫికేషన్‌పై సైతం హైకోర్టు స్టే విధించింది. దాంతో ఎన్నికల పక్రియ నిలిచిపోనున్నది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు కోసం ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల జీవో నంబర్ 9ని జారీ చేసింది. ఈ జీవోను సవాల్ చేస్తూ బుట్టెంబారి మాధవరెడ్డి, సముద్రాల రమేశ్ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. బీసీ రిజర్వేషన్లకు మద్దతుగా ఆర్ కృష్ణయ్య, వీ హన్మంతరావుతో పాటు పలువురు ఇంప్లీడ్ పిటిషన్లు వేశారు. ఆయా అన్ని పిటిషన్లను సీజే జస్టిస్ ఏకే సింగ్ నేతృత్వంలోని ధర్మాసనం బుధవారం విచారణ ప్రారంభించింది. తాజాగా రిజర్వేషన్ల అంశంపై గురువారం సైతం వాదనలు కొనసాగాయి. ప్రభుత్వం తరఫున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ వెలువడిందని కోర్టుకు చెప్పారు. కొందరు ఇది నోటిఫికేషన్ కాదంటున్నారని.. అది తప్పని ఏజీ చెప్పారు. నోటిఫికేషన్‌కు సంబంధించిన పత్రులను ఏజీ ధర్మాసనం ఎదుట ఉంచారు. నోటిఫికేషన్ వచ్చాక న్యాయస్థానాల జోక్యం ఉండదని.. నోటిఫికేషన్ వచ్చాక జోక్యం చేయొద్దని సుప్రీంకోర్టు చెప్పిందన్నారు. అయితే, రిజర్వేషన్లు 50శాతానికి మించకూడదని పిటిషనర్లు తెలిపారు. ఇరువర్గాల వాదనలు విన్న హైకోర్టు ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. రెండువారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని పిటిషనర్లు, ప్రభుత్వానికి నాలుగు వారాలు సమయం ఇచ్చింది. మళ్లీ నాలుగు వారాల తర్వాత రిజర్వేషన్ల అంశంపై విచారణ జరుగనున్నది. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో రెండు రోజుల పాటు సుదీర్ఘ వాదనలు జరిగాయి.ప్రభుత్వం తరఫున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు.




# అమెరికా, భారత్ బంధాలు పెంచాలి

## అమెరికా ప్రతినిధుల బృందంతో సీఎం భేటీ

**హైదరాబాద్:** తెలంగాణకు వచ్చిన అమెరికా హడ్సన్ ఇన్స్టిట్యూట్‌కు చెందిన 16 మంది ప్రతినిధుల బృందంతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గురువారం సచివాలయంలో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, సీఎం సలహాదారు నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఇండియా ఫౌండేషన్ సారథ్యంలో ప్రతినిధి బృందం భారత్‌లోని పలు రాష్ట్రాల్లో పర్యటిస్తోందని తెలిపారు. అమెరికా తీసుకుంటున్న నిర్ణయాలు, అనుసరించే విధానాలన్నీ సానుకూల దృక్పథంతో ఉండాలని ఆయన సూచించారు. అమెరికా, భారత్ మధ్య సంబంధాలను మరింత పెంపొందించేలా ఉండాలని సీఎం ఆకాంక్షించారు. ఇటీవల అమెరికా పెంచిన రాయితీలు, వీసాలపై కఠిన నిబంధనలన్నీ ఆందోళన కలిగించాయని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు దేశాల మధ్య ఆర్థిక వృద్ధికి దోహదపడే విధానాలు అనుసరిస్తే ప్రపంచానికి ఆదర్శవంతంగా ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు.



# హైకోర్టు వద్ద బీసీ సంఘాల నేతల ఆందోళన

## సీఎం రేవంత్‌కు వ్యతిరేకంగా నినాదాలు

**హైదరాబాద్,అక్టోబర్ 9:** బిసి రిజర్వేషన్ల జీవోపై హైకోర్టు స్టే విధించడంతో హైకోర్టు ఎదుట బీసీ సంఘాల నాయకులు ఆందోళనకు దిగారు. గేట్ నెం.4 దగ్గర నినాదాలు చేస్తూ.. రోడ్డుపై బైఠాయించారు. సీఎం డౌన్‌డౌన్ అంటూ కోర్టు వద్ద బీసీ సంఘాలు నేత లు నినాదాలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనలు చేశారు.రాష్ట్ర ప్రభుత్వం తొందరపాటు చర్యల వల్లే బీసీలకు అన్యాయం జరిగింది అని బీసీ సంఘాల నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారు. బీసీలకు పదవులు వస్తుంటే అగ్రకులస్తులు ఓర్వలేకపోతున్నారు అని వారు మండిపడ్డారు. బీసీల నోటి కాడ ముద్దను లాక్కున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి, మంత్రి పదవులు మొత్తం అగ్రవర్ణాలకే. కనీసం ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్ పదవులైనా బీసీలకు దక్కొద్దా..? అని ప్రభుత్వాన్ని బీసీ నేతలు నిలదీశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 9పై హైకోర్టు స్టే విధించిన సంగతి తెలిసిందే. జీవో అమలును నిలిపివేస్తూ కోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. నాలుగు వారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ప్రభుత్వ కౌంటర్లపై అభ్యంతరాలకు దాఖలుకు పిటిషనర్లకు 2 వారాల గడువు విధించింది. తదుపరి విచారణను ఆరు వారాలకు కోర్టు వాయిదా వేసింది. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ పైనా స్టే విధించి షాక్ ఇచ్చింది. బీసీ రిజర్వేషన్లపై రెండు రోజుల పాటు హైకోర్టులో సుదీర్ఘ విచారణ కొనసాగిన సంగతి తెలిసిందే. ఏజీ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర కేబినెట్ బీసీ జనగణన నిర్వహించాలనే నిర్ణయం తీసుకుందని తెలిపారు. సర్వే ప్రకారం రాష్ట్రంలో బీసీల జనాభా 57.6 శాతం ఉందని ఆయన పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ అసెంబ్లీ ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్లు ఏజీ తెలిపారు. ఈ తీర్మానం సామాజిక న్యాయం దిశగా ముఖ్యమైన అడుగని ఆయన అభిప్రాయపడ్డారు. రాష్ట్రపతి బిల్లుకు ఆమోదం తెలపకపోయినా, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అది చట్టబద్ధమైనదే అని ఏజీ పేర్కొన్నారు.

### నేడు తెలంగాణ బంద్

స్థానిక ఎన్నికల ప్రక్రియకు హైకోర్టు స్టే విధించిన నేపథ్యంలో బీసీల నాయకులు, సంఘాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 9 అమలుతో పాటు.. స్థానిక ఎన్నికల నోటిఫికేషన్‌పై కూడా తెలంగాణ హైకోర్టు స్టే విధించడాన్ని బీసీ సంఘాలు తీవ్రంగా ఖండించాయి. జీవో నంబర్ 9 అమలుపై స్టే ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ నాయకులు హైకోర్టు ఆవరణలో నిరసన తెలిపారు. ఈ పరిణామాలపై అసంతృప్తి చెందిన బీసీ సంఘాలు నేడు(శుక్రవారం) రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చాయి. మంత్రి వాకిటి శ్రీహరి స్పందిస్తూ.. బీఆర్ఎస్, బీజేపీ కుమ్మక్కై రిజర్వేషన్లు అడ్డుకున్నాయని ఆరోపించారు. కోర్టు తీర్పు కాపీ చూసిన తర్వాత సుప్రీంకోర్టుకు వెళ్లడంపై నిర్ణయం తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

# రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

## స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను నిలిపివేత

**హైదరాబాద్, అక్టోబర్ 9:** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను నిలిపేసినట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈ మేరకు సెప్టెంబర్ 29న విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ నిలిపివేస్తున్నట్లు పేర్కొంది. హైకోర్టు ఉత్తర్వుల మేరకు ఎన్నికల ప్రక్రియ ఆపేసినట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. రాష్ట్రవ్యాప్తంగా జరుగనున్న ఎంపిటిసి, జడ్‌పిటిసి ఎన్నికలపై జారీ చేసిన గెజిట్‌ను నిలిపివేస్తూ ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు ఇచ్చిన తాజా తీర్పు మేరకు సెప్టెంబర్ 29న విడుదల చేసిన ఎన్నికల నోటిఫికేషన్‌ను తాత్కాలికంగా సస్పెండ్ చేసినట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. హైకోర్టు ఆదేశాలు అందిన వెంటనే ఎన్నికల ప్రక్రియను నిలిపివేస్తూ ఎన్నికల కమిషన్ గెజిట్ విడుదల చేసింది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా అమలులోకి వచ్చిన మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ కూడా తాత్కాలికంగా రద్దు అయ్యింది. ఎన్నికల ప్రక్రియను కొనసాగించాలా లేదా అన్నదానిపై హైకోర్టు తుది ఆదేశాల తర్వాతే నిర్ణయం తీసుకుంటామని ఎన్నికల కమిషన్ స్పష్టం చేసింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల వేళ ఊపందుకున్న రాజకీయ వాతావరణం కొంత శాంతించింది.

# జూబ్లీహిల్స్‌పై బీజేపీలో బొంతు పేరు

## ఎంపీ అర్వింద్ కీలక ప్రతిపాదన

**హైదరాబాద్, అక్టోబర్ 9:** జూబ్లీహిల్స్ ఉపఎన్నిక అభ్యర్థిపై బీజేపీలో కీలక పరిణామం చోటుచేసుకుంది. కాంగ్రెస్ నేత బొంతు రామ్మోహన్ పేరును తెలంగాణ బీజేపీ చీఫ్ రామచందర్ రావుకు ఎంపీ ధర్మపురి అర్వింద్ ప్రతిపాదించారు. బొంతు రామ్మోహన్‌ను పార్టీలోకి తీసుకుని జూబ్లీహిల్స్ టికెట్ ఇవ్వాలని ఆయన కోరారు. బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన ఎన్నికల మేనేజ్‌మెం ట్ మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. బొంతు రామ్మోహన్‌కు బ్యాక్‌గ్రౌండ్ ఉందని అర్వింద్ స్పష్టం చేశారు. అనంతరం బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు ఇచ్చిన స్టేపై అర్వింద్ స్పందించారు. బీసీలపై సీఎం రేవంత్ కపట ప్రేమ చూపిస్తున్నారని మండిపడ్డారు. బీసీల ఆత్మగౌరవంతో రేవంత్ ఆడుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగ సవరణ చేయకుండా బిల్లు ఉంటుందా..? అర్వింద్ ప్రశ్నించారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు, రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ అభయ్ పాటిల్, రాష్ట్ర సంస్థ ఇంచార్జ్ చంద్రశేఖర్ తివారి, ఎ÷-లోర్ లీడర్ మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా హ్యామ్ రోడ్ల నిర్మాణం

## దశలవారీగా పనులు వేగవంతం చేయాలన్న భట్టి

## మొదటి దశలో రూ.10,986 కోట్లతో నిర్మాణం: కోమటిరెడ్డి

**హైదరాబాద్,అక్టోబర్ 9 :** రాష్ట్రవ్యాప్తంగా హ్యామ్ రోడ్ల నిర్మాణ పనులను దశలవారీగా వేగవంతం చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు సూచించారు. గురువారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమక్షంలో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. హ్యామ్ రోడ్ల నిర్మాణ పక్రియలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం కల్పించాలన్నారు. రోడ్ల రూపకల్పనలో ట్రాఫిక్ సర్వేలను పరిగణనలోకి తీసుకోవాలని, రోడ్లు ఎక్కువగా ఉపయోగించే ప్రాంతాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. హ్యామ్ ప్రాజెక్ట్ మొదటి దశకు సంబంధించిన టెండర్లను అతి త్వరలో పిలవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రోడ్ల నిర్మాణం పారదర్శకంగా, నాణ్యతతో కూడిన విధంగా జరగాలని ఆయన పేర్కొన్నారు. అధికారులు, శాఖ ఇంజనీర్లు, ప్రాజెక్ట్ కన్సల్టెంట్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా దశల వారీగా హ్యామ్ (హైబ్రిడ్ యాన్యుటీ మోడల్) రోడ్ల నిర్మాణం చేపడతామని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. మొదటి దశలో రూ.10,986 కోట్లతో రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు కోమటిరెడ్డి చెప్పారు. మొదటి దశ రోడ్ల నిర్మాణానికి వచ్చే నెలలో టెండర్లు పిలుస్తామన్నారు. మండల కేంద్రాల నుంచి జిల్లా కేంద్రాలకు రెండు వం-సల హ్యామ్ రోడ్లు.. జిల్లా కేంద్రాల నుంచి రాష్ట్ర రాజధానికి నాలుగు వరుసల రోడ్ల నిర్మాణం చేస్తామని వివరించారు.



నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం 10 అక్టోబర్ 2025 కరీంనగర్



# సర్కార్ నడవట్లేదు.. సర్కస్ నడుపుతున్నారు

- మహిళలకు ఉచితబస్సు.. మగాళ్లపై భారం
- బస్ భవన్ వద్ద బిఆర్ఎస్ నేతల ఆందోళన
- ఎండి నాగిరెడ్డిని కలిసి వినతిపత్రం ఇచ్చిన కేటీఆర్



**హైదరాబాద్,అక్టోబర్ 9:** రాష్ట్రంలో సర్కారు నడపట్లేదు.. సర్కస్ నడుపుతున్నారని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. బస్ భవన్ వద్ద నిరసనలో భాగంగా ఆయన మాట్లాడారు. ఉదయం మా పార్టీ నేతలను గృహ నిర్బంధం చేశారు.. తర్వాత వెళ్లవచ్చన్నారు. ఇక్కడికి వచ్చాక మళ్లీ అరెస్టు చేస్తున్నారు. ఏం చేస్తున్నారో అర్థం కావట్లేదు. ఉచిత బస్సు పథకం పెట్టి ఆర్టీసీని నష్టాల్లోకి నెట్టారు. ఆ నష్టాలను భరించాల్సింది ప్రభుత్వమే. మహిళలకు ఉచిత బస్సు కల్పించి.. పురుషులకు రెట్టింపు వసూళ్లు చేస్తున్నారు. ఒక్కో కుటుంబంపై టికెట్ ధరల భారం పెరిగింది. ఆర్టీసీ బస్సు పాసుల ధరలు 25 శాతం పెంచారు. మెట్రో నిర్వహిస్తున్న ఎల్ అండ్ టీని తరిమేశారు. మెట్రో, ఆర్టీసీ లేకుండా మొత్తం ప్రైవేటుపరం చేసే కుట్ర జరుగుతోందని కేటీఆర్ అన్నారు. అనంతరం బస్ భవన్‌లో ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డికి భారత రాష్ట్ర సమితి నేతలు వినతిపత్రం అందజేశారు. కేటీఆర్, హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావు తదితరులు వెళ్లారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పెంచిన ఆర్టీసీ బస్సు ఛార్జీలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెంచిన ఆర్టీసీ బస్సు ఛార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ చలో బస్ భవన్‌కు బీఆర్ఎస్ పిలుపునిచ్చింది. ఈ క్రమంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. ముందస్తు చర్యల్లో భాగంగా పలువురు గులాబీ నేతలను గృహనిర్బంధం చేసారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. అలాగే వివేకానంద గౌడ్, శంభీర్ పూర్ రాజు, సాయుబాబా తదితరులను కూడా గృహనిర్బంధం చేశారు. ఇక మాజీ మంత్రి , మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని కూడా పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. పెంచిన బస్సు చార్జీలను వెంటనే తగ్గించాలని చలో బస్ బవన్ కార్యక్రమానికి బయలుదేరుతున్న సబితా ఇంద్రారెడ్డిని పోలీసులు అడ్డుకొని గృహనిర్బంధం చేశారు. అంతేకాకుండా... బీఆర్ఎస్ బస్ భవన్ పిలుపు నేపథ్యంలో ఆర్టీసీ క్రాస్ రోడ్‌లోని బస్ భవన్ వద్ద పోలీసులు భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు.

# న్యాయవ్యవస్థలో బీసీలు రావాల్సి ఉంది

- తమవారు లేకపోవడంతోనే అన్యాయం
- బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడం దురదృష్టకరం
- మాజీ ఎంపీ వీహెచ్, ఆది శ్రీనివాస్ ఆవేదన



**హైదరాబాద్, అక్టోబర్ 9:** బీసీ రిజర్వేషన్ల అంశంపై మాజీ ఎంపీ వీ. హనుమంత రావు మాట్లాడుతూ...కోర్టు తీర్పు చాలా బాధ కలిగించిందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ నేతలు తమ నోటి దగ్గరి ముద్దను లాక్కున్నారని మండిపడ్డారు. తారిఖ్ పే తారిఖ్ అని కోర్టు మరో తారిఖ్ ఇచ్చిందని పేర్కొన్నారు. రిజర్వేషన్లపై ప్రభుత్వం తరపున చేయాల్సింది చేశామని చెప్పారు. అగ్రకులాలకు 10 శాతం రిజర్వేషన్లు ఇచ్చే సమయంలో తాము అడ్డుకోలేదని.. బీసీలకు రిజర్వేషన్లు ఇస్తే అడ్డుకుంటారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. న్యాయ వ్యవస్థలో బీసీలు వచ్చే వరకు తమకు అన్యాయం జరుగుతూనే ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడం దురదృష్టకరమని కాంగ్రెస్ నేత, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. 'హైకోర్టు తీర్పుతో చాలా నిరాశ చెందాం. బీసీ రిజర్వేషన్ల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేసింది. కేంద్రం సహకరించకపోయినా, గవర్నర్ పట్టించుకోకపోయినా, ప్రతిపక్షాలు కలిసి రాకపోయినా సీఎం రేవంత్ రెడ్డి ఒంటరి పోరాటం చేశారు. కులగణనతో పాటు డెడికేటెడ్ కమిషన్ వేసి బీసీల లెక్క తేల్చాము. బీసీల నోటికాడి బువ్వ అందకుండా పోయింది.. అయినా మేం నిరాశ చెందం.. పోరాటం కొనసాగుతుంది. తప్పకుండా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించి పెడుతాం. బీసీలు ఎవరూ అధైర్యపడొద్దు.. సీఎం రేవంత్ నాయకత్వంలో తప్పనిసరిగా రిజర్వేషన్లు సాధించుకుందాం' అని అన్నారు. హైకోర్టు స్టే ఇచ్చిన నేపథ్యంలో టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ సీఎంతో సమావేశం కానున్నారు. స్థానిక ఎన్నికలపై హైకోర్టు స్టే నేపథ్యంలో భవిష్యత్ కార్యాచరణపై చర్చించనున్నారు. న్యాయనిపుణులతో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ నిర్వహించనున్నారు. నోటిఫికేషన్ స్టేపై సుప్రీం కోర్టుకు వెళ్లే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. హైకోర్ట్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. బీసీ సంఘాల నేతలు, కార్యకర్తలు రోడ్డు పై బైఠాయించి నిరసన తెలిపారు. 'వుయ్ వాంట్ జస్టిస్', 'బీసీ వ్యతిరేకుల్లారా ఖబడ్దార్' అంటూ నినాదాలు చేశారు. మరోవైపు బీసీ రిజర్వేషన్ల అంశంపై హై కోర్టు స్టే విధించిన నేపథ్యంలో స్థానిక ఎన్నికల్లో పోటీ చేయనున్న కాంగ్రెస్ అభ్యర్థులు అయోమయంలో ఉన్నారు. పీసీసీ ఆదేశాలతో పలువురు స్థానిక నేతలు నామినేషన్ దాఖలు చేశారు. హైకోర్టు స్టే ఇవ్వడంతో ఎన్నికలు జరుగుతాయా? లేదా? అన్న ఆందోళనలో ఉన్నారు.

# నోటికాడ ముద్ద లాగేసుకున్నారు

- నోటిఫికేషన్ ఇచ్చాక స్టే ఎలా ఇస్తారు
- సుప్రీం తీర్పును పట్టించుకోని హైకోర్టు
- రిజర్వేషన్లపై సీఎం స్పష్టం చేయాలి
- లేకుంటే బంద్‌తో సత్తా చాటుతాం
- బిజెపి ఎంపి, బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కృష్ణయ్య



**హైదరాబాద్, అక్టోబర్ 9:** తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించేలా జారీ చేసిన జీవో 9పై హైకోర్టు స్టే విధించడంపై బిజెపి రాజ్యసభ సభ్యుడు,.బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య మండిపడ్డారు. ఈ సందర్భంగా హైకోర్టు వద్ద ఆర్.కృష్ణయ్య మీడియాతో మాట్లాడారు..బీసీల నోటికాడ ముద్దను ఆపారని ఆర్.కృష్ణయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ తొందరపాటు చర్యలతో అన్యాయం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ స్పందన చూశాక బంద్‌కు పిలుపునిస్తామని పేర్కొన్నారు. కొంతమంది బీసీలకు పదవులు వస్తుంటే ఓర్వలేక పోతున్నారని మండిపడ్డారు. త్వరలో బీసీల సత్తా ఏంటో చూపిస్తామని ఆర్.కృష్ణయ్య ధీమా వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడంతో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి సాయంత్రంలోగా స్పందించక పోతే తెలంగాణ బంద్‌కు పిలుపునిస్తామని ఆయన హెచ్చరించారు. ఎన్నికల ప్రక్రియను రెండు వారాల పాటు ఆపడమనేది దురదృష్టకరం. ఎందుకంటే ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యాక ఎన్నికలను ఆపొద్దని సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్నాయి. సుప్రీంకోర్టు ఆదేశాలకు విరుద్ధంగా రెండు వారాల పాటు ఎన్నికలను వాయిదా వేయడం తాము తీవ్రంగా పరిగణిస్తున్నాం. ఈ నిర్ణయం రాష్ట్రంలోని 56 శాతం బీసీ ప్రజల హక్కులకు విఘాతం కలిగిస్తుంది. బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారు. నోటికాడి అన్నం ముద్దను లాక్కున్నారు. నిన్నటి నుంచి విచారణ జరిపిన కోర్టు.. మరో రెండు రోజులు సమయం తీసుకుని ఇంకా విస్తృతంగా విచారణ చేపట్టాల్సి ఉండేదన్నారు. ఎందుకు ఆదరబాదరగా స్టే విధించాల్సి వచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నాం అని ఆర్ కృష్ణయ్య పేర్కొన్నారు. ఈరోజు సాయంత్రంలోగా ప్రభుత్వం స్పందన ఏంటో చూస్తాం. తెలంగాణ బంద్‌కు పిలుపునిచ్చి రాష్ట్రాన్ని స్తంభింపజేస్తామని హెచ్చరించారు. బీసీల్లో ఏంతో చైతన్యం వచ్చింది.. ఊరురా స్పందన తెలుపుతాం. సీఎం ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో.. సాయంత్రంలోగా ప్రకటించాలి. లేదంటే పెద్ద ఎత్తున బంద్ నిర్వహిస్తాం. దేశాన్ని కదిలించేలా బంద్ ఉంటుంది. ఏం తమాషాగా ఉందా..? బీసీలంటే అంత చులకనగా ఉందా..? ముఖ్యమంత్రి పదవులు రావు మంత్రి పదవులు రావు.. లేక లేక సర్పంచ్ అవకాశం వస్తే వాటిని కూడా లాగేసుకోవడం సరికాదు. ఈ సమాజంలో బీసీల సత్తా ఏంటో చూపిస్తాం. స్టే విధించడం చాలా దురదృష్టకరం. రేపట్నుంచి రాస్తారోకోలు, ధర్నాలు చేస్తామని ఆర్ కృష్ణయ్య హెచ్చరించారు.

# బీసీలను మరోసారి మోసం చేసిన కాంగ్రెస్

- జీఓ నిలవదని తెలిసీ స్థానిక స్టంట్
- 42శాతం రిజర్వేషన్లకు ఎలా చట్టబద్ధత వస్తుందో తెలియదా
- హామీ మేరకు ఎన్నికలకు వెళ్లాలి
- మాజీమంత్రి గంగుల కమలాకర్



**హైదరాబాద్, అక్టోబర్ 9:** రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మరోసారి మోసం చేసిందని మాజీ మంత్రి గంగుల కమలాకర్ ఆరోపించారు. గురువారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్‌తో కలసి ఆయన మాట్లాడారు. బీసీల రిజర్వేషన్ జీఓ ద్వారా సాధ్యం కాదని, రాజ్యాంగ సవరణ జరిగితేనే ఫలితం ఉంటుందని ప్రతి అసెంబ్లీ సమావేశాల్లో స్పష్టంగా చెప్పామని పేర్కొన్నారు. ఈ విషయంలో తమిళనాడు వెళ్లి కూడా అధ్యయనం చేసి వచ్చి వివరించామన్నారు. బీసీలను అవమానం చేసేలా ప్రభుత్వం వ్యవహరించిందని విమర్శించారు. జీఓ న్యాయస్థానంలో నిలబడదని సీఎం, మంత్రులు, అందరికీ తెలుసని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చి ఎన్నికలు జరపాల్సిందేనని డిమాండ్ చేశారు. బీహార్, మహారాష్ట్ర ప్రభుత్వాలు చేసిన తప్పిదాలు చేయవద్దని కోరారు. 42శాతం బీసీ రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది హెచ్చరించారు.ఎన్నికలకు తొందర లేదు, రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించిన తర్వాతే నిర్వహించాలన్నారు. చిత్తశుద్ధి ఉంటే ముఖ్యమంత్రి ఢిల్లీకి కదలాలని, రిజర్వేషన్ల అంశం తేలే వరకు హైదరాబాద్ రావద్దని సూచించారు. 56 సార్లు సొంత పనుల కోసం ఢిల్లీ వెళ్లిన సీఎం బీసీల కోసం ఒక్కసారి ఢిల్లీ వెళ్లి పోరాడాలని సూచించారు. రాహుల్ గాంధీని ఖుషీ చేసేందుకు, పదవులు కాపాడుకునేందుకు కాంగ్రెస్ నేతలు స్టంట్ చేస్తున్నారని మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. రాహుల్ గాంధీ కోసం తెలంగాణలో బీసీలను బలి పెట్టి రోడ్లపైకి తీసుకొచ్చారని ఆరోపించారు.స్టే వస్తుందని కాంగ్రెస్ ఎమ్మెల్యేలే చెప్తూ వచ్చారు.హైకోర్టులో కేసు వేసింది కాంగ్రెస్ నేతలేనని పేర్కొన్నారు. ఆపరేషన్ సక్సెస్.. పేషెంట్ డెడ్ అనేలా కాంగ్రెస్ వ్యవహరించిందని రవిచంద్ర, ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రచారం కోసం బీసీ రిజర్వేషన్లను ఉపయోగించుకుందని విమర్శించారు. అమలు కాదని తెలిసి కూడా మోసపూరిత జీవో తీసుకొచ్చి ఆగం చేశారని మండిపడ్డారు. బీసీల ఆగ్రహ జ్వాలలో కాంగ్రెస్ కూలిపోవడం ఖాయమని పేర్కొన్నారు. బీసీల నోట్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం మన్ను కొట్టిందని,అంబేద్కర్ రాజ్యాంగం తమకు పట్టదు అన్నట్లుగా ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరించిందని అన్నారు.



# ఆరు గ్యారంటీల తరహాలోనే 42శాతం డ్రామాలు

## 55 ఏళ్లు అధికారంలో ఉన్నా బీసీలకు మొండిచేయి

## సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపాటు

**హైదరాబాద్, అక్టోబర్ 9:** ఆరు గ్యారంటీల తరహాలోనే 42శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్ డ్రామాలు ఆడుతుందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. 55 ఏళ్లు కేంద్రంలో అధికారంలో ఉండి కాంగ్రెస్ ఏనాడైనా బీసీ రిజర్వేషన్ల కోసం పాటు పడిందా? అంటూ ప్రశ్నించారు. చిత్తశుద్ధి ఉంటే మీ కాంగ్రెస్ నేతలు జాతీయ నాయకులతో ఢిల్లీ వేదికగా కొట్లాడాలని హితవు పలికారు. కలిసి వచ్చేందుకు బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. మాయ మాటలు చెప్పి గత ఎన్నికల్లో బీసీలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ లబ్ది పొందాలని చేసిన కుట్రలు పటాపంచలయ్యాయన్నారు. 22 నెలలుగా బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీలో కొట్లాడాల్సిన సీఎం రేవంత్‌రెడ్డి.. గల్లీలో కొట్లాడుతున్నట్లు డ్రామా క్రియేట్ చేశారు తప్పా.. బీసీలకు 42శాతం రిజర్వేషన్ సాధించడం పట్ల ఏనాడూ చిత్తశుద్ధి ప్రదర్శించలేదని విమర్శించారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం, 42శాతం రిజర్వేషన్ కల్పించేందుకు చట్టబద్ధత కోసం కేంద్రాన్ని పట్టుబట్టాల్సిన రేవంత్‌రెడ్డి తెలివిగా దాన్ని పక్క దోవ పట్టించారని.. బీసీల పట్ల తమకు నిజంగానే ప్రేమ ఉన్నట్లు చాటుకునేందుకు తూతూ మంత్రంగా జీవో ఇచ్చి కొత్త నాటకానికి తెరతీశారని.. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా కాలయాపన చేశారన్నారు. రేవంత్ రెడ్డి ఇప్పటికైనా మీ డ్రామాలు ఆపాలని.. బీసీలపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే 42శాతం పెంపు విషయమై ఢిల్లీలో కొట్లాడాలని చెప్పారు. పార్లమెంట్‌లో చట్టం చేయించి, షెడ్యూల్ 9లో చేర్చాలని.. బీసీలకు 42శాతం రిజర్వేషన్ పోరాటంలో అఖిల పక్షాలను భాగస్వామ్యం చేయాలని చెప్పారు. ఢిల్లీ వేదికగా యుద్ధ భేరి మోగించాలని.. ధృమ పార్టీగా బీఆర్ఎస్ ఎల్లప్పుడూ బీసీల కోసం గొంతెత్తుతుందని.. ఢిల్లీని నిలదీస్తుందన్నారు.

# 42శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం

## బిఆర్ఎస్, బిజెపిలకు చిత్తశుద్ధి లేదన్న టీపీసీసీ చీఫ్



**హైదరాబాద్,అక్టోబర్ 9:** బీసీల విషయంలో కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధి అందరికీ తెలుసని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ పేర్కొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చాకే స్థానిక ఎన్నికలకు వెళ్తామన్నారు. దేశంలోనే తొలిసారి కులగణన చేసింది తమ ప్రభుత్వమేనని చెప్పారు. బీసీల సంక్షేమం కోసం చేస్తున్న కార్యక్రమాలను వాళ్లు గమనిస్తున్నారని చెప్పారు. బీసీలకు మేలు చేయడాన్ని భారత రాష్ట్ర సమితి, భాజపా నేతలు తట్టుకోలేక పోతున్నారని విమర్శించారు. ఈ వ్యవహారంలో భారత రాష్ట్ర సమితి, భాజపా నేతలు హైకోర్టులో ఇంప్లీడ్ కాలేదన్నారు. ఈ పార్టీల నేతలు చరిత్రహీనులుగా మిగిలిపోతారని వ్యాఖ్యానించారు. ఈ విషయంలో మరోమారు చర్చించి ముందుకు వెళతామని అన్నారు.

# ఎన్నికల నోటిఫికేషన్ వచ్చాక స్టేలు ఇవ్వలేదు

## తాజాగా హైకోర్టు స్టేపై ఎంపీ మల్లు రవి

**న్యూఢిల్లీ, అక్టోబర్ 9:** ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత సుప్రీంకోర్టుగాని, హైకోర్టుగాని స్టే ఇచ్చిన దాఖలాలు లేవని కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి తెలిపారు. గతంలో సుప్రీంకోర్టు మూడు నెలల్లోగా రాష్ట్రపతి, గవర్నర్ బిల్లుకు ఆమోదం తెలపకపోతే.. ఆమోదం పొందినట్టుగా భావించాల్సి ఉంటుందని చెప్పిందని గుర్తుచేశారు. పంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్లు ఇవ్వడంతో చాలామంది నామినేషన్లు వేశారని పేర్కొన్నారు. ఎన్నికలు పెట్టకపోవడంతో పంచాయతీకి రావాల్సిన నిధులు కేంద్ర ప్రభుత్వం నుంచి రావడం లేదని స్పష్టం చేశారు. చట్టం ప్రకారం బీసీ రిజర్వేషన్లు చేశామని మల్లు రవి తెలిపారు. అసెంబ్లీలో పెట్టామని, అన్ని పార్టీలు కూడా మద్దతు తెలిపాయని పేర్కొన్నారు. బీసీలు 56 శాతం ఉన్నారని రిపోర్ట్ వచ్చిందని వివరించారు. కేంద్ర ప్రభుత్వం 10శాతం వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్ కల్పించిందని చెప్పారు. 50? సీలింగ్ అప్పుడే దాటిందని అన్నారు. హైకోర్టు స్టే ఇవ్వడం ప్రజాస్వామ్య వ్యవస్థను పక్కన పెట్టినట్టు గుర్తించాల్సిందే అని వెల్లడించారు. రిజర్వేషన్లపై జడ్జిమెంట్ రావడం అంటే ప్రజాస్వామ్యం గురించి చాలా లోతుగా అసెంబ్లీలో, పార్లమెంట్లో చర్చ జరగాలని ఆయన సూచించారు. న్యాయ వ్యవస్థను గౌరవిస్తున్నామని ఎంపీ మల్లు రవి స్పష్టం చేశారు. రాజ్యాంగాన్ని రక్షించే వ్యవస్థ న్యాయవ్యవస్థ అని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత శాస్త్రీయంగా తెలంగాణలో కులగణన చేశారని తెలిపారు. బీసీ కులగణన ప్రతి కుటుంబ ఆర్థిక, రాజకీయ, సామాజిక స్థితులు తెలుసుకున్నారని పేర్కొన్నారు. హైకోర్టు తీర్పు దానికి అడ్డుకట్ట వేసినట్లైందని అసహనం వ్యక్తం చేశారు. న్యాయ నిపుణులతో చర్చించి ప్రభుత్వం ఏ విధంగా ముందుకు వెళ్లాలన్న దానిపైన ఆలోచన చేస్తామని ఆయన వివరించారు. రాష్ట్రంలో 42? రిజర్వేషన్లు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎంపీ మల్లు రవి ధీమా వ్యక్తం చేశారు.



నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలు...


# ఇజ్రాయెల్, హమాస్ మొదటి దశ శాంతి ఒప్పందం

- ఒప్పందంపై ఇరుపక్షాలు సంతకం చేశాయని ట్రంప్ వెల్లడి
- ట్రంప్ చొరవను స్వాగతించిన ప్రధాని



**న్యూఢిల్లీ, అక్టోబర్ 9:** గాజాలో యుద్ధం ముగించేందుకు ఇజ్రాయెల్, హమాస్ మొదటి దశ శాంతి ఒప్పందానికి అంగీకరించాయని, ఒప్పందంపై ఇరుపక్షాలు సంతకం చేశాయని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెల్లడించారు. దీనిపై తాజాగా ప్రధాని మోదీ స్పందించారు. ట్రంప్ శాంతి ప్రణాళికకు సంబంధించి మొదటి దశ ఒప్పందాన్ని స్వాగతించారు. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు బలమైన నాయకత్వానికి ఇది అద్దంపడుతోందన్నారు. బందీలను విడుదల చేయడం, గాజా ప్రజలకు మెరుగైన మానవతా సాయం అందేలా చూడటం వల్ల శాశ్వత శాంతికి బాటలు పడతాయని ఆశాభావం వ్యక్తంచేశారు. సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న ఇజ్రాయెల్- హమాస్ మధ్య యుద్ధాన్ని ముగించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ (ఆనీనిజీటె ఃసబీపూ) 21 సూత్రాల శాంతి ఫార్ములాను సూచించిన సంగతి తెలిసిందే. దానిని భారత్, రష్యా, చైనా సహా పలు దేశాలు ఆహ్వానించాయి. తాజాగా ఆ దిశగా తొలి అడుగుపడిందని అధ్యక్షుడు ట్రంప్ వెల్లడించారు. గాజా మొదటి దశ శాంతి ఒప్పందానికి ఇజ్రాయెల్, హమాస్‌లు అంగీకరించినందుకు గర్వంగా ఉంది. ఈ నిర్ణయంతో హమాస్ చేతిలో బందీగా ఉన్నవారంతా త్వరలోనే విడుదల అవుతారు. ఇజ్రాయెల్ తన బలగాలను వెనక్కి తీసుకుంటుందని ప్రకటించారు. అలాగే సోమవారం బందీలు విడుదల కావొచ్చని చెప్పారు. అలాగే ఈ విషయంపై ఫోన్ కాల్‌లో ట్రంప్ మాట్లాడుతుంటే బందీల కుటుంబాలు ఆసక్తిగా వింటున్నట్లు ఉన్న ఒక వీడియోను వైట్‌హౌస్ పోస్ట్ చేసింది. శాంతి ఒప్పందాన్ని హమాస్ సైతం ధ్రువీకరించింది. గాజాలో యుద్ధానికి ముగింపు పలికేందుకు ఈ ఒప్పందం దోహదం చేస్తుందని పేర్కొంది. ఆక్రమిత ప్రాంతాల నుంచి ఇజ్రాయెల్ దళాల పూర్తి ఉపసంహరణ, మానవత సాయానికి అనుమతి, ఖైదీల మార్పిడి చోటుచేసుకోనుందని వెల్లడించింది. ఈ ఒప్పందం వేళ.. రష్యా స్పందించింది. ట్రంప్ అత్యున్నత ప్రతిపాదనలను చేసినట్లు రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లవ్రోవ్ అభివర్ణించారు. ఒప్పందంలో నిబంధనలకు అందరూ కట్టుబడి ఉండాలని, గాజాలోకి అన్నిరకాల నిత్యావసరాల సరఫరాలను కొనసాగించాలని ఐరాస పేర్కొంది. ఈ పరిణామాల వేళ అమెరికా అధ్యక్షుడు 'పీస్ ప్రెసిడెంట్' అని వైట్‌హౌస్ అభివర్ణించింది. ఆయన చేతిలో ఒక్క ÷ల్ పట్టుకొని నడిచివస్తోన్న ఫొటోను షేర్ చేసింది. ఇదిలాఉంటే.. తనకు నోబెల్ శాంతి బహుమతిపై ఉన్న ఆశలను ట్రంప్ మరోసారి వ్యక్తంచేశారు. శాంతి బహుమతి విజేతను నార్వేజియన్ నోబెల్ కమిటీ శుక్రవారం ప్రకటించనున్న నేపథ్యంలో దానిగురించి శ్వేతసౌధంలో రిపోర్టర్లతో మాట్లాడారు. నోబెల్ సంగతి తనకు తెలియదని, అయితే ఏడు యుద్ధాలు ఆపానని, ఎనిమిదో యుద్ధాన్ని కూడా ఆపబోతున్నట్లు చెప్పారు.

## సంపాదకీయం



# సంక్షామ హాస్టళ్ల తీరు మారేదెప్పుడు?

సంక్షేమ హాస్టళ్లు ప్రాణాలు తీస్తున్నాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పదుల సంఖ్యలో పిల్లలు ఇటీవలి కాలంలో మృత్యు ఒడికి చేరారు. ఇందుకు రకరకాల కారణాలు ఉన్నాయి. అయితే అన్ని కారణాలు ఒకే విధంగా ఉన్నాయి. ఇందులో సర్కార్ వారి నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. విద్యారంగం, సంక్షేమ హాస్టళ్ల విషయంలో ఇరు తెలుగు రాష్ట్రాల్లో నిర్లక్ష్యం తాండవిస్తోంది. ఓట్ల పథకాలపై ఉన్న శ్రద్ధ హాస్టళ్లపై లేదు. పాఠశాలల అభివృద్ధిపై లేదు. వైద్యరంగం అభివృద్ధిపై లేదు. సర్కార్ వారి మాటలు నమ్మి పిల్లలను హాస్టళ్లకు పంపిన తల్లిదండ్రులు క్షోభకు గురవుతున్నారు. సాంఘిక, ఆర్థిక అసమానతల కారణంగా చదువులు అర్ధాంతరంగా ఆగిపోకూడదన్న సంకల్పంతో గురుకులాలు, వసతి గృహాలు ఏర్పాటయ్యాయి. ఆరోగ్యకరమైన, గౌరవ ప్రదమైన, స్వేచ్ఛాయుత పరిస్థితుల్లో ఎదిగే అవకాశాలను, సౌకర్యాలను పిల్లలకు అందిస్తూ ఉన్నత విద్యావంతులను చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే. అణగారిన వర్గాల విద్య, ఆర్థిక ప్రయోజనాల పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ సామాజిక అన్యాయం, దోపిడీల నుంచి వారిని రక్షించాల్సి ఉంది. అయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్పొరేటీకరణ విధానాలతో విద్య అంగడి సరుకుగా మారిపోయింది. రాజ్యాంగం నిర్దేశించిన కర్తవ్యాల అమలు ఊసేలేదు. సరళీకరణ విధానాలతో కుటుంబాలు గడవడమే కష్టమవుతున్న పరిస్థితుల్లో పేద, అణగారిన వర్గాలకు చెందిన లక్షల మందికిపైగా పిల్లలకు ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లే ఆధారమవుతున్నాయి. వీటికి సకాలంలో నిధులు మంజూరు చేయకపోవడం, డైట్ ఛార్జీలు చెల్లించకపోవడం ఆనవాయితీగా మారిపోయింది. మెనూ అమలు ఊసేలేదు. పౌష్టికాహారం అందకపోవడం, తాగునీటి కాలుష్యం, అపరిశుభ్రత తదితర కారణాల వల్ల తరచూ అతిసార, విషజ్వరాలు, మలేరియా, టైఫాయిడ్ తదితర వ్యాధులకు గురవడం సర్వసాధారణమైపోయింది. విద్యార్థినులపై లైంగిక వేధింపుల ఘటనలు సైతం వెలుగుచూస్తున్నాయి. తెలంగాణలో ఘనత వహించిన కెసిఆర్ పాలనలో హాస్టళ్లు ఘనంగా వెలిగాయని, ఇప్పుడు హాస్టళ్లలో మరణ మృదంగం మోగుతోందని ఇటీవలి కాలంలో కెటిఆర్ బృందం ఘోషించింది. మరి పదేళ్లలో హాస్టళ్లు బాగుంటే..బాగుచేసి ఉంటే ఇప్పుడే ఎందుకు ఈ అధ్వాన్న పరిస్థితి వచ్చిందో నాటి బిఆర్ఎస్ పాలకులు చెప్పలేకపోయారు. పదేళ్ల అధికారం మత్తులో అంతా బాగుందని ప్రచారం చేసుకున్నారు. బంగారు పళ్లెంలో పిల్లలు భోంచేస్తున్నారని బిల్డప్ ఇచ్చారు. ఇక ఇప్పుడ రేవంత సర్కార్ కూడా అంతకు మించి అన్నట్లుగా వ్యవహరిస్తోంది. రకరకాల స్కూళ్ల పేరుతో ఊదరగొడుతోంది. స్కూళ్లనే అభివృద్ధి చేసి,పిల్లలను తల్లిదండ్రులకు చేరువ చేసి,హాస్టళ్లను తగ్గించాలన్న ప్రణాళిక ఉన్నట్లు చెప్పారు. కానీ అలా జరగలేదు. స్కూళ్లలోనే హాస్టల్ వసతులు కల్పించి, పిల్లలను తల్లిదండ్రులకు చేరువ చేస్తామన్న ఆలోచన బాగానే ఉన్నా అదీ కార్యరూపం దాల్చలేదు. కస్మోటిక్ ఛార్జీలు పెంచామని చెప్పారు. కానీ ఏ హాస్టల్‌లో ఏ మేరకు సౌకర్యాలు ఉన్నాయో గుర్తించడం లేదు. అందరి సంక్షేమమే తమ లక్ష్యమంటూ ఊదరగొడుతున్న ప్రభుత్వాలు అధికారం అనుభవించడం కోసం నానా కబుర్లు చెప్పి కాలం గడిపేస్తున్నారు. చంద్రబాబు సమీక్షించని రంగం లేదు. అలాగే అడుగు ముందుకు పడిన దాఖలాలు కూడా లేవు. దీంతో హాస్టళ్లు, గురుకులాల్లో చదువుకుంటున్న చిన్నారుల ఆలనా పాలనా పట్టించుకునే వారే లేకుండా పోయారుజ ఏళ్ల తరబడి కలుషిత నీరు తాగుతున్నా, మెనూ ప్రకారం ఆహారం అందకపోయినా, హైకోర్టు చీవాట్లు పెట్టినా పరిస్థితుల్లో మార్పేమీ రావడం లేదు. గిరిజన ప్రాంతాల్లో పరిస్థితి మరీ దారుణంగా ఉంది. ఇటీవల ఓ గిరిజన హాస్టల్‌లో ఇద్దరు చిన్నారులు మృత్యువాత పడ్డారు. మంత్రులు వెళ్లి పరామర్శించారు. హాస్టళ్లను తనిఖీ చేశారు. కానీ మార్పు లేదు. పార్వతీపురం జిల్లా కురుపాం గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో కలుషిత నీరు తాగడం వల్లే 9, 10 తరగతులు చదువుతున్న ఇద్దరు విద్యార్థినులు ప్రాణాలు కోల్పోయారు. 5వ తరగతి నుంచి ఇంటర్ వరకూ చదువుతున్న 611 మంది బాలికల్లో 140 మంది పచ్చకామెర్లకు గురై జిల్లా కేంద్ర, విశాఖ కెజిహెచ్‌లలో చికిత్స పొందుతున్నారు. విద్యార్థులకు తగినన్ని మరుగుదొడ్లు, బాత్రూమ్‌లు లేకపోతే ఎలా? అవసాన దశలో ఉన్న హాస్టల్ భవనాలు కూలిపోతే విద్యార్థులేం కావాలి? మన ఇంట్లో పిల్లల్ని నేలపై పడుకో బెడతామా? ఏటా ప్రభుత్వం కేటాయించే కోట్ల రూపాయలు ఏమవుతున్నాయి? అన్నదానికి సమాధానం లేదు. పరిస్థితుల్లో ఏమాత్రం మార్పు లేదనడానికి కురుపాం హాస్టల్ దుస్థితే నిదర్శనం. ఆర్‌ఓ సిస్టమ్ పాడై, పరిశుభ్రమైన తాగునీరు అందుబాట్లో లేకపోవడమే విద్యార్థినుల ప్రాణాంతక పచ్చకామెర్లకు ప్రధాన కారణం. పిల్లలు ఇళ్ల వద్ద చనిపోతే ప్రభుత్వానిది బాధ్యతెలా అవుతుందని, నష్టపరిహారం ఎలా ఇస్తామని పార్వతీపురం జిల్లాకే చెందిన రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి వ్యాఖ్యానించారు. కనీస మౌలిక వసతులు కల్పించడంలో వైఫల్యం వల్లే వారు హాస్టళ్లలో తీవ్ర అనారోగ్యానికి గురయ్యారన్న విషయాన్ని పట్టించుకోక పోవడం సమంజసమా? బాధితులు, గిరిజనులు డిమాండ్ చేసిన విధంగా? మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున నష్టపరిహారం ప్రకటించడంతోపాటు సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. పిల్లలకు, వృద్ధులకు హాస్టళ్లు ఉన్నాయని, పశువులకు కూడా హాస్టళ్లు ఏర్పాటు చేస్తామని ఇటీవల సిఎం చ చంద్రబాబు ప్రకటించారు. పిల్లల హాస్టళ్లను మెరుగుచేయకుండా పశువులకు హాస్టల్ అనడం సమంజస మేనా? ఆర్థిక, సామాజిక అంతరాలకు అతీతంగా నవతరాన్ని తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ప్రభుత్వాలు కార్యాచరణలోకి దిగితేనే ఇటువంటి పరిస్థితులను అధిగమించగలం. ఆ దిశగా ప్రజలంతా సంఘటితంగా ఒత్తిడి తేవాలి. ప్రభుత్వాలు కూడా ఇంకా ఎంతోకాలం మభ్య పెట్టే పనులు మానుకోవాలి. స్కూళ్లను బలోపేతం చేసే యత్నాలు ముమ్మరం చేయాలి. నిధులు కేటాయించాలి. అప్పుడే భావితరం ఆరోగ్యవంతంగా చదువుకుని సమాజంలోకి అడుగపెట్టగలదు.

# బంగ్లాదేశీయుల అక్రమ తిష్ట

## 28మందిని అరెస్ట్ చేసిన పోలీసులు

**న్యూఢిల్లీ, అక్టోబర్ 9:** ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత ప్రభుత్వం.. దేశంలోని అక్రమ వలసదారుల ఏరివేత పై ఢిల్లీ పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టారు. నివాసితుల సంక్షేమ సంఘాలను విదేశీ దేశాలకు స్థలాలను నియమించడం లేదా అద్దెకు ఇవ్వడం పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. 'అక్రమ బంగ్లాదేశ్ వలసదారుల'పై పెద్ద ఎత్తున దాడిలో భాగంగా మూడు వేర్వేరు జిల్లాల్లో 28 మందిని అరెస్ట్ చేశారు. ఆపరేషన్ సిందూర్ లో భాగంగా.. ఆగ్నేయ పోలీసు జిల్లాలో ఇద్దరు మైనర్లతో సహా 11 మంది అక్రమ వలసదారులను అదుపులోకి తీసుకున్నారు. రాజధానిలో అక్రమంగా నివసిస్తున్న 13 మంది బంగ్లాదేశ్ జాతీయులను దక్షిణ జిల్లాలో అదుపులోకి తీసుకున్నారు. ఈ రోజు ప్రారంభంలో వాయువ్య జిల్లా నుండి నలుగురు బంగ్లాదేశ్ వలసదారులను అరెస్టు చేశారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో దేశంలోని వివిధ నగరాల్లోని అక్రమ వలసదారులను గుర్తించే పనిలో పోలీసులు, ఇతర అధికారులు నిమగ్నమయ్యారు. ఇందులో భాగంగా సౌత్ ఈస్ట్ డిస్ట్రిక్ట్ పోలీసులు 28 మంది అక్రమ బంగ్లాదేశ్ వలసదారులను గుర్తించి అరెస్టు చేసింది. వారు భారతదేశంలో అక్రమంగా నివసిస్తున్నట్లు గుర్తించింది. విచారణలో వారంత పశ్చిమ బెంగాల్‌లోని ఖుల్నా సరిహద్దు ద్వారా ఇతర వ్యక్తులతో పాటు భారత దేశంలోకి అక్రమంగా ప్రవేశించారని ఒప్పుకున్నారని తెలిపారు.. మొత్తం 28 మంది అక్రమ వలసదారులను అరెస్ట్ చేసి.. ఇప్పుడు తాత్కాలిక నిర్బంధ కేంద్రంలో ఉంచినట్లు అధికారులు తెలిపారు. అలాగే వారిని దేశం నుంచి బహిష్కరించడానికి అవసరమైన చట్టపరమైన లాంఛనాలు జరుగుతున్నాయన్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత.. భారత ప్రభుత్వ ఆదేశాలతో ఇప్పటి వరకు మొత్తం 235 మంది అక్రమ బంగ్లాదేశీయులను బహిష్కరించినట్లు ఢిల్లీ పోలీసులు స్పష్టం చేశారు.



# సీజేఐ గవాయ్‌పై దాడి యత్నం కేసు

## రాకేశ్ సభ్యత్వాన్ని రద్దు చేసిన బార్ అసోసియేషన్

## సుప్రీంలో ఎంట్రీని నిధిస్తూ ప్రకటన విడుదల



**న్యూఢిల్లీ, అక్టోబర్ 9:** సుప్రీం చీఫ్ జస్టిస్ గవాయ్‌పై దాడికి పాల్పడిన న్యాయవాది రాకేశ్ కిశోర్‌పై సుప్రీంకోర్ట్ బార్ అసోసియేషన్ చర్యలు ప్రారంభించింది. రాకేశ్ సభ్యత్వాన్ని రద్దు చేసింది. దీంతోపాటు న్యాయస్థానం ప్రాంగణంలోకి కూడా ప్రవేశించకుండా ఆయన ఎంట్రీ కార్డును రద్దు చేసింది. తాజా ఉత్తర్వులు తక్షణమే అమల్లోకి వస్తాయని గురువారం విడుదల చేసిన ఓ ప్రకటనలో వెల్లడించింది. సుప్రీంకోర్టులో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ పై ఓ న్యాయవాది దాడి చేసిన ఘటన తీవ్ర కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఇలాంటి అస్థిరమైన ప్రవర్తన కోర్టు అధికారికి పూర్తిగా తగదని, వృత్తిపరమైన నీతిని తీవ్రంగా ఉల్లంఘించడమేనని పేర్కొంది. సుప్రీంకోర్టు గౌరవాన్ని కూడా కాలరాయడమేనని తెలిపింది. న్యాయవాది రాకేశ్ కిశోర్ చేసిన దాడి స్వతంత్ర న్యాయవ్యవస్థపై.. పవిత్రమైన కోర్టు గది కార్యకలాపాలపై జరిగిన ప్రత్యక్ష దాడిగా అభివర్ణించింది. కాగా.. ఘటన నేపథ్యంలో బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఇప్పటికే రాకేశ్ కిశోర్ లాయర్ లైసెన్స్‌ను తాత్కాలికంగా సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇటీవల ఓ కేసు విచారణ సమయంలో సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్‌పై లాయర్ కిశోర్ తన కాలి బూటుతో దాడికి యత్నించారు. భద్రతా సిబ్బంది అప్రమత్తమై దాన్ని అడ్డుకొని ఆయన్ను బయటకు తరలించారు. ఈ క్రమంలో ఆయన 'సనాతన ధర్మాన్ని అవమానిస్తే సహించేది లేదు' అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీజేఐ స్పందిస్తూ.. ఇలాంటి బెదిరింపులు తనను ప్రభావితం చేయలేవన్నారు. ఈ ఘటనను ప్రధాని మోదీతో సహా పలు రాజకీయ పార్టీల అగ్రనేతలు, న్యాయవాదుల సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు.

# బిహార్ ఎన్నికల్లో ఏఐ వీడియోలపై ఆంక్షలు

**న్యూఢిల్లీ, అక్టోబర్ 9 :** బిహార్ ఎన్నికల్లో ఏఐ వీడియోల వినియోగంపై ఎలక్షన్ కమిషన్ తాజాగా ఆంక్షలు విధించింది. అభ్యర్థులు తమ ప్రత్యర్థులకు వ్యతిరేకంగా ఏఐ వీడియోలతో ఎలాంటి ప్రచారం చేయకూడదని స్పష్టం చేసింది. స్వేచ్ఛాయుత వాతావరణంలో, న్యాయబద్ధంగా ఎన్నికలు జరిగేలా ఈ చర్య తీసుకున్నట్టు చెప్పింది. కృత్రిమ మేధ దుర్వినియోగం కాకూడదని పేర్కొంది. ఏఐతో తప్పుదారి పట్టించే సమాచారాన్ని వ్యాప్తి చేయడం వంటి చర్యలకూ దూరంగా ఉండాలని పేర్కొంది. ఇతర సందర్భాల్లో ఏఐ వాడిన సమయంలో ఈ విషయాన్ని ఆయా డిజిటల్ కంటెంట్‌పై కనబడేనలా చూపించాలని కూడా ఎన్నికల సంఘం పేర్కొంది. సోషల్ మీడియాపై దృష్టి పెట్టేందుకు ఇప్పటికే ఈసీ పలు చర్యలు తీసుకుంది. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. ఈసీ తాజా ప్రకటనతో ఏఐ వీడియోలు మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్‌లో(ఎమ్‌సీసీ) పరిధిలోకి వచ్చాయి. దీంతో, ఏఐకి సంబంధించిన నిబంధనలకు అన్ని పార్టీలు కచ్చితంగా కట్టుబడి ఉండాలి. ఎమ్‌సీసీ ప్రకారం, ఇతర పార్టీల ప్రోగ్రామ్‌లు, విధానాలపైనే రాజకీయ కామెంట్స్‌ను పరిమితం కావాలి. వ్యక్తిగత జీవితాలు, ప్రజాజీవితంతో నిమిత్తం లేని అంశాలను ప్రచారంలో వినియోగించకూడదు. వాస్తవాలను వక్రీకరించడం, తప్పుడు ఆరోపణలు గుప్పించడం కూడా చేయకూడదు. నవంబర్ 6 - 11 తేదీ మధ్య బిహార్ ఎన్నికలను రెండు దశల్లో నిర్వహించనున్నారు. నవంబర్ 14న తుది ఫలితాలను విడుదల చేస్తారు. ఈసారి ఎన్నికల నిర్వహణలో సుమారు 8.5 లక్షల మంది ప్రభుత్వ సిబ్బంది పాల్గొననున్నారు.

# 2లక్షల లంచం డిమాండ్‌తో దొరికిపోయిన తాసిల్దార్




**నల్లగొండ, అక్టోబర్ 9:** నల్లగొండ జిల్లా చిట్యాల మండల తహసీల్దార్ కృష్ణ లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. గుండ్రంపల్లి గ్రామ పరిధిలోని వ్యవసాయ భూమికి సంబంధించన మ్యూటేషన్ కోసం రూ.2 లక్షలు డిమాండ్ చేయగా బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. తహసీల్ కార్యాలయంలో వ్యూహం ప్రకారం మాటువేసిన ఏసీబీ అధికారులు గురువారం తహసీల్దార్ గుగులోత్ కృష్ణా , మరో ప్రైవేట్ వ్యక్తి లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. ఇద్దరిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.2 లక్షల నగదును స్వాధీనం చేసుకుని నాంబర్ ఏసీబీ కోర్టులో ప్రవేశపెట్టామని వెల్లడించారు. ఎవరైనా ప్రభుత్వ సిబ్బంది లంచాలకు పాల్పడితే 1064 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని కోరారు.

# 20న తిరుమలలో దీపావళి ఆస్థానం

## ఆర్జిత సేవలను రద్దు చేసిన టీటిడి

తిరుమల, అక్టోబర్ 9: తిరుమల శ్రీవారి ఆలయంలో దీపావళి పండుగ సందర్భంగా అక్టోబరు 20 తేదీన దీపావళి ఆస్థానాన్ని టీటీడీ శాస్త్రోక్తంగా నిర్వహించనుంది. దీపావళి ఆస్థానం కారణంగా అక్టోబరు 20న కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం సేవలను టీటీడీ రద్దు చేసింది. తోమాల, అర్చన సేవలను ఏకాంతంగా నిర్వహిస్తారు. దీపావళి నాడు ఉదయం 7 నుండి ఉదయం 9 గంటల వరకు బంగారు వాకిలి ముందు గల ఘంటా మండపంలో దీపావళి ఆస్థానం జరుగుతుంది. ఆస్థానంలో భాగంగా శ్రీమలయప్పస్వామి దేవేరులతో కలిసి ఘంటా మండపంలో ఏర్పాటుచేసిన సర్వభూపాల వాహనంలో గరుడాళ్వార్‌కు అభిముఖంగా వేంచేపు చేస్తారు. సేనాధిపతి అయిన శ్రీ విష్వక్సేనులవారిని కూడా స్వామివారి ఎడమ పక్కన మరొక పీఠంపై దక్షిణ అభిముఖంగా వేంచేపు చేస్తారు. ఆ తరువాత స్వామివారికి ప్రత్యేక పూజ, హారతి, ప్రసాద నివేదనలను అర్చకులు ఆగమోక్తంగా నిర్వహిస్తారు. దీంతో దీపావళి ఆస్థానం పూర్తవుతుంది. కాగా సాయంత్రం 5 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు సహస్ర దీపాలంకరణ సేవలో పాల్గొని, ఆలయ నాలుగు మాడ వీధులలో విహరించి భక్తులను కటాక్షించనున్నారు.



నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..






# ఆయుర్వేద ప్రకారం ఈ నియమాలను పాటిస్తే ఎలాంటి రోగాలు ఉండవు..



ఆయుర్వేదానికి ఎన్నో వేల ఏళ్ల చరిత్ర ఉంది. ప్రపంచ వ్యాప్తంగా అత్యంత ప్రాచీనమైన వైద్య విధానాల్లో ఆయుర్వేదం ఒకటిగా పేరుగాంచింది. గతంలో ఆయుర్వేద వైద్యానికి అంతగా ప్రాధాన్యత ఉండేది కాదు. కానీ ప్రస్తుతం చాలా మంది ఈ వైద్య విధానంలో చికిత్స పొందేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. భారతీయ సంప్రదాయ వైద్య విధానమైన ఆయుర్వేదానికి ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ఆదరణ సైతం లభిస్తోంది. అయితే ఆయుర్వేద అంటే కేవలం ఔషధాలు మాత్రమే కాదు, మన జీవన విధానానికి సంబంధించి అనేక సూత్రాలను అందించింది. కానీ చాలా మంది వాటిని పాటించడం లేదు. ఆహారపు అలవాట్లతోపాటు ఆరోగ్యం విషయంలోనూ ఆయుర్వేదం పలు సూత్రాలను, నియమాలను రూపొందించింది. వాటిని పాటిస్తే మన జీవన విధానం మెరుగు పడడమే కాదు, రోగాలు రాకుండా చూసుకోవచ్చు. 100 ఏళ్ల పాటు ఎలాంటి రోగాలు రాకుండా దీర్ఘాయుష్షుతో జీవనం సాగిస్తారు. ఇక మన ఆరోగ్యానికి ఆయుర్వేదం అందిస్తున్న ఆ నియమాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

### పరగడుపునే..

చాలా మంది ఉదయం నిద్రలేచిన వెంటనే టీ లేదా కాఫీలను పరగడుపునే సేవిస్తుంటారు. కానీ ఆయుర్వేద ప్రకారం గోరు వెచ్చని నీళ్లను తాగాల్సి ఉంటుంది. అలా కాకుండా టీ, కాఫీలను తాగితే పొట్టలో యాసిడ్ల ప్రభావం పెరిగి దీర్ఘకాలంలో అల్సర్లు, ఇతర జీర్ణాశయ సమస్యలు వచ్చే అవకాశాలు ఉంటాయి. కనుక ఉదయం పరగడుపున గోరు వెచ్చని నీళ్లను తాగితే ఎంతో మేలు జరుగుతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉండడంతోపాటు శరీరంలోని వ్యర్థాలు సులభంగా బయటకు వెళ్లిపోతాయి. అలాగే బరువు కూడా తగ్గుతారు. ఇక చాలా మంది తమ బరువును చెక్ చేసుకోరు. ఆయుర్వేద చెబుతున్న ప్రకారం కనీసం 3 లేదా 4 రోజులకు ఒకసారి అయినా లేదా వారానికి ఒకసారి అయినా శరీర బరువును కచ్చితంగా చెక్ చేసుకోవాలి. దీని వల్ల మీరు ఎంత బరువు ఉన్నారు, తగ్గాలా, పెరగాలా అన్న విషయం సులభంగా అర్థమవుతుంది. దాన్ని బట్టి బరువును నియంత్రణలో ఉంచుకోవచ్చు.

### బరువుకు తగినట్లుగా..


చాలా మంది తమ శరీర బరువుకు తగిన విధంగా ఆహారాలను తినరు. బరువు ఎక్కువగా ఉన్నవారు ఇంకా ఎక్కువ ఆహారాలను తింటారు. తక్కువ బరువు ఉన్నవారు సరిగ్గా ఆహారం తినరు. ఈ పద్ధతిని మార్చుకోవాలి. మీ శరీర బరువుకు తగినట్లుగా రోజూ ఆహారం తినాల్సి ఉంటుంది. ఆయుర్వేద ప్రకారం రోజూ ఒకే సమయానికి భోజనం చేయాలి. ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం ఒకే సమయానికి ఆహారాన్ని తినాలి. తీసుకునే భోజనంలో ద్రవ, ఘనాహారాలు ఉండాలి. జీర్ణాశయంలో పావు వంతు ఖాళీ ఉంచాలి. అప్పుడే ఆహారం సరిగ్గా జీర్ణం అవుతుంది. భోజనానికి, భోజనానికి మధ్య కనీసం 4 నుంచి 5 గంటల వ్యవధి ఉండాలి. రోజులో ఒక్కసారి అయినా కుటుంబ సభ్యులతో లేదా స్నేహితులతో కలసి భోజనం చేయాలి.

### వ్యాయామం తప్పనిసరి..

భోజనం చేసేటప్పుడు నీరు అస్సలు తాగరాదు. తప్పదనుకుంటే చాలా స్వల్పంగా నీటిని తాగాలి. భోజనానికి ముందు, భోజనం చేసేటప్పుడు, చేశాక ఎట్టి పరిస్థితిలోనూ చల్లని నీరు, పానీయాలను తాగరాదు. వారంలో ఒక్కసారి నూనెతో శరీరాన్ని మసాజ్ చేయాలి. ఇందుకు నువ్వుల నూనెను వాడితే మంచిది. దీని వల్ల శరీరం తేలిగ్గా మారుతుంది. చక్కని వర్చస్సు సొంతమవుతుంది. వ్యర్థాలు సులభంగా బయటకు వెళ్లిపోతాయి. అలాగే శరీరం ఉన్న స్థితిని బట్టి నిత్యం వ్యాయా మం చేయాల్సి ఉంటుంది. ఆరోగ్యవంతమైన వ్యక్తులు వారంలో కనీసం 3 రోజులు వ్యాయామం చేసేలా ప్లాన్ చేసుకోవాలి. ఇతర వ్యక్తులు వారంలో కనీసం 5 రోజులు, రోజుకు 30 నిమిషాల పాటు అయినా వ్యాయామం చేయాల్సి ఉంటుంది. దీని వల్ల అనేక వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. ఇలా ఆయుర్వేద ప్రకారం పలు నియమాలను పాటిస్తుంటే ఆరోగ్యంగా ఉంటారు. 100 ఏళ్ల వరకు ఆరోగ్యానికి ఎలాంటి ఢోకా లేకుండా జీవిస్తారు.







# ఈ పండ్లను తొక్క తీయకుండానే తినాలి.. ఎందుకంటే..?

తరచూ పండ్లను తినడం వల్ల మనకు ఎలాంటి లాభాలు కలుగుతాయో అందరికీ తెలిసిందే. ఒక్కో రకమైన పండును తినడం వల్ల అనేక విధాలైన ఆరోగ్యకర ప్రయోజనాలు కలుగుతాయి. మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు కూడా లభిస్తాయి. పండ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు. శరీరానికి పలు పోషకాలు లభించి పలు వ్యాధులు సైతం నయం అవుతాయి. అయితే దాదాపుగా అన్ని రకాల పండ్లను మనం తొక్క తీసి తింటాం. కానీ మీకు తెలుసా.. కొన్ని రకాల పండ్లను మాత్రం మనం తొక్క తీయకుండానే తినాలి. అవును, మీరు విన్నది నిజమే. కొన్ని రకాల పండ్ల తొక్కలో కూడా అనేక పోషకాలు ఉంటాయి. అలాంటప్పుడు ఆ పండ్లను తొక్క తీసి తింటే మనకు పోషకాలు లభించవు. కనుక కొన్ని రకాల పండ్లను మనం తొక్క తీసే తినాల్సి ఉంటుంది. ఇక ఆ పండ్లేమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

### యాపిల్..

యాపిల్ పండ్లలో పోషకాలు అధికంగా ఉంటాయి. యాంటీ ఆక్సిడెంట్లు, ఫైటో న్యూట్రియెంట్లు ఉంటాయి. అయితే ఇవి యాపిల్ పండ్లలో ఎలా ఉంటాయో వాటి తొక్కలో కూడా అంతే విధంగా ఉంటా యి. కనుక యాపిల్ పండ్లను తొక్క తీయకుండా అలా గే తినాలి. దీని వల్ల యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా లభిస్తాయి. తద్వారా శరీర రోగ నిరోధక శక్తి పెరుగు తుంది. యాపిల్ పండ్లను చాలా మంది తొక్క తీసి తింటారు. కానీ ఈ పండ్లను శుభ్రంగా కడిగి తొక్కతో సహా తినాలి. అప్పుడే మనకు పూర్తి స్థాయిలో లాభాలు కలుగుతాయి. అలాగే పియర్స్ అనే పండ్లను కూడా మనం తొక్క తీయకుండానే తినాలి. దీని వల్ల ఆ తొక్కలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, ఫైటో న్యూట్రి యంట్లు మన శరీరానికి అందుతాయి. అంతేకాదు, పియర్స్ పండ్ల తొక్కలో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణా లు మెండుగా ఉంటాయి. అందువల్ల అవి మనకు కలిగే వాపులను, నొప్పులను తగ్గించుకునేందుకు ఉపయోగపడతాయి. కనుక ఈ పండ్లను తొక్కతో సహా తినాల్సి ఉంటుంది.

### సపోటా..

చాలా మంది సపోటా పండ్లను తొక్క తీసి తింటారు. అయితే అలా కాకుండా తొక్కతోనే నేరుగా తినాలి. దీని వల్ల జీర్ణాశయం శుభ్రమవుతుంది. దీంతోపాటు పొటాషియం, ఐరన్, ఫోలేట్, పాంటోథెనిక్ యాసిడ్ వంటి పోషకాలు మనకు లభిస్తాయి. కివీ పండ్లను తొక్క తీయకుండా తింటే దాంతో ఆ తొక్కలో ఉండే ఔషధ గుణాలు ఆందోళనను, ఒత్తిడిని దూరం చేస్తాయి. యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి ఉండడం వల్ల శరీర రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. మలబద్దకం తొలగిపోతుంది. జీర్ణ సమస్యలు తగ్గుతాయి. కివి పండ్ల తొక్క చూసేందుకు అంత ఆకర్షణీయంగా ఉండదు. కానీ ఈ తొక్కలోనూ అనేక పోషకాలు ఉంటాయి. కనుక కివి పండ్లను కూడా తొక్క తీయకుండానే తినాల్సి ఉంటుంది.

### మామిడి..

మామిడి పండ్లను కూడా చాలా మంది తొక్క తీసి తింటారు. కానీ అలా చేయకూడదు. ఈ పండ్లను తొక్కతోనే తినాలి. దీంతో విటమిన్ సి పుష్కలంగా లభిస్తుంది. శరీర రోగ నిరోధక శక్తి రెట్టింపు అవుతుంది. ఇన్‌ఫెక్షన్లు తగ్గిపోతాయి. అలాగే మామిడి పండ్లను తొక్కలో ఉండే కెరోటినాయిడ్లు, పాలీఫినాల్స్ అనే సమ్మేళనాలు క్యాన్సర్, డయాబెటిస్, గుండె జబ్బులను దూరం చేస్తాయి. కనుక మామిడి పండ్లను తొక్కతో సహా తినాల్సి ఉంటుంది.

# మొటిమలు ఇబ్బంది పెడుతున్నాయా..? అయితే ఈ ఇంటి చిట్కాలను పాటించండి..!

మొటిమలు అనేవి సాధారణంగా అందరికీ వస్తుంటాయి. యుక్త వయస్సులో ఉన్నవారికి ఇవి ఎక్కువగా వస్తాయి. మొటిమలు వచ్చేందుకు అనేక కారణాలు ఉంటాయి. అయితే ఆ కారణాలు ఏమున్నప్పటికీ ముఖంపై మొటిమలు ఉంటే మాత్రం ఇబ్బందిగా అనిపిస్తుంది. నలుగురిలో ముఖం చూపించాలంటే ఇబ్బంది పడుతుంటారు. కేవలం స్త్రీలనే కాదు, పురుషులను కూడా మొటిమలు ఇబ్బంది పెడుతుంటాయి. అయితే పలు ఇంటి చిట్కాలను పాటిస్తూ, పలు ఆహారాలను తీసుకుంటుంటే మొటిమలను తగ్గించుకోవచ్చు. దీని వల్ల చర్మం కాంతివంతంగా మారుతుంది. ముఖం అందంగా మారి మెరుస్తుంది. యవ్వనంగా కనిపిస్తారు. చర్మం సురక్షితంగా ఉంటుంది. అలాగే మొటిమలు ఉన్నవారు పలు జాగ్రత్తలను కూడా పాటించాల్సి ఉంటుంది. అవేమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

### టీ ట్రీ ఆయిల్, కలబంద గుజ్జు..

మొటిమలను తగ్గించేందుకు టీ ట్రీ ఆయిల్ ఎంతగానో పనిచేస్తుంది. ఇందులో శక్తివంతమైన యాంటీ మైక్రోబియల్, యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. కనుక దీన్ని ఉపయోగిస్తే మొటిమలను తగ్గించుకోవచ్చు. ఇందుకు గాను కొద్దిగా కొబ్బరినూనెను తీసుకుని అందులో కొన్ని చుక్కల టీ ట్రీ ఆయిల్‌ను వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని రాత్రి పూట ముఖంపై అప్లై చేయాలి. మరుసటి రోజు ఉదయం కడిగేయాలి. ఇలా చేస్తుంటే మొటిమలను తగ్గించుకోవచ్చు. ఇక మొటిమలు తగ్గేందుకు కలబంద గుజ్జు కూడా పనిచేస్తుంది. దీన్ని కూడా కాస్త తీసుకుని రాత్రి పూట మొటిమలు ఉన్న చోట రాసి మరుసటి రోజు ఉదయం కడిగేయాలి. దీని వల్ల కూడా ఈ సమస్య తగ్గుతుంది. గ్రీన్ టీలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఇన్ ఫ్లామేటరీ కారకాలుగా పనిచేస్తాయి. కనుక గ్రీన్ టీ బ్యాగులను కూడా వాడవచ్చు. గ్రీన్ టీ బ్యాగ్‌ను తీసుకుని చల్లార్చి మొటిమలు ఉన్న చోట 10 నుంచి 15 నిమిషాల పాటు ఉంచాలి. తరువాత కడిగేయాలి. ఇలా చేస్తున్నా కూడా ఉపయోగం ఉంటుంది.



### తేనె, దాల్చిన చెక్క మిశ్రమం..

తేనె, దాల్చిన చెక్కలలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి మొటిమలను తగ్గిస్తాయి. కొద్దిగా తేనె, దాల్చిన చెక్క పొడి తీసుకుని బాగా కలిపి మిశ్రమంగా చేయాలి. దీన్ని మొటిమలపై రాయాలి. 15 నిమిషాలు అయ్యాక కడిగేయాలి. ఇలా చేస్తున్నా కూడా మొటిమలను తగ్గించుకోవచ్చు. మొటిమలు తగ్గేందుకు యాపిల్ సైడర్ వెనిగర్ కూడా పనిచేస్తుంది. ఇది చర్మంపై ఉండే బ్యాక్టీరియాను తొలగిస్తుంది. చర్మం పీహెచ్ స్థాయిలను నియంత్రిస్తుంది. కొద్దిగా యాపిల్ సైడర్ వెనిగర్‌ను తీసుకుని దానికి 3 రెట్లు ఎక్కువ మొత్తంలో నీళ్లను కలపాలి. ఈ మిశ్రమాన్ని మొటిమలపై రాసి 10 నిమిషాలు అయ్యాక కడిగేయాలి. ఇలా చేస్తున్నా కూడా మొటిమలు తగ్గిపోతాయి.


### ఆహారాల విషయంలోనూ..

మొటిమల సమస్య ఉన్నవారు ఆహారం విషయంలోనూ పలు మార్పులు చేసుకోవాల్సి ఉంటుంది. ముఖ్యంగా జింక్ అధికంగా ఉండే ఆహారాలను తినాల్సి ఉంటుంది. జీడిపప్పు, బాదంపప్పు, గుమ్మడికాయ విత్తనాలు, నువ్వులు, శనగలు, పప్పు దినుసులను తినాలి. అలాగే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉండే చేపలు, అవిసె గింజలు, చియా విత్తనాలు, వాల్ నట్స్‌ను తినాలి. యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండే బెర్రీలు, పాలకూర, గ్రీన్ టీలతోపాటు ప్రొ బయోటిక్ ఆహారాలు అయిన పెరుగు, పాలు, మజ్జిగ వంటివి తీసుకుంటుండాలి. ఇక మొటిమలు ఉన్నవారు కొన్ని ఆహారాలకు దూరంగా ఉంటే మంచిది. చక్కెర అధికంగా ఉండే పానీయాలు, స్వీట్లు, ఆవు పాలు, వేపుళ్లు, చిప్స్, నూనె పదార్థాలు, జంక్ ఫుడ్, బేకరీ ఆహారాలు వంటివి తీసుకోకూడదు. అలాగే పొగ తాగడం మానేయాలి. మద్యం సేవించకూడదు. రాత్రి పూట త్వరగా నిద్రించి ఉదయం త్వరగా నిద్ర లేవాలి. ఇలా పలు చిట్కాలను పాటిస్తూ ఆహారపు అలవాట్లను మార్చుకుంటే మొటిమలను చాలా సులభంగా తొలగించుకోవచ్చు. అలాగే చర్మ సౌందర్యం కూడా మెరుగు పడుతుంది.

# చక్కెర వస్తువులు తెగ తినేస్తున్నారా..?

## డయాబెటిస్ మాత్రమే కాదు కండ్లకు ప్రమాదమే..!

మానవ శరీరంలో ప్రతి అవయవానికీ ప్రత్యేక స్థానం ఉంది. అయినప్పటికీ కళ్లకు మరింత ప్రాముఖ్యం ఉంది. కళ్లు మనకు అనిర్వచనీయమైన అనుభూతిని అందిస్తాయి. చదవడం, ప్రపంచాన్ని చూడడం, ప్రకృతిని ఆస్వాదించడంలో కళ్లు కీలక పాత్ర పోషిస్తాయి. ఆందోళనకరమైన విషయం ఏమిటంటే.. అయితే కళ్లు అనేక విధాలుగా ప్రమాదంలో ఉన్నాయి. దినచర్య, ఆహారపు అలవాట్లు, మొబైల్, ల్యాప్‌టాప్ వంటి స్క్రీన్‌లపై ఎక్కువగా సమయం గడుపుతుండడంతో కళ్ల ఆరోగ్యానికి హాని కలిగిస్తున్నాయని ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం 5 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న లక్షలాది మంది పిల్లలు కూడా స్పష్టంగా చూడలేకపోతున్నారు. వారంతా చిన్న వయసులోనే అద్దాలను పెట్టుకోవాల్సిన పరిస్థితి ఎదురవుతున్నది.



ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం.. ప్రపంచవ్యాప్తంగా సుమారు 2.2 బిలియన్ల మంది ప్రజలు ఏదో ఒక రకమైన కంటి సమస్యతో బాధపడుతున్నారు. ఈ కేసుల్లో సగానికి పైగా సరైన సంరక్షణ, ఆహారం తీసుకోవడం ద్వారా ఈ సమస్యలను తగ్గించే అవకాశం ఉంది. ముఖ్యంగా పిల్లలలో, యువకులో కండ్లు పొడిబారడం సర్వసాధారణంగా ఉంది. కొన్ని అలవాట్లను మెరుగుపరచుకోవడంతో ప్రమాదం తగ్గించే అవకాశం ఉంది. జీవనశైలికి సంబంధించిన అనేక అంశాలు కంటి సమస్యలకు కారణమవుతాయని, వీటిని చిన్న వయస్సు నుంచే తీవ్రంగా పరిష్కరించాల్సిన అవసరం ఉందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. డిజిటల్ స్క్రీన్‌లను నిరంతరం ఉపయోగించడం, పోషకాహార లోపం, జంక్ ఫుడ్ వినియోగం, నిద్ర లేకపోవడం, కాలుష్యం, దుమ్ము ధూళి ప్రధాన కారణాలుగా పరిగణిస్తారు. అయితే, కండ్లకు హాని కలిగించే ఒక ప్రమాదకరమైన అలవాటు చాలా అరుదుగా గుర్తిస్తారు.

చక్కెర, తీపి పదార్థాలు అధిక మొత్తంలో తీసుకోవడం వల్ల మధుమేహం పెరగడమే కాకుండా కంటి సమస్యలు కూడా పెరుగుతాయి. అధిక చక్కెర తీసుకోవడం వల్ల డయాబెటిక్ రెటినోపతి, అస్పష్టమైన దృష్టి, అకాల కంటిశుక్లం వచ్చే ప్రమాదం పెరుగుతుందని అధ్యయనాల్లో నిపుణులు గుర్తించారు. ఎక్కువ చక్కెర, స్వీట్ పానీయాలు తీసుకోవడం వల్ల కాలక్రమేణా డయాబెటిక్ రెటినోపతి ప్రమాదం పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇది రెటీనా నరాలను ప్రభావితం చేస్తుంది. సకాలంలో జాగ్రత్త తీసుకోకపోతే, అది క్రమంగా అంధత్వానికి దారితీస్తుందని హెచ్చరిస్తున్నారు. అధిక చక్కెర వినియోగం కంటి లెన్స్‌ను కూడా ప్రభావితం చేస్తుందని.. ఇది కంటిశుక్లం వచ్చే ప్రమాదాన్ని పెంచుతుందని నిపుణులు చెబుతున్నారు. అధిక చక్కెర ఆహారం రక్తంలో చక్కెర స్థాయిలను కూడా వేగంగా పెంచుతుందని అధ్యయనాల్లో తేలింది. దీర్ఘకాలికంగా హై షుగర్ లెవల్స్ మీ కంటిలోని లెన్స్ వాపు ప్రమాదాన్ని పెంచుతాయి. ఇది దాని ఆకారాన్ని మారుస్తుంది. దాంతో సరిగ్గా దృష్టి పెట్టడం కష్టతరం చేస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలు సాధారణ స్థితికి చేరుకున్న తర్వాత ఈ సమస్య తగ్గుతుంది. చక్కెర అధికంగా ఉండే ఆహారం, అధిక రక్తంలో చక్కెర కలయిక కన్నీటి ఉత్పత్తిని తగ్గిస్తుంది. దాంతో కళ్ళు పొడిబారడం, కంటి చికాకు, జలదరింపు, దృష్టి మసకబారడం తదితర లక్షణాలు కనిపిస్తాయి. బ్రిటిష్ జర్నల్ ఆఫ్ ఆప్తాల్మాలజీలోని ఒక నివేదిక ప్రకారం.. తరచుగా అధికంగా చక్కెర తీసుకునే వ్యక్తుల్లో కంటి సంబంధిత వ్యాధుల బారినపడే ప్రమాదం 30శాతం ఉంది. పిల్లలు, యువకులు శీతల పానీయాలు, స్వీట్స్, ప్యాకేజ్డ్ జ్యూస్‌లు, చాక్లెట్ వినియోగాన్ని తగ్గించి, పండ్లు వంటి సహజ తీపి ఉండే వాటిని తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. విటమిన్ ఏ, విటమిన్ సీ, విటమిన్ ఇ, జింక్, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ కంటి ఆరోగ్యానికి చాలా అవసరం. ఆహారంలో చక్కెరను తగ్గించి.. ఈ పోషకాలు అధికంగా ఉండే ఆహార పదార్థాల తీసుకోవడం మంచిదని నిపుణులు పేర్కొంటున్నారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం 10 అక్టోబర్ 2025 కరీంనగర్


# కోహ్లీ, రోహిత్ కొనసాగుతారు

## వారి అనుభవం మాకు కావాలి : టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్

టీమిండియా సీనియర్ ఆటగాళ్లు అయిన విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ జట్టులో కొనసాగుతారని కెప్టెన్ శుభ్‌మన్ గిల్ స్పష్టం చేశాడు. వన్డే ప్రపంచకప్ 2027 లక్ష్యంగా వారి సన్నద్ధత కొనసాగుతోందని తెలిపాడు. వారి అనుభవం తమకు అవసరమని తెలిపాడు. వన్డే కెప్టెన్సీ బాధ్యతల నుంచి రోహిత్ శర్మను తొలగించి శుభ్‌మన్ గిల్‌ను నయా సారథిగా ఎంపిక చేసిన విషయం తెలిసిందే.వన్డే ప్రపంచకప్ 2027ను దృష్టిలో పెట్టుకునే ఈ నిర్ణయం తీసుకున్నామని భారత చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ తెలిపాడు. దాంతో కోహ్లీ, రోహిత్ వన్డే ప్రపంచకప్ ఆడటంపై సందేహాలు మొదలయ్యాయి. ఆస్ట్రేలియా పర్యటన అనంతరం ఈ ఇద్దరూ రిటైర్మెంట్ ప్రకటిస్తారనే వాదన కూడా తెరపైకి వచ్చింది. గురువారం నుంచి వెస్టిండీస్‌తో రెండో టెస్ట్ ప్రారంభం కానున్న నేపథ్యంలో శుభ్‌మన్ గిల్ బుధవారం మీడియాతో మాట్లాడాడు.ఈ సందర్భంగా వన్డే సారథ్యంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. రోహిత్ శర్మలా ప్రశాంతంగా ఉంటూ.. జట్టులో స్నేహపూర్వకమైన వాతావరణాన్ని సృష్టిస్తానని తెలిపాడు. 'రోహిత్ శర్మ చాలా కూల్‌గా ఉంటాడు. కెప్టెన్‌గా అతను జట్టులో నెలకొల్పిన స్నేహపూర్వక వాతావరణాన్ని సారథిగా నేను కొనసాగిస్తా. చాలా మంది బయటి నుంచి చాలా రకాలుగా మాట్లాడుతుంటారు. రోహిత్, విరాట్ ప్రస్తుతం వన్డేల్లో కొనసాగుతున్నారు. వారిద్దరి భవితవ్యంపై కూడా ఊహాగానాలు వస్తున్నాయి. టీమిండియా కోసం ఎన్నో మ్యాచ్‌లు గెలిపించారు. వీరిద్దరూ అద్భుతమైన నైపుణ్యం కలిగిన క్రికెటర్లు. జట్టుకు వారి అవసరం చాలా ఉంది. వచ్చే వన్డే ప్రపంచ కప్ లక్ష్యంగా వారి సన్నద్ధత జరుగుతోంది. భవిష్యత్తులో ఏం జరుగుతుందో చెప్పలేం. నేను కూడా ఉత్సాహంగా ఎదురుచూస్తున్నా. అయితే నేనెప్పుడూ వర్తమానంలో ఉండేందుకు ఇష్టపడుతా. అలాగే తంలో సాధించిన విజయాలు పట్టించుకోను. ప్రతీ మ్యాచ్‌లోనూ విజయం సాధించాలనే లక్ష్యంతో ముందుకుసాగుతాం. రాబోయే కొన్ని నెలలు మాకు చాలా ముఖ్యం.'అని గిల్ చెప్పుకొచ్చాడు. వెస్టిండీస్‌తో తొలి టెస్ట్‌లో ఇన్నింగ్స్ 140 పరుగుల తేడాతో గెలిచిన టీమిండియా.. రెండో టెస్ట్‌లోనూ అదే జోరు కొనసాగించాలనుకుంటుంది. ఈ మ్యాచ్ గెలిచి రెండు టెస్ట్‌ల సిరీస్‌ను 2-0తో క్లీన్ స్వీప్ చేయాలనే లక్ష్యంతో ఉంది. మరోవైపు రెండో టెస్ట్‌లో టీమిండియా ఎలాంటి మార్పులు లేకుండా బరిలోకి దిగుతుందని టీమిండియా బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ తెలిపాడు. బుమ్రాకు రెస్ట్ ఇస్తారని ప్రచారం జరగ్గా.. ఈ వార్తలను అతను ఖండించాడు.





## చరిత్ర సృష్టించిన రషీద్ ఖాన్

అఫ్ఘానిస్థాన్ స్టార్ బౌలర్ రషీద్ ఖాన్ అరుదైన రికార్డు సాధించాడు. బంగ్లాదేశ్?తో జరుగుతున్న వన్డే సిరీస్?లో అద్భుతమైన ఘనత అందుకున్నాడు. వన్డే సిరీస్?లో భాగంగా తాజాగా జరిగిన తొలి వన్డేలో బంగ్లాదేశ్?పై అఫ్గాన్ 5 వికెట్ల తేడాతో ఓడించింది. దీంతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో అఫ్గాన్ 1- 0 తో ఆధిక్యంలో నిలిచింది. ఈ క్రమంలోనే రషీద్ ఆసియా క్రికెట్? చరిత్రలో సూపర్ రికార్డు సాధించాడు.ఈ మ్యాచ్‌లో స్టార్ స్పిన్ బౌలర్ రషీద్ ఖాన్ 3 వికెట్లు పడగొట్టాడు. దీంతో ఇప్పటివరకు ఏ బౌలర్‌కు సాధ్యం కాని ఘనత సాధించాడు. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో తొలి ఆసియా బౌలర్‌గా నిలిచాడు. తన కెరీర్?లో చరిత్రాత్మక మైలురాయిని చేరుకున్నాడు. అతను వన్డే ఇంటర్నేషనల్ క్రికెట్‌లో 200 వికెట్లు పూర్తి చేశాడు. 27ఏళ్ల రషీద్ ఖాన్ బంగ్లాదేశ్ బ్యాటర్ మెహిదీ హసన్ మిరాజ్‌ను 38.5 వద్ద %ాదీఔ%గా ఔట్ చేశాడు. ఈ వికెట్?తో %ాణ×% క్రికెట్‌లో 200 వికెట్లు తీసిన అఫ్గానిస్థాన్ తొలి బౌలర్?గా రికార్డు సృష్టించాడు.2015లో వన్డేల్లో అరంగేట్రం చేసిన రషీద్ 115 మ్యాచ్?ల్లోనే ఈ ఘనత అందుకున్నాడు. అతడి తర్వాత జట్టులో సీనియర్ ప్లేయర్ మహ్మద్ నబీ (174 మ్యాచుల్లో 176 వికెట్లు) ఉన్నాడు. ఇక వరల్డ్?వైడ్?గా వన్డేల్లో అత్యంత వేగంగా ఈ మైలురాయి అందుకున్న రెండో బౌలర్?గా రషీద్ ఘనత సాధించాడు. ఈ క్రమంలోనే దిగ్గజాలు షేన్ వార్న్, ఆదిల్ రషీద్, అనిల్ కుంబ్లే రికార్డును రషీద్ బద్దలు కొట్టాడు.అలాగే వైట్ బాల్ క్రికెట్‌లో అంటే వన్డేలు, టీ20ల్లో 200o వికెట్లు, 150o వికెట్లు పడగొట్టిన ఏకైక బౌలర్?గా రషీద్ ఖాన్ అరుదైన ఘనత సాధించాడు. అంతర్జాతీయంగానే కాకుండా ఇటు ఐపీఎల్‌లోనూ రషీద్ ఖాన్ 150o వికెట్లు పడగొట్టడం విశేషం. అంతర్జాతీయ టీ20ల్లో 179 వికెట్లు, ఐపీఎల్‌లో 158 వికెట్లు తీశాడు.కాగా, ఈ మ్యాచ్‌లో, టాస్ నెగ్గి ముందుగా బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ 48.5 ఓవర్లలో అన్ని వికెట్లు కోల్పోయి 221 పరుగులు చేసింది. నాలుగు, ఐదు స్థానాల్లో బ్యాటింగ్ చేసిన తౌహిద్ హృదయ్ (56 పరుగులు), కెప్టెన్ మెహిదీ హసన్ (60 పరుగులు) అర్ధ సెంచరీలు సాధించి జట్టుకు గౌరవప్రదమైన స్కోర్ అందించారు. అఫ్గానిస్థాన్ బౌలర్లలో అజ్మతుల్లా ఒమర్జాయ్, రషీద్ ఖాన్ చెరో 3 వికెట్లు పడగొట్టగా, గజన్‌ఫర్ 2, కరోటే 1 వికెట్ తీసుకున్నారు. 222 పరుగుల లక్ష్యాన్ని అఫ్గాన్ 47.1 ఓవర్లలోనే ఐదు వికెట్లు కోల్పోయి ఛేదించింది. రహ్మనుల్లా గుర్బాజ్ (50 పరుగులు), రహ్మత్ షా (50 పరుగులు) అర్ధ సెంచరీలు సాధించారు. ఆరో స్థానంలో బ్యాటింగ్ చేసిన అజ్మతుల్లా ఒమర్జాయ్ 40 పరుగులు అందించి జట్టును విజయ అంచులకు చేర్చాడు.

## చరిత్ర సృష్టించిన స్మృతి మంధాన

ఫుల్ ఫామ్‌లో ఉన్న భారత మహిళల జట్టు ఓపెనర్ స్మృతి మంధాన రికార్డులతో దూసుకెళ్తోంది. ఇప్పటికే ఏడాదిలో నాలుగు శతకాలతో రికార్డు నెలకొల్పిన ఈ క్రికెట్ క్వీన్.. మరో రికార్డును తన అకౌంట్‌లో వేసుకుంది. ఒకే ఏడాది వన్డేల్లో అత్యధిక పరుగులతో రికార్డు నెలకొల్పింది. సొంత దేశంలో జరుగుతున్న మహిళల వన్డే వరల్డ్ కప్ రెండు మ్యాచుల్లో స్మృతి మంధాన విఫలమైంది. దక్షిణాఫ్రికాతో మ్యాచ్‌లో 12 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద ఈ ఘనత సాధించింది. ఈ క్రమంలో స్మృతి మంధాన ఆస్ట్రేలియా దిగ్గజ ప్లేయర్ బెలిండా క్లార్క్ రికార్డును బద్దలు కొట్టింది. 1997లో బెలిండా మహిళల అంతర్జాతీయ క్రికెట్‌లో తొలి డబుల్ సెంచరీ సాధించింది. ఆ ఏడాది మొత్తంగా బెలిండా 16 మ్యాచ్‌లు ఆడింది. 14 ఇన్నింగ్స్‌ల్లో 80.83 సగటు 98.11 స్ట్రైక్‌రేటుతో 970 పరుగులు సాధించింది. ఇందులో మూడు శతకాలు, నాలుగు అర్ధశతకాలు ఉన్నాయి. అత్యధిక స్కోరు 229 నాటౌట్.స్మృతి మంధాన.. ఈ ఏడాది ఇప్పటి వరకు దక్షిణాఫ్రికాతో మ్యాచ్ కలుపుకుని 17 ఇన్నింగ్స్‌ల్లో 59.93 సగటుతో 113 కంటే ఎక్కువ స్ట్రైక్‌రేటుతో 971 పరుగులు సాధించింది.



## కెప్టెన్‌గా తిలక్ వర్మకు ప్రమోషన్

ఆసియా కప్‌లో అదరగొట్టిన టీమ్‌ఇండియా యంగ్ బ్యాటర్ తిలక్ వర్మ ఇప్పుడు మరో టోర్నీకి సిద్ధం అవుతున్నాడు. అంతేకాదు ఓ జట్టుకు కెప్టెన్‌గా కూడా నియమితుడయ్యాడు. 2025- 26 సీజన్ రంజీ ట్రోఫీ టోర్నీలో 15 మందితో కూడిన హైదరాబాద్ జట్టును ప్రకటించారు. ఇందులో తిలక్ సారథిగా ఎంపికయ్యాడు. రాహుల్ సింగ్ వైస్ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. ఈ జట్టులో గత సీజన్‌లో ఆడిన సీవీ మిలింద్, రాహుల్ రాదేశ్, అభిరత్ రెడ్డి, తన్మయ్ అగర్వాల్, హిమ తేజ, అలీ కాచి డైమండ్, రోహిత్ రాయుడు, తనయ్ త్యాగరాజన్, నిశాంత్, కార్తికేయ, అనికేత్ రెడ్డి స్థానాలు కాపాడుకున్నారు. వీరంతా ఈ సీజన్‌లోనూ బరిలోకి దిగనున్నారు. ఇక నితీశ్ రెడ్డి, రక్షన్ రెడ్డి, నితేష్ కనాలా, మిఖిల్ జైస్వాల్, సాయి ప్రజ్ఞయ్ రెడ్డి స్టాండ్ బైగా ఎంపికయ్యారు. ఇదే నెలలో భారత్ క్రికెట్ జట్టు ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లనుంది. ఈ టూర్‌లో ఆతిథ్య ఆసీస్‌తో భారత్ ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్‌కు తిలక్ వర్మ ఎంపికయ్యాడు. 2026 టీ20 వరల్డ్‌కప్ నేపథ్యంలో ఆసీస్ గడ్డపై ఈ సిరీస్ యువ భారత్?కు అత్యంత కీలకం. అక్టోబర్ 29న తొలి టీ20 జరగనుంది. అయితే టీ20 సిరీస్? కోసం తిలక్ ఆసీస్? బయల్దేరాల్సి ఉంటుంది. నవంబర్ 08 దాకా మ్యాచ్?లు ఉడడంతో అక్కడే ఉంటాడు. ఈ క్రమంలోనే తిలక్ రంజీలో రెండో మ్యాచ్? సహా పలు గేమ్‌లకు దూరం అవుతాడు. అక్టోబర్ 25నే అతడు ఆస్ట్రేలియా వెళ్తాడు. గత సీజన్‌లో హైదరాబాద్ జట్టు ఎలైట్ గ్రూప్- బిలో ఆడింది. ఇందులో 7 మ్యాచ్‌ల్లో రెండే విజయాలు సాధించింది. మూడింట్లో ఓడింది. మరో రెండు మ్యాచ్‌లు డ్రా చేసుకుంది. దీంతో లీగ్ దశలోనే టోర్నీ నుంచి నిష్క్రమించింది.

# కోహ్లీ, రోహిత్‌శర్మకు సరైన గౌరవం ఇవ్వండి

## టీమిండియా మేనేజ్‌మెంట్‌కు అశ్విన్ సలహా



ఆస్ట్రేలియా పర్యటనకు ముందు టీమిండియా మేనేజ్‌మెంట్‌కు మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ కీలక సలహా ఇచ్చాడు. కెరీర్ చివరి దశలో ఉన్న విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మకు సరైన గౌరవం ఇవ్వాలని సూచించాడు. టెస్ట్, టీ20 ఫార్మాట్‌కు వీడ్కోలు పలికిన కోహ్లీ, రోహిత్.. వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతున్నారు.ఈ ఇద్దరూ వన్డే ప్రపంచకప్ 2027 ఆడే లక్ష్యంతో ఉన్నారు. ఆస్ట్రేలియా పర్యటనలోని మూడు వన్డేల సిరీస్‌కు ఈ ఇద్దరూ సీనియర్ ఆటగాళ్లు ఎంపికయ్యారు. అయితే ఈ ఇద్దరూ వన్డే ప్రపంచకప్ వరకు జట్టులో కొనసాగలేరనే సందేహంలో టీమిండియా మేనేజ్‌మెంట్ ఉంది. దాంతో వన్డే కెప్టెన్సీ బాధ్యతల నుంచి రోహిత్ శర్మను తప్పించింది. తద్వారా మెరుగైన ప్రదర్శన చేస్తేనే జట్టులో కొనసాగుతారనే హెచ్చరికను జారీ చేసింది. తాజాగా తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన అశ్విన్.. కోహ్లీ, రోహిత్‌తోనైనా సరిగ్గా వ్యవహరించాలని సూచించాడు. హర్షిత్ రాణా ఎంపికపై కూడా ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'నాణానికి ఒకవైపు సెలెక్షన్ కమిటీ.. మరోవైపు కోహ్లీ, రోహిత్ ఉన్నారు. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వన్డే కెప్టెన్సీ బాధ్యతల నుంచి రోహిత్‌ను తప్పించినట్లు అర్థమవుతుంది. అయితే ఈ ఇద్దరూ ఆటగాళ్లు కెరీర్ చివరి దశలో ఉన్నారు. ఈ సందర్భంగా నేను చెప్పేది ఒక్కటే. కనీసం ఈ ఇద్దరి విషయంలోనైనా మెరుగైన రీతిలో వ్యవహరించాలి. అభిమానులు కోరుకునేది కూడా ఇదే. మేనేజ్‌మెంట్ మాత్రం వారు త్వరగా వీడ్కోలు చెప్పాలని కోరుకుంటుంది. ఎందుకంటే కొత్త కుర్రాళ్లకు అవకాశం ఇవ్వాలనేది వారి ఉద్దేశం. ఇలాంటప్పుడే సీనియర్లతో సరైన కమ్యూనికేషన్ ఉండాలి. మీరు భారత్ ఏ తరఫున ఆడితేనే వరల్డ్ కప్ జట్టులో చోటు ఇస్తామని సమాచారం ఇవ్వండి. దేశవాళీలోనూ ఆడాలని చెప్పండి.హర్షిత్ రాణా గురించి సోషల్ మీడియాలో బాగానే చర్చే జరుగుతోంది. అతని ఎంపిక గురించి అనేక విమర్శలు వినిపిస్తున్నాయి. అయితే అతన్ని ఎవరూ ట్రోల్ చేయవద్దు. ఆస్ట్రేలియా గడ్డపై బ్యాటింగ్ సామర్థ్యం కలిగిన బౌలర్ కావాలి. హర్షిత్ రాణా బ్యాటింగ్ చేస్తాడా? అని ప్రశ్నించవచ్చు. కానీ అతను బ్యాటింగ్ చేయగలడు. 8వ స్థానంలో పరుగులు చేసే సత్తా అతనికి ఉంది. టీమ్‌మేనేజ్‌మెంట్ కూడా అదే నమ్మకంతో ఉంది. అతని బౌలింగ్‌పై సందేహాలు వ్యక్తం చేయడం సరికాదు. అతను జట్టులో అర్హుడా? కాదా? అనేది మరో విషయం. రాణించగలడా? లేదా? అనేది కూడా ఇప్పుడేం చెప్పలేం. కాబట్టి అతనిపై బ్యాడ్ కామెంట్స్ చేయకూడదు.'అని అశ్విన్ చెప్పుకొచ్చాడు. ఈ వ్యాఖ్యలతో టీమ్‌మేనేజ్‌మెంట్ తనతో సరిగ్గా వ్యవహరించలేదనే విషయాన్ని అశ్విన్ పరోక్షంగా వెల్లడించాడు. ఆస్ట్రేలియా పర్యటన మధ్యలోనే అశ్విన్ రిటైర్మెంట్ ప్రకటించి అందర్నీ ఆశ్చర్యపరిచిన విషయం తెలిసిందే. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ తీరుకు విసుగు చెందే అశ్విన్ వీడ్కోలు పలికాడనే అభిప్రాయం అప్పట్లో వ్యక్తమైంది. తాజాగా అశ్విన్ చేసిన వ్యాఖ్యలు ఆ వాదనకు బలం చేకూరుస్తోంది.

# రింకూ సింగ్‌కు బెదిరిపులు..


## రూ.5 కోట్లు డిమాండ్

టీమ్ ఇండియా స్టార్ ఆటగాడు రింకూ సింగ్‌కు అండర్ వరల్డ్ నుంచి బెదిరింపులు వచ్చినట్లు వార్తలు వచ్చాయి. ముంబై క్రైమ్ బ్రాంచ్ ఈ విషయాన్ని వెల్లడించింది. దివంగత ఎన్సీపీ నేత, మాజీ మంత్రి బాబా సిద్ధిఖీ కుమారుడు జీషన్ సిద్ధిఖీని బెదిరించిన కేసులో అరెస్టు అయిన నిందితుడు మహ్మద్ దిల్‌షాద్ నౌషాద్ భారత క్రికెటర్ రింకూ సింగ్‌ను కూడా రూ.10 కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. సోర్సెస్ ప్రకారం, విచారణలో నిందితుడు రింకూ సింగ్ ఈవెంట్ మేనేజర్‌కు కూడా బెదిరింపు ఇమెయిల్ పంపినట్లు తెలిసింది. రెండు కేసుల్లోనూ నిందితుడు తనను తాను డీ-కంపెనీ సభ్యుడిగా చెప్పుకుంటూ డబ్బులు ఇవ్వకపోతే చంపేస్తానని బెదిరించాడు. ముంబై పోలీసులు ఈ కేసులో మొదటిసారిగా విపరీత చర్యగా భావించి బీహార్‌లోని దర్భంగాకు చెందిన 33 ఏళ్ల మహ్మద్ దిల్‌షాద్ నౌషాద్‌ను ట్రినిడాడ్ అండ్ టొబాగో నుంచి ఎక్స్‌ట్రాడిట్ చేశారు. నిందితుడు ఎన్సీపీ ఎమ్మెల్యే జీషన్ సిద్ధిఖీకి డీ-కంపెనీ పేరుతో బెదిరింపు ఇమెయిల్స్ పంపి రూ.10 కోట్లు డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.దిల్‌షాద్, వాస్తవానికి బీహార్‌లోని దర్భంగాకు చెందినవాడు, ఇంటర్‌పోల్ ద్వారా జారీ చేసిన లుక్ అవుట్ సర్క్యులర్ ఆధారంగా ముంబైలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో అరెస్టు అయ్యాడు. ఏప్రిల్ 2025లో జీషన్ సిద్ధిఖీ తనకు ఇమెయిల్ ద్వారా చంపేస్తామని బెదిరింపులు వచ్చాయని ఫిర్యాదు చేశారు. ఈ మెయిల్‌లో డబ్బులు ఇవ్వకపోతే తన తండ్రి బాబా సిద్ధిఖీకి జరిగినట్టే జరుగుతుందని రాసి ఉంది. ఈ బెదిరింపు ఇమెయిల్స్ ఏప్రిల్ 19 నుంచి 21, 2025 మధ్య పంపారు. ఈ ఇమెయిల్స్‌లో బెదిరింపులకు పాల్పడిన వ్యక్తి డీ-కంపెనీ పేరును ఉపయోగించడమే కాకుండా, పోలీసుల దర్యాప్తును తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నించాడు. బాబా సిద్ధిఖీ హత్యతో లారెన్స్ బిష్ణోయ్‌కి ఎలాంటి సంబంధం లేదని కూడా అతను తన మెయిల్‌లో రాశాడు, దీనివల్ల దర్యాప్తు సంస్థలు కావాలనే దర్యాప్తును తప్పుదారి పట్టించడానికి ప్రయత్నిస్తున్నారని అనుమానించాయి. బాంద్రా పోలీసులు ఈ కేసులో గుర్తు తెలియని ఇమెయిల్ పంపిన వ్యక్తిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అనంతరం క్రైమ్ బ్రాంచ్ యాంటీ ఎక్స్‌టార్షన్ సెల్ సైబర్ సెల్, గూగుల్ అధికారుల సహాయంతో దర్యాప్తు ప్రారంభించింది. బెదిరింపు ఇమెయిల్స్ చిరునామా ట్రినిడాడ్ అండ్ టొబాగోకు చెందినదని దర్యాప్తులో తేలింది. సాంకేతిక విచారణ, నిఘా ద్వారా నిందితుడు మహ్మద్ దిల్‌షాద్‌గా గుర్తించారు. పోలీసులు ఇంటర్‌పోల్ ద్వారా ఆ దేశానికి అనధికారిక అభ్యర్థన పంపి అతనిని అరెస్టు చేయాలని కోరారు. విదేశాంగ మంత్రిత్వ శాఖ సహాయంతో ముంబై పోలీసులు నిందితుడిని భారతదేశానికి తీసుకురావడంలో విజయం సాధించారు. ముంబైకి చేరుకున్న వెంటనే దిల్‌షాద్ నౌషాద్‌ను ఛత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినల్‌లో అరెస్టు చేశారు. నిందితుడు సైబర్ టెక్నాలజీలో నిపుణుడని, విదేశాల నుంచి బెదిరింపు ఇమెయిల్స్ పంపి భారతదేశ చట్టాన్ని సవాలు చేశాడని పోలీసు అధికారులు తెలిపారు. ఇప్పుడు పోలీసులు అతని వెనుక ఏదైనా వ్యవస్థీకృత నెట్‌వర్క్ లేదా ముఠా పనిచేస్తుందా, ఇది దేశంలోని ప్రముఖులను లక్ష్యంగా చేసుకుంటోందా అని దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడికి ఏ ముఠాతోనూ సంబంధం లేదని, ఇలాంటి ఇమెయిల్స్ పంపి అవకాశాన్ని ఉపయోగించుకోవడానికి ప్రయత్నిస్తున్నాడని పోలీసులు తెలిపారు. ఈ కేసులో నిందితుడు నేరుగా రింకూ సింగ్‌ను సంప్రదించలేదు, కానీ అతని ఈవెంట్ మేనేజర్‌కు ఇమెయిల్ పంపి బెదిరించి రూ.10 కోట్లు డిమాండ్ చేశాడు. ఇప్పటి వరకు అందుతున్న సమాచారం ప్రకారం, నవీద్ అంతర్జాతీయ క్రికెటర్ రింకూ సింగ్‌ను మొదటిసారిగా ఫిబ్రవరి 5, 2025 ఉదయం 7:57 గంటలకు పంపిన సందేశం ద్వారా రూ.5 కోట్లు డిమాండ్ చేశాడు. "మీరు బాగున్నారని ఆశిస్తున్నాను. నేను మీ పెద్ద అభిమానిని, మీరు %ఖఖ=% జట్టు కోసం ఆడుతున్నందుకు నేను చాలా సంతోషిస్తున్నాను. రింకూ సర్, మీరు మీ అవిశ్రాంత ప్రయత్నాలను కొనసాగిస్తారని నేను ఆశిస్తున్నాను. ఒక రోజు మీరు మీ కెరీర్ ఉన్నత స్థాయికి చేరుకుంటారు. సర్, నాకు ఒక రిక్వెస్ట్ ఉంది, మీరు నాకు ఆర్థికంగా సహాయం చేయగలిగితే, అల్లా మీకు మరింత ఆశీర్వాదం ఇస్తాడు, ఇన్షా అల్లాహ్." అని రాసాడు. సమాధానం రాకపోవడంతో నవీద్ ఏప్రిల్ 9, 2025 రాత్రి 11:56 గంటలకు మరో మెయిల్ పంపాడు"నాకు రూ. 5 కోట్లు కావాలి. నేను



సమయం, స్థలాన్ని చెబుతాను. దయచేసి మీ కన్ఫర్మేషన్ చెప్పండి."అయినా సమాధానం రాకపోవడంతో నవీద్ ఏప్రిల్ 20, 2025 ఉదయం 7:41 గంటలకు ఆంగ్లంలో మూడో మెయిల్ పంపాడు,





# త్రివిక్రమ్-వెంకీ కాంబో

## హర్షవర్ధన్ రామేశ్వర్ మ్యూజిక్

నువ్వు నాకు నచ్చావ్ సినిమా తర్వాత వెంకటేశ్ , త్రివిక్రమ్ శ్రీనివాస్ క్రేజీ కాంబోలో ఫుల్ లెంగ్త్ సినిమా రాబోతుందని తెలిసిందే. ఇటీవలే గ్రాండ్‌గా లాంచ్ అయిన ఈ మూవీ త్వరలోనె సెట్స్‌పైకి వెళ్లనుంది. అయితే కొన్నాళ్లుగా సినిమాకు మ్యూజిక్ డైరెక్టర్లుగా రాక్ స్టార్ దేవీ శ్రీ ప్రసాద్, ఎస్ థమన్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. కానీ త్రివిక్రమ్ మాత్రం ఈ సారి రెగ్యులర్ మ్యూజిక్ కంపోజర్లు కాకుండా కాస్త రూటు మార్చబోతున్నాడట. ఈ చిత్రం కోసం మ్యూజిక్ లవర్స్‌కు మరింత నయా ఫీల్ అందించేందుకు యానిమల్ కంపోజర్‌ను తెరపైకి తీసుకువచ్చేందుకు ప్లాన్ చేస్తున్నాడని వార్తలు వస్తున్నాయి. తాజా టాక్ ప్రకారం ఈ చిత్రానికి హర్షవర్ధన్ రామేశ్వర్ పేరును పరిగణనలోకి తీసుకుంటున్నాడని ఫిలింనగర్ సర్కిల్ ఇన్‌సైడ్ టాక్. పాన్ ఇండియా మూవీ లవర్స్‌ను ఎంటర్‌టైన్ చేసేలా ఆల్బమ్‌ను ఎ÷-లాన్ చేస్తున్నట్టు తాజా వార్తలు హింట్ ఇచ్చేస్తున్నాయి. మరి వెంకీ కోసం హర్షవర్ధన్ రామేశ్వర్ ఎలాంటి బీజీఎం, మ్యూజిక్ ఆల్బమ్ రెడీ చేశాడనేది చూడాలి. ఈ ప్రాజెక్ట్‌లో రుక్మిణి వసంత్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో మెరువబోతుండగా..మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. త్రివిక్రమ్ మరోవైపు అల్లు అర్జున్‌తో మైథలాజికల్ ఫిల్మ్‌ను ప్రకటించిన విషయం తెలిసిందే. అల్లు అర్జున్ స్టార్ డైరెక్టర్ అట్లీ కాంబోలో వచ్చే సినిమా పూర్తయిన తర్వాత త్రివిక్రమ్ సినిమా సెట్స్‌పైకి వెళ్లనుందట.



# మోహన్ లాల్ చిత్ర రికార్డులు బ్రేక్

## 300 కోట్లు వసూలు చేసిన కొత్తలోక

చిన్న చిత్రంగా విడుదలై రికార్డులు తిరగరాస్తోంది 'కొత్తలోక: చాప్టర్ 1' కేవలం మౌత్ టాక్‌తోనే బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తోంది. 300 కోట్ల క్లబ్‌లో చేరినట్లు టాక్. విడుదలైన నెల రోజులకే ఓటీటీకి వచ్చేస్తున్న తరుణంలో 'కొత్తలోక' మాత్రం ఇంకా థియేటర్‌లోనే ప్రేక్షకులను అలరిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా ఈ మూవీ రూ. 300 కోట్ల క్లబ్‌లో చేరింది. అంతేకాదు, అత్యధిక వసూళ్లు రాబట్టిన తొలి మలయాళీ చిత్రంగానూ రికార్డు సృష్టించింది. కల్యాణి ప్రియదర్శన్ కీలక పాత్రలో డొమినిక్ అరుణ్ ఈ చిత్రాన్ని రూపొందించారు. కేవలం రూ. 30 కోట్ల బ్జడెట్‌తో రూపొందిన ఈ మూవీ విడుదలైన 40 రోజుల్లో రూ. 300 కోట్లు వసూలుచేసినట్లు ట్రేడ్ వర్గాలు అంచనా వేశాయి. మోహన్‌లాల్ కథానాయకుడిగా పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వంలో ఈ ఏడాది వచ్చిన 'ఎల్2: ఎంపురాన్' ఇప్పటివరకూ మలయాళంలో అత్యధిక వసూళ్లు (రూ. 265.5 కోట్లు) రాబట్టిన చిత్రంగా ఉండేది. ఆ రికార్డును 'కొత్తలోక' బద్దలు కొట్టింది. వీటి తర్వాత 'తుడురమ్' రూ. 242 కోట్లతో మూడో స్థానంలో ఉంది. డొమినిక్ అరుణ్ కథను నమ్మి నటుడు దుల్కర్ సల్మాన్ పెద్ద సాహసం చేశాడు. 'కొత్తలోక' నటీనటులు, సాంకేతిక వర్గంపై రూ. 30 కోట్లు ఖర్చు చేయడం చూస్తే, దుల్కర్ ఆ కథను ఎంతగా నమ్మాడో అర్థమవుతుంది. ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా చిత్రబృందం కష్టపడింది. ఇప్పటివరకూ కల్యాణి ప్రియదర్శన్ నటించిన సినిమాలకు పూర్తి భిన్నంగా కథ, కథనాలు వైవిధ్యంగా ఉండటంతో కేవలం మౌత్ టాక్‌తోనే దూసుకుపోయింది. ఇప్పుడు ఏకంగా మలయాళ సినీ చరిత్రలోనే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా నిలిచింది. ఇక ఈ చిత్రం ఓటీటీలో ఎప్పుడొస్తుందా? అని సినీ ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. దీపావళి కానుకగా అక్టోబరు 20వ తేదీ నుంచి జియో హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్‌కు తీసుకొచ్చే అవకాశాలున్నాయి. దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. మరోవైపు 'లోక' యూనివర్స్ కొనసాగుతుందని ఇప్పటికే చిత్రబృందం ప్రకటించింది. ఇందులోభాగంగా 'లోక: చాప్టర్2'ను నిర్మాత దుల్కర్ సల్మాన్ ఇటీవల ప్రకటించారు. ఇందులో టొవినో థామస్ కీలక పాత్ర పోషిస్తున్నాడు.



# బ్లాక్ గౌన్‌లో శోభితా ధూళిపాల క్లాసీ చార్మ్

సినీ ఇండస్ట్రీలో ఫ్యాషన్ కి కొత్త అర్థం చెప్పే హీరోయిన్స్ లలో శోభితా ధూళిపాల పేరు తప్పనిసరిగా ఉంటుంది. ఇటీవల ఆమె షేర్ చేసిన బ్లాక్ డ్రెస్ ఫోటోలు ఆ గ్లామర్ కు మరో అర్థం చెప్పాయి. జారా బ్రాండ్‌కి సంబంధించిన ఈ ఫోటోషూట్‌లో ఆమె లుక్ సింపుల్ అయినా స్టైలిష్‌గా ఉంది. మినిమల్ మేకప్, స్పెషల్ హీల్స్, గోల్డ్ క్లచ్‌తో ఆమె లుక్ స్టన్నింగ్ అనేలా ఉంది.శోభితా కెరీర్‌ని చూస్తే, మోడలింగ్‌తో ప్రారంభించి తర్వాత సినిమాల వైపు అడుగుపెట్టింది. 2016లో 'రామన్ రాఘవ్ 2.0'తో బాలీవుడ్‌లో అడుగుపెట్టిన ఆమె, ఆ తర్వాత 'గుడ్‌చారి'తో తెలుగు ప్రేక్షకుల మనసుల్లో స్థానం సంపాదించింది. నటనలోనూ, ఫ్యాషన్‌లోనూ తాను వేరే స్థాయిలో ఉన్నానని నిరూపించుకుంది. 'మేడ్ ఇన్ హెవెన్' వెబ్ సిరీస్ ద్వారా ఆమె గ్లోబల్ లెవెల్‌లో గుర్తింపు పొందింది. ఆ సిరీస్‌లో ఆమె పాత్రలో ఉన్న స్ట్రాంగ్, ఎమోషనల్ వైబ్స్ ప్రేక్షకులను బాగా కనెక్ట్ చేశాయి. ఆ తర్వాత హాలీవుడ్ ప్రాజెక్ట్ 'పొన్నియిన్ సెల్వన్'లో కూడా ఆమె నటనకు మంచి ప్రశంసలు అందాయి. ఈ ప్రయాణం ఆమె వెర్సటిలిటీకి నిదర్శనం. తాజాగా ఆమె సురేష్ ప్రొడక్షన్స్ బ్యానర్‌లో తెరకెక్కుతున్న "చీకట్లో" వెబ్ మూవీతో మళ్లీ తెలుగులోకి వస్తోంది. ఇది అమెజాన్ ప్రైమ్ వీడియోలో విడుదల కానుందని సమాచారం. ఈ ప్రాజెక్ట్ గురించి ఇప్పటికే మంచి బజ్ క్రియేట్ అయ్యింది. శోభితా యొక్క పాత్ర ఈసారి కూడా కొత్త షేడ్స్‌లో కనిపించనుందని టాక్. మొత్తం మీద శోభితా ధూళిపాల ప్రతి సారి తన ఫోటోషూట్స్, సినిమా ఎంపికలతో ఫ్యాన్స్‌కి కొత్త ఫీలింగ్ ఇస్తోంది. ఇక రానున్న రోజుల్లో ఆమె సినిమాలు ఎలాంటి క్రేజ్ ను అందుకుంటాయో చూడాలి.



# జోరు పెంచిన సమంత.. సినిమాలే కాదు, అలా కూడా!

టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న సమంత, హీరోయిన్ గా నటించడమే కాకుండా లేడీ ఓరియెంటెడ్ సినిమాలతో కూడా అందరినీ ఆకట్టుకుంటున్నారు. తెలుగు, తమిళ, హిందీ భాషల్లో సినిమాలు, వెబ్‌సిరీస్‌లు చేస్తూ ఆడియన్స్ ను అలరిస్తున్న సమంత, పర్సనల్ రీజన్స్ వల్ల గత కొంతకాలంగా సైలెంట్ అయిన విషయం తెలిసిందే. ఇప్పుడు మళ్లీ ఇండస్ట్రీలో కంబ్యాక్ ఇవ్వాలని వరుస సినిమాలకు, వెబ్‌సిరీస్‌లకు సైన్ చేస్తున్నారు సమంత. అయితే సమంత కేవలం నటిగానే కాకుండా ఎంట్రప్రెన్యూర్ గా కూడా రాణిస్తున్నారు. ఆల్రెడీ సాకి, ఓ పెర్ఫ్యూమ్ లైన్ మరియు ఏకాం లాంటి స్కూల్ బ్రాండ్స్ కు ఓనర్ అయిన సమంత ఇప్పుడు తాజాగా బ్రాండ్ అంబాసిడర్ గా బాధ్యతలు చేపట్టారు. ప్రముఖ ఆభరణాల సంస్థ జోయాలుక్కాస్ తాజాగా తమ ప్రచారకర్తగా సమంతను నియమించింది. ఇంటర్నేషనల్ మార్కెట్ లో తమ డిజైన్లు, ఆభరణాల నైపుణ్యాన్ని సమంత తనదైన శైలిలో పరిచయం చేస్తారని సంస్థ చైర్మన్ జాయ్ ఆలుక్కాస్ అన్నారు. నేటి మహిళల ఆత్మవిశ్వాసం, శైలి, ప్రత్యేక గుర్తింపును సమంత ప్రతిబింబించనున్నారని, ఆమె జోయాలుక్కాస్ ఫ్యామిలీలో భాగమవడం చాలా సంతోషంగా ఉందని ఆయన చెప్పారు. కాగా జోయాలుక్కాస్ కు బ్రాండ్ అంబాసిడర్ గా ఉన్న సమంత, ఆభరణాలు ఎప్పుడూ వ్యక్తిగత శైలిని తెలియచేసే మార్గంగా తాను భావిస్తానని, ప్రతీ జ్యుయలరీ వెనుక ఎన్నో ఎమోషన్స్, సెలబ్రేషన్స్ తో లాంటివి జోయాలుక్కాస్ లో ఉన్నాయని, అందానికి ప్రాధాన్యతనిచ్చే ప్రతీ మహిళను ఆత్మవిశ్వాసంతో ప్రకాశించేలా ప్రోత్సహించే బ్రాండ్ తో కలిసి వర్క్ చేయడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు.





# బద్రీనాథ్‌తో 40 కోట్లు బొక్క: అల్లు అరవింద్

అల్లు అర్జున్ ఇప్పుడు ఐకాన్ స్టార్ గా ఇండియా రేంజ్ లో దూసుకుపోతున్నాడు. పుష్ప సినిమా తర్వాత ఆయనకు పాన్ ఇండియా మార్కెట్ బాగా పెరిగింది. వందల కోట్ల బిజినెస్ చేస్తోంది ఆయన సినిమా. అయితే ఈ స్థాయిలో బన్నీ సినిమాలు చేస్తుంటే.. ఆయన వల్ల అల్లు అరవింద్ 40 కోట్లు నష్టపోయాడు. బద్రీనాథ్ మూవీ విషయాన్ని అల్లు అరవింద్ స్వయంగా ఓ ఇంటర్వ్యూలో తెలిపాడు. అల్లు అర్జున్ హీరోగా వివి వినాయక్ డైరెక్షన్లో వచ్చిన భారీ బ్జడెట్ మూవీ బద్రీనాథ్. అయితే ఈ సినిమాను ముందు అల్లు అరవింద్ రిజెక్ట్ చేశాడంట. కానీ అల్లు అర్జున్ ఇందులోని యాక్షన్ సీన్స్ కోసం పట్టుబట్టి మరి చేశాడు. ఈ సినిమా రిజల్ట్ ఎందుకో తేడా కొడుతుందని ముందు నుంచి అరవింద్ చెబుతూనే ఉన్నాడంట. సినిమాకు బ్జడెట్ అనుకున్న దానికంటే రెండింతలు ఎక్కువైంది. అప్పుడున్న బన్నీ మార్కెట్ కుమించి బ్జడెట్ అయింది. రిలీజ్ కి ముందు కూడా అరవింద్ కు ఈ సినిమా గురించి తేడాగానే ఉందని అనిపించింది. అనుకున్నట్టు గానే సినిమా డిజాస్టర్ అయింది. బ్జడెట్ భారీగా ఉండడంతో నష్టాలు ఎక్కువగానే వచ్చాయి. ఆ సినిమాకు ఎంత లేదన్న 40 కోట్ల వరకు నష్టాలు వచ్చాయని అల్లు అరవింద్ స్వయంగా తెలిపాడు. ఆ దెబ్బతోనే చాలా రోజులు పెద్ద సినిమాలు నిర్మించలేదని స్పష్టం చేశాడు. తిరిగి కోలుకోవడానికి కొంచెం టైం పట్టిందని.. కెరీర్ లో ఇలాంటి అనుభవాలు కూడా మంచివే అంటూ తెలిపాడు అరవింద్.

Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** RNI NO : **TGTEL/25/A1737** Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం
9 అక్టోబర్ 2025


# మానసిక ఆరోగ్యం సమాజ శ్రేయస్సుకు పునాది

- ఆపోలో వర్శిటీ వీసీ డా. హెచ్. వినోద్ భట్
- ఎఐఎంఎస్ఆర్‌లో ఘనంగా మానసిర ఆరోగ్య వారోత్సవ వేడుకలు



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) చిత్తూరు, అక్టోబర్ 9:** ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (ఎఐఎంఎస్ఆర్)లో సైకియాట్రి విభాగం ఆధ్వర్యంలో ఐదు రోజులపాటు నిర్వహించిన అవగాహన కార్యక్రమాలు గురువారం ఘనంగా ముగిశాయి. "కాటాస్ట్రోఫీలు, అత్యవసర పరిస్థితుల్లో మానసిక ఆరోగ్య సేవల ప్రాముఖ్యత" అనే థీమ్‌తో జరిగిన ఈ కార్యక్రమాలకు ది అపోలో యూనివర్శిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ హెచ్. వినోద్ భట్, ఎఐఎంఎస్ఆర్ డీన్ డాక్టర్ ఆల్ఫ్రెడ్ జె. ఆగస్టైన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వైస్‌చాన్సలర్ డాక్టర్ హెచ్. వినోద్ భట్ మాట్లాడుతూ, "మానసిక అనారోగ్యం అనేది ఎంతో క్లిష్టమైనది. బాధితుల దగ్గర వారు కూడా దాన్ని గుర్తించడంలో విఫలమవుతుంటారు. మానసిక ఆరోగ్యం ఒక వ్యక్తి సమస్య మాత్రమే కాదు, అది కుటుంబం మొత్తాన్ని ప్రభావితం చేస్తుంది. ప్రతి ఒక్కరూ శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక స్థైర్యాన్ని కాపాడుకోవాలి. వైద్య రంగంలో, ముఖ్యంగా అత్యవసర పరిస్థితుల్లో మానసిక ఆరోగ్య సేవలు అందించగల నిపుణులను సిద్ధం చేయడం సమాజానికి అత్యవసరం" అని అన్నారు. ఈ సందర్భంగా పోస్టర్ ప్రదర్శనలు, వ్యాసరచన, నినాద రచన, డిబేట్, స్కిట్ ప్రదర్శనలు వంటి పోటీలు నిర్వహించారు. విద్యార్థులు తమ సృజనాత్మకతను ప్రతిభను ప్రదర్శించారు. విజేతలకు ముఖ్య అతిథులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రంలో అసోసియేట్ డీన్ డాక్టర్ రమ్యా రామకృష్ణన్, సైకియాట్రి విభాగం ప్రొఫెసర్ డాక్టర్ దినేష్. పి, సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ భాస్కర్ నాయుడు, అధ్యాపకులు, స్కూల్ ఆఫ్ హెల్త్ సైన్సెస్, మెడికల్, పారా మెడికల్ అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బహుజనుల రాజ్యాధికార దిక్సూచి మాన్యశ్రీ కాన్షీరామ్



- జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** బీఎస్పీ పార్టీ వ్యవస్థాపకులు మాన్యశ్రీ కాన్సీరామ్ 19 వర్ధంతిని పురస్కరించుకొని నేడు పీలేరు పట్టణంలో స్థానిక భారతీ-య అంబేద్కర్ సేన కార్యాలయం నందు బాస్ నాయకులు గుండ్లూరు రవీంద్ర ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అన్నమయ్య జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు కాన్సీరామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి పాలకుంట శ్రీనివాసులు మాట్లాడుతూ 1934 మార్చి 15వ తేదీన పంజాబ్ రాష్ట్రం రోపాల్ జిల్లా, కావాస్ పూర్ గ్రామంలో హరి సింగ్ , బిసన్ సింగ్ కౌర్ దంపతులకు జన్మించిన మాన్యశ్రీ కాన్సీరామ్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం పుట్టిన ఊరును కన్న తల్లిదండ్రులను వదిలి వచ్చి వివాహం చేసుకోకుండా ఉత్తరప్రదేశ్ అది పెద్ద వైశాల్యం కలిగిన రాష్ట్రాన్ని ఎంచుకొని బహుజనలకు రాజ్యాధికారాన్ని అందించిన మహనీయుడు కాన్సీరామ్ అని వీరు కొనియాడారు. అదేవిధంగా ఉన్నత విద్యాభ్యాసం చేసిన కాన్సీరామ్ రక్షణ శాఖలో సైంటిస్ట్ గా పనిచేస్తూ అంబేద్కర్ రాసిన కులం నిర్మూలన పుస్తకాన్ని చదివి దాని ప్రభావంతో తన ఉద్యోగానికి రాజీనామా చేసి తరతరాలుగా బహుజనలను అణిచివేస్తున్న కుల వివక్షతను ఎదిరించి బహుజన వర్గాలను రాజ్యాధికారం వైపు నడిపించి భారతదేశంలో అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ కు మొట్టమొదటి దళిత సమాజ వర్గానికి చెందిన మాయావతిని ముఖ్యమంత్రిని చేసిన మహనీయుడు బహుజనుల దిక్సూచి ,పీడిత జనులను విముక్తి కోసం బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు తన జీవితం చివరి వరకు కృషి చేసి,ఆయన వారసత్వాన్ని అందిపుచ్చుకుని తన తుది శ్వాస వరకు పోరాడిన యోధుడు మాన్యశ్రీ కాన్షీరామ్ అని ,పీడిత జనులను పాలకులుగా చూడాలనుకున్న బాబా సాహెబ్ అంబేద్కర్ గారి కలలను నిజం చేస్తూ, ఓట్లు మావి- సీట్లు మీవా అని నినదించి పీడిత కులాలకు రాజ్యాధికారాన్ని రుచి చూపించిన వ్యక్తి కాన్షీరామ్ అని ఏ సమాజం నుంచి పుట్టామో ఆ సమాజం రుణం తీర్చుకోవాలని బాబా సాహెబ్ అంబేద్కర్ గారి ఆశయాలను ఉద్యోగులకు బోధిస్తూ 'పే బ్యాక్ టు ది సొసైటీ' అనే నినాదంతో చైతన్యం నింపి భవిష్యత్తు తరాలకు మార్గ నిర్దేశం చేసిన మహనీయుడు కాన్సీరామ్ అని కావున ఇకనైనా బహుజన సిద్ధాంతాన్ని కాన్సీరామ్ మార్గాన్ని ఎంచుకొని బహుజనులు రాజ్యాధికారం వైపు ప్రయాణించాలని వీరు కోరారు. ఈ కార్యక్రమంలో బాస్ నాయకులు యర్రబల్లి మల్లికార్జున గుండ్లూరు రవీంద్ర, దపెపల్లి ఆనంద, ముల్లంగి గురవయ్య, మూడే రమేష్ నాయక్, తరిగొండ ఆనంద్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాలపట్ల రాజు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

- సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు న్యాలపట్ల రాజు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి



**నేటి సాక్షి, గన్నేరువరం,(బుర్ర అంజయ్య గౌడ్) :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కరీంనగర్ జిల్లా కౌన్సిల్ సభ్యుడు న్యాలపట్ల రాజు మాతృమూర్తి న్యాలపట్ల మల్లవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో గురువారం గన్నేరువరం మండలం గునుకుల కొండాపూర్ గ్రామంలో రాజు నివాసానికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను సిపిఐ జాతీయ నేత,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పరామర్శించారు. అనంతరం మల్లవ్వ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ గునుకుల కొండాపూర్ గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలో న్యాలపట్ల మల్లవ్వ పాత్ర ఉందని, గత 40 సంవత్సరాలుగా వారి కుటుంబమంతా సిపిఐకి అండగా ఉంటున్నారని,తాను ఉమ్మడి కరీంనగర్ జిల్లా సిపిఐ కార్యదర్శిగా,ఇందుర్తి శాసనసభ్యులుగా పని చేస్తున్న కాలంలో మల్లవ్వతో, వారి కుటుంబసభ్యులతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని,మల్లవ్వ చిన్న కుమారుడు రాజు విద్యార్థి యువజన దశ నుండే అనేక పోరాటాల్లో పాల్గొన్నాడని,ప్రస్తుతం సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులుగా కొనసాగుతున్నాడని,ప్రజల,సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహిస్తున్న క్రమంలో అనేక ఆటుపోటులను ఎదుర్కొని కేసులపాలై జైలు జీవితం గడిపాడని,నాడు జనశక్తి వారితో ప్రాణహాని ఉన్నప్పటికీ కూడా మల్లవ్వ గానీ వారి కుటుంబం ధైర్యంతో ఉన్నారని, కుమారునికి ప్రాణహాని ఉన్నప్పటికీ కూడా మల్లవ్వ ఎంతో ధైర్యంగా ఉండేదని అలాంటి మల్లవ్వ మృతి చెందడం అత్యంత బాధాకరమని వారి మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేయడంతో పాటు అండగా సిపిఐ ఉంటుందని చాడ వెంకటరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్, జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందె స్వామి, కసిరెడ్డి మణికంఠ రెడ్డి, కరీంనగర్,సిద్దిపేట జిల్లాల సిపిఐ కార్యవర్గ సభ్యులు పోతిరెడ్డి వెంకటరెడ్డి, జాగీరు సత్యనారాయణ,నాగెల్లి లక్ష్మారెడ్డి, కసిరెడ్డి సురేందర్ రెడ్డి, సిపిఐ గన్నేరువరం మండల కార్యదర్శి చొక్కల్ల శ్రీశైలం, జిల్లా కౌన్సిల్ సభ్యులు కాంతాల అంజిరెడ్డి,బూడిద సదాశివ,సీతారాంపూర్ మాజీ సర్పంచ్ గోలీ బాపు రెడ్డి,నవాబు పేట మాజీ ఉప సర్పంచ్ ఎలగందుల రాజయ్య,సిపిఐ మండల నాయకులు మల్లయ్య,శ్రీనివాస్,సిపిఐ గ్రామ సహాయ కార్యదర్శి బొమ్మకంటి అంజయ్య చారి తదితరులు పాల్గొన్నారు.

# బీసీల నోటికాడి ముద్ద లాక్కుంటున్న అగ్రకుల నాయకులు



**నేటి సాక్షి, నారాయణపేట,అక్టోబర్ 9 :** నారాయణ పేట్ జిల్లా కేంద్రం లో బీసీ జాగృతి సేన జిల్లా అధ్యక్షులు ఎడ్ల కుర్మయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్ మాట్లాడుతూ 75 సంవత్సరాలుగా బీసీ ల కు రిజర్వేషన్ లు అమలు కాకుండా అడ్డుకొని బీసీలను రాజకీయంగా అణచివేసిన అగ్రకుల నాయకులు ముఖ్యమంత్రి పదవితో పాటు ప్రభుత్వ అనుసంధాన నామినేటెడ్ పదవులలో స్థానిక సంస్థలలో కూడా లో బీసీలను అణచి వేస్తూ బీసీలను కేవలం ఓటు బ్యాంకు గానే చూశారని అన్నారు, కనీసం స్థానిక సంస్థల ఎన్నికలలో అయినా 42 శాతం రిజర్వేషన్లు అమలయితే కిందిస్థాయి పాలనలో అయినా భాగస్వామ్యం దక్కుతుందని ఆశించిన బీసీలు ఆశలపై నిప్పులు కక్కిన రెడ్డి జాగృతి నాయకులు మాధవరెడ్డి, కోర్టుకు వెళ్లి రిజర్వేషన్లను అడ్డుకోవడం వెనక బీసీ వ్యతిరేక శక్తులు పనిచేశాయని బీసీలకు రాజకీయంగా తీరని అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చట్టబద్ధతతో కూడిన రిజర్వేషన్ల అమలుకు కృషిచేయకుండా కోర్టు స్టే ఇవ్వడానికి పరోక్షంగా కారణమైందని మండి పడ్డారు. అధికార పార్టీ లో పనిచేస్తున్న బీసీ సామాజిక వర్గానికి చెందిన నాయకులు, ప్రజా ప్రతినిధులు, పార్టీకి సభ్యత్వానికి రాజీనామా చేసి బీసీ రిజర్వేషన్ల ఉద్యమానికి కదలి రావాలని కోరారు. ఈ కార్యక్రమం లో బీసీ జాగృతి సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేష్ యాదవ్, జిల్లా అధ్యక్షులు, ఎడ్ల కుర్మయ్య, రాజు, సతీష్, గోవింద్, జనార్ధన్, రాములు, ఎల్లప్ప, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భారీ ఉద్యోగ మేళ

**నేటి సాక్షి ఉప్పల్ అక్టోబర్ 9 :** ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భారీ ఉద్యోగమేల నిర్వహిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె విజయకుమార్ తెలియజేశారు. నిర్మాన్ సంస్థ ఆధ్వర్యంలో దాదాపుగా 15 నుంచి 20 కంపెనీలు కళాశాలలో జాబ్ మేళాను నిర్వహిస్తాయని ఉప్పల్ మల్కాజ్గిరి జిల్లా లో నివసిస్తున్న మరియు ఇతర ప్రాంతంలో ఉన్న నిరుద్యోగులు ఈ జాబ్ మేళాలో పాల్గొనవచ్చు అని ప్రిన్సిపాల్ తెలియజేశారు. కళాశాలలో కెరీర్ గైడెన్స్ అండ్ ప్లేస్మెంట్ సెల్ కన్వీనర్ డాక్టర్ తిరుపతయ్య మాట్లాడుతూ జాబ్ మేళా 10 అక్టోబర్ 2025 , 10 గంటలకు ప్రారంభమవుతుందని, ఇంటర్ మరియు డిగ్రీ చదివిన విద్యార్థిని, విద్యార్థులు తప్పకుండా హాజరై ఉద్యోగం పొందాలని ఈ జాబ్ మేళాకు 18 వేల నుంచి 35 వేల వరకు నెల జీతం గా కంపెనీలు ప్రకటించాయని తెలియజేశారు. సాఫ్ట్వేర్ కంపెనీలతోపాటు బ్యాంకింగ్ ఎడ్యుకేర్ సంబంధించిన కంపెనీలు వస్తున్నందున ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు, ప్రైవేట్ కళాశాల విద్యార్థులు ఉద్యోగం కోసం ఎదురుచూసే ఆశావహులు రేపు 10 గంటలకు జరిగే జాబ్ మేళాలో పాల్గొని ఉద్యోగాలు పొందాలని తెలియజేశారు ఏమైనా సందేహాలు ఉంటే కళాశాల ప్లేస్మెంట్ కన్వీనర్ డాక్టర్ తిరుపతయ్య 905982 3318 ను సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్స్ రవి ప్రసాద్ , డాక్టర్ సత్యనారాయణ డాక్టర్ రాజశ్రీ డాక్టర్ విశ్వనాథ్ కుమార్ గీత డాక్టర్ శ్రీనివాస్ రావు డాక్టర్ డాక్టర్ సాగర్ పాల్గొన్నారు.

# తపాలా కార్యాలయాన్ని సందర్శించిన....

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులు



**నేటిసాక్షి, కొత్తపల్లి :** ప్రపంచ తపాలా దినోత్సవ వేడుకల సందర్భంగా కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ- టెక్నో స్కూల్ విద్యార్థులు కొత్తపల్లిలోని తపాలా కార్యాలయాన్ని సందర్శించారు. సబ్ పోస్టుమాస్టర్ సంపత్‌కుమార్, సిబ్బందికి జ్ఞాపికలను బహూకరించి శుభాకాంక్షలు తెలిపారు. అంతకముందు పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా వీ. నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ తపాలా సేవలు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందాయని, వీటి ద్వారా ఎన్నో అవసరాలు తీరుతాయని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. పురాతన కాలం నుండి తపాల సేవలు కొనసాగుతున్నాయని, చాలామందికి అనేక లాభాలు జరుగుతున్నాయని చెప్పారు.

# ఇందిరమ్మ ఇండ్లు సకాలంలో పూర్తి చేయాలి

## నారాయణపేట జిల్లా అధికారి హరి ప్రసాద్....



**నేటి సాక్షి, నారాయణపేట, అక్టోబర్ 9 :** ఇందిరమ్మ ఇండ్లను సకాలంలో పూర్తి చేయాలని నారాయణపేట జిల్లా హౌసింగ్ బోర్డ్ అధికారి హరిప్రసాద్ కోరారు. గురువారం నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని పల్లెగడ్డ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిర్మాణంలో ఉన్న ఇండ్లను పెండింగ్లో ఉన్న ఇండ్లను ఆయన పరిశీలించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సకాలంలో ఇందిరమ్మ ఇండ్లను పూర్తి అయ్యేలా చూడాలని అధికారులను ఆయన కోరారు. ఈ తనిఖీలో పల్లెగడ్డ గ్రామపంచాయతీ కార్యదర్శి శైలజ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘరానా మోసం

## మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్.



**నేటి సాక్షి వికారాబాద్ :** బీసీ రిజర్వేషన్ల పైన రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పూటకో మాట మాట్లాడారు. అసాధ్యమని తెలిసినా మాటల గారడీ చేసారు. ఒకసారి కేంద్రం 9వ షెడ్యూల్‌లో చేర్చాలంటూ హడావుడి చేశారు. మరోసారి పార్టీపరమైన రిజర్వేషన్లు కల్పిస్తామని, ఆర్డినెన్స్ ద్వారా అమలు చేస్తున్నామని ఇలా పూటకో మాటతో ఇన్నాళ్లు కాలయాపన చేసారు. చివరకు చెల్లదని తెలిసినా కూడా ప్రజలను మోసం చేసేందుకు జీవో తెచ్చిన రేవంత్ రెడ్డి... ఆపై తన అనుచరులతో కోర్టులో కేసు వేయించారు. కోర్టు లో స్టే వచ్చేలా రహస్య మంతనాలు చేసి, డ్రామాల మీద డ్రామాలు ఆడి ఎట్టకేలకు తాను అనుకున్నట్టుగానే బీసీలను మోసం చేశారు. వాస్తవానికి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే ఉద్దేశం రేవంత్ రెడ్డి కి లేదు అందుకే ఇన్ని డ్రామాలకు పూనుకుని ప్రజలు, నాయకుల విలువైన సమయాన్ని వృధా చేశారు. రేవంత్ రెడ్డి మీ కపట నాటకాలతో ఇన్నాళ్లు బీసీ లను మోసం చేసినందుకు వారి ఆగ్రహనికి గురికాక తప్పదు.

# బ్యాంకు లావాదేవీలకు వచ్చే ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

పేట సిఐ శివశంకర్.



**నేటి సాక్షి,నారాయణపేట, అక్టోబర్ 9:** నారాయణపేట జిల్లా కేంద్రంలోని వివిధ బ్యాంకుల వద్ద నారాయణపేట సీఐ శివశంకర్ గారు, ఎస్ఐ వెంకటేశ్వర్లు లు కలిసి బ్యాంక్ ల వద్ద ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంక్ పరిసరాల్లో భద్రతా ఏర్పాట్లు పరిశీలించి, బ్యాంక్ కస్టమర్లకు పలు భద్రత పరమైన సూచనలు తెలిపారు.ఈ సందర్భంగా సీఐ శివశంకర్ గారు మాట్లాడుతూ %-% "బ్యాంక్‌లలో డబ్బు జమ, డ్రా చేసుకునే సమయంలో అపరిచితుల సహాయం తీసుకోవద్దు. మీ వ్యక్తిగత వివరాలు, ఓటీపీ ఎటిఎం పిన్ నంబర్లు ఎవరికీ చెప్పొద్దు అని అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే లోకల్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని అని సూచించారు. ఎస్ఐ వెంకటేశ్వర్లు గారు బ్యాంక్ సిబ్బందికి సీసీ కెమెరాలు సరిగా పనిచేస్తున్నాయా లేదా నిర్ధారించుకోవాలని, బ్యాంకుల వద్ద సెక్యూరిటీ భద్రతా గార్డులు అప్రమత్తంగా ఉండాలని, అందర్నీ నిశితంగా గమనిస్తూ ఉండాలని తెలిపారు. ప్రజలు సైబర్ నేరాలు, బ్యాంక్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు ఏవైనా అనుమానాస్పద సంఘటనలు గమనించిన వెంటనే డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని సీఐ గారు ప్రజలను కోరారు.

# స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించిన అధికారులు



**నేటి సాక్షి,నారాయణపేట అక్టోబర్ 9 :** జెడ్పిటిసి, ఎంపిటిసి సాధారణ ఎన్నికల పరిశీలకులు పీ. కాత్యాయని దేవి ఐఏఎస్ గురువారం నారాయణపేట జిల్లాకు విచ్చేసిన సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఛాంబర్ లో సమావేశమై స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై చర్చించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, తదితరులు పాల్గొన్నారు.

# బాత్రూంలో పడి విద్యార్థికి తీవ్ర గాయాలు



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి :** చిత్తూరు జిల్లాలోని చౌడేపల్లి మండలం దుర్గ సముద్రం పంచాయతీ బుటకపల్లిలో గురువారం ఆడుకుంటూ బాత్రూంలో పడ్డ మూడవ తరగతి విద్యార్థికి తీవ్ర గాయాలయ్యాయి. చౌడేపల్లి ఎస్ఐ నాగేశ్వరరావు కథనం మేరకు.. బుటకపల్లిలో ఓ ఆలయం సమీపన ప్రత్యేక పూజలు జరుగుతుండగా విద్యార్థి ప్రదీప్(10) ప్రాథమిక పాఠశాలలో ఆడుకుంటూ గోడ ఎక్కాడు. ప్రమాదవశాత్తు కాలుజారి బాత్రూంలో పడడంతో అప్పటికే పగిలి ఉన్న టైల్స్ కడుపులో గుచ్చుకుని పేగులు బయటకు వచ్చాయని తెలిపారు. బాధితుడిని వెంటనే మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించగా డాక్టర్లు పరీక్షించి అక్కడ నుంచి రుయాకు వెళ్లాలని రెఫర్ చేశారు. కేసు దర్యాప్తులో ఉందని ఎస్ఐ చెప్పారు

# న్యాయమూర్తి పై చెప్పు విసరడం అప్రజా స్వామీ కాదు

చౌడేపల్లి లో బస్టాండ్లో ధర్నా




**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి :** సుప్రీంకోర్టు న్యాయమూర్తి పై చెప్పు విస్తరణం అప్రయ స్వామికమని సిఐటియు కుల వివక్ష పోరాట సంగం నాయకులు డాక్టర్ చంద్ర వాసులు అన్నారు సుప్రీంకోర్టు న్యాయమూర్తి గొగోయ్ పై న్యాయవాది రవి కిషోర్ చెప్పు విసిరినందుకు సంఘాల ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ నందు ధర్నా ర్యాలీ రెవిన్యూ కార్యాలయంలో అధికారులకు వినతి పత్రాన్ని అందించారు సుప్రీంకోర్టు

# అపోలో యూనిర్శిటీలో ప్రపంచ దృష్టి దినోత్సవం




**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) చిత్తూరు, అక్టోబర్ 9:** ప్రపంచ దృష్టి దినోత్సవం సందర్భంగా ది అపోలో యూనివర్సిటీ, స్కూల్ ఆఫ్ హెల్త్ సైన్సెస్‌లోని అలైడ్ హెల్త్ సైన్సెస్ విభాగం, ఆప్టోమెట్రీ ప్రోగ్రామ్ ఆధ్వర్యంలో "బైనాక్యులర్ విజన్ %ఉ% లో విజన్" పై హ్యాండ్స్-ఆన్ వర్క్‌షాప్ గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా ది అపోలో యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డా. హెచ్. వినోద్ భట్, ఏఐఎంఎస్ఆర్ డీన్ డా. అల్ఫ్రెడ్ జె. అగస్టిన్, హెల్త్ సైన్సెస్ స్కూల్ డీన్ ప్రొ. కె. భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా వీసీ డా. హెచ్. వినోద్ భట్ మాట్లాడుతూ**

'ప్రపంచ దృష్టి దినోత్సవం మనందరికీ కంటి ఆరోగ్య ప్రాముఖ్యతను గుర్తు చేసే రోజు. చూపు అనేది మనిషికి లభించిన అత్యంత విలువైన వరం. గతంలో ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు కంటి వైద్యం, కంటి పరీక్షలపై ప్రత్యేక దృష్టి పెట్టేవి. అప్పట్లో క్యాటరాక్ట్ బ్లైండ్‌నెస్ భారతదేశంలో ప్రధాన సవాలుగా నిలిచింది. ఇప్పుడు పరిస్థితి మారింది ం ఆధునిక వైద్య సాంకేతికత, కంటి పరికరాలు, డిజిటల్ డయగ్నోస్టిక్స్ అందుబాటులోకి రావడంతో కంటి సంరక్షణ మరింత సులభమైందని పేర్కొన్నారు. కంటి వైద్యులు, ఆప్టోమెట్రిస్టులు వ్యక్తిగత వైద్య సేవలకే పరిమితం కాకుండా సమాజ ఆరోగ్య రక్షణలో కీలక పాత్ర పోషించాలి. ప్రజల్లో కంటి పరీక్షలపై అవగాహన పెంచడం, నిరంతర స్క్రీనింగ్‌లను ప్రోత్సహించడం ద్వారా భవిష్యత్తు తరాలకు స్పష్టమైన చూపును అందించవచ్చు" అని తెలిపారు. వర్క్‌షాప్‌లో కీ రీసోర్స్ పర్సన్స్‌గా న్యూరాసిమ్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓ మరియు విజిటింగ్ ప్రొఫెసర్ డా. ఎస్.వి. రమేష్, ఆప్టో రీసెర్చ్ కన్సల్టెన్సీ సర్వీసెస్ & ఆప్టో రీసెర్చ్ అకాడమీ వ్యవస్థాపకుడు డా. గోపీనాథ్ మాదేశ్వరన్ పాల్గొన్నారు. ఇద్దరు నిపుణులు తమ విస్తృత అనుభవంతో బైనాక్యులర్ విజన్, లో విజన్ రిహాబిలిటేషన్, ఆధునిక ఆప్టోమెట్రిక్ టెక్నాలజీలు, మరియు పేషెంట్ అసెస్‌మెంట్ పద్ధతులపై సవివర ప్రదర్శనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎఐఎంఎస్ఆర్ ఆఫ్థాల్మాలజీ హెడ్ డా. అశ్వత్‌కుమార్, అఖిల్, అలైడ్ హెల్త్ సైన్సెస్ హెచ్‌ఓడి డా. సుచరిత పి, ఫ్యాకల్టీ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు. వర్క్‌షాప్‌ను ఆప్టోమెట్రీ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ రాకేష్ కుమార్ యాదవ్ సమన్వయం చేశారు.

# కొంపల్లి మున్సిపాలిటీలో ఊర చెరువు సుందరీకరణ

- కొంపల్లి మున్సిపాలిటీలో ఊర చెరువు సుందరీకరణ, దూల్లపల్లి బిటి రోడ్డు మంజూరై తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ ఇఎన్ సి నర్సింహా రెడ్డి, ఎస్ ఇ వెంకటేశ్వర్ను కలిసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ అక్టోబర్ 9 :** తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఊర చెరువు సుందరీకరణ అలాగే దూల్లపల్లి ఎన్ టి ఆర్ విగ్రహం నుండి ఇండస్ట్రియల్ ఏరియా వరకు సరైన రోడ్డు మార్గం లేక గుంతలు ఉండటం వల్ల ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్న విషయాన్నీ మాజీ ఎమ్మెల్యే తెలుసుకొని బిటి రోడ్డు మంజూరు కొరకై తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ ఇఎన్ సి నర్సింహా రెడ్డి, ఎస్ ఇ వెంకటేశ్వర్ కలిసి దూలపల్లి ప్రజలు,వాహనదారులు పడే ఇబ్బంది తెలియజేయడం జరిగింది..అనంతరం తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ ఇఎన్ సి నర్సింహా రెడ్డి, ఎస్ ఇ వెంకటేశ్వర్లు సానుకూలంగా స్పందించి తక్షణ మంజూరుకు సహకరిస్తాం అని తెలిపారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ ఆ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ సమావేశంలో కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్ పాల్గొన్నారు..

# నామినేషన్ ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించాలి



జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**నేటి సాక్షి వికారాబాద్:** వికారాబాద్ జిల్లా మోమిన్ పేట్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జడ్పిటిసి, ఎంపీటీసీ నామినేషన్ ప్రక్రియ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా విచ్చేసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... స్థానిక ఎన్నికల సందర్భంగా రెండు విడతలుగా జడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి విడతలో 11 మండలాల్లో జడ్పిటిసి, 115 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికల నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎంపీటీసీ నామినేషన్లు వేసే క్రమంలో ఏవైనా సందేహాలను నివృత్తి చేసుకునేందుకు సిబ్బందిని కూడా నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. మొదటి విడతలో నిర్వహించే స్థానిక ఎన్నికలకు 11వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు వేసేందుకు గడువు ఉందని ఆయన తెలిపారు. జెడ్పిసి, ఎంపిటిసి నామినేషన్ల రిటర్నింగ్ అధికారుల గదులను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ నామినేషన్ల ప్రక్రియను సందర్శించినప్పుడు మోమిన్ పేట రిటర్నింగ్ అధికారి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి సదానందం, తహసిల్దార్ రవీందర్, ఎంపీడీవో విజయలక్ష్మి, సహాయ రిటర్నింగ్ అధికారులు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ ఎక్సలెన్స్ అవార్డు అందుకున్న దరువు అంజన్న

- సామాజిక సేవా రంగాలలో పాల్గొనడం గర్వనీయం
- దరువు అంజన్న చేసిన సమాజ సేవకు తగిన గుర్తింపు
- సమాజంలో స్వార్థం ఎక్కువైంది




**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ అక్టోబర్ 9 :** మానవసేవే మాధవ సేవ అన్నారు పెద్దలు కానీ నేడు సమాజంలో స్వార్థం ఎక్కువైందని మనిషిని మనిషిగా గుర్తించె రోజు లేదని అయితే దరువు అంజన్న లాంటివారు తన జీవితాన్ని సమాజానికి అంకితం చేసి సమ సమాజ సేవ చేయడం హర్షించదగ్గ విషయమని ముఖ్యఅతిథిగా విచ్చేసిన సేవా రత్న అవార్డు గ్రహీత వడ్లకొండ వెంకట్రావు అన్నారు, ప్రసన్న ఆరోహి ఆర్ట్స్ అండ్ కల్చరల్ సొసైటీ వారు సమాజ సేవ చేసిన వారికి ఇచ్చే అవార్డును 2025 గాను దరువు అంజన్నను ఎంపిక చేశారు, హైదరాబాదులో జరిగిన ఒక ప్రైవేటు కార్యక్రమంలో దరువు అంజన్నకు ఈ అవార్డు అందజేశారు ఈ సందర్భంగా ప్రసన్న ఆరోహి ఆర్ట్స్ అండ్ కల్చరల్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షురాలు ప్రసన్న ఆరోహి మాట్లాడుతూ నేటి సమాజంలో అన్నదమ్ములు అక్క చెల్లెలు సైతం ఆర్థిక సంబంధాల కూపిలో మునిగిపోయి మానవ సంబంధాలు మర్చిపోతున్నారని అందుకే మేము మా సంస్థ తరఫున సమాజ చేసిన వారికి, ఈ అవార్డు అందజేస్తామని ఈ సంవత్సరం దరువు అంజన్నను ఎంపిక చేయడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత దరువు అంజన్న మాట్లాడుతూ మానవ జన్మ ఎత్తినందుకు సమాజ సేవ చేయాలని అప్పుడే జన్మకు సార్ధకత చేకూరుతుందని ఆయన హితువు పలికారు, ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని పలు కళాకారులు పాల్గొని సంగీత కచేరి చేశారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం
9 అక్టోబర్ 2025


# పంచాయతీరాజ్ రోడ్లు వెంటనే బాగు చేయాలి

- జిల్లాలో ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ రోడ్లు వెంటనే బాగు చేయాలి.
- సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ ప్రభుత్వానికి డిమాండ్.




**నేటి సాక్షి వికారాబాద్ :** వికారాబాద్ జిల్లా కేంద్రంలో సిపిఎం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ పాల్గొని మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాలో మన్నెగూడ నుండి వికారాబాద్,తాండూర్, భాషిరాబాద్, వికారాబాద్ నుంచి మరుపల్లి మోన్ పేట్, వికారాబాద్ నుండి కోటిపల్లి బంటారం తౌర్మామిడి, జిల్లా ఆయా గ్రామాలకు, వికారాబాద్ నుండి జైదూ పల్లి మోమిన్ కాలాన్ నాగారం యాలాలు బొంరాస్పేట్. వికారాబాద్ నుండి నవపేట్ ఆయా గ్రామాలకు వెళ్లే పంచాయతీరాజ్ రోడ్లు ఆర్ అండ్ రోడ్లు గత 20 ఏళ్లుగా గుంతలమయం అయి చాలా అధ్వానంగా తయారైనవి ప్రయాణికులు అనేకమంది ఇప్పటికే యాక్సిడెంట్లు తో చనిపోయిన పరిస్థితి జిల్లాలో నేటికి ఘటనలు అనేకం కనిపిస్తా ఉన్నాయి. ఇప్పటికే అనేకసార్లు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసిన దున్నపోతు మీద వాన పడ్డట్లుగా వ్యవహరిస్తున్న పరిస్థితి ఉంది. ఇప్పటికైనా వికారాబాద్ ఎమ్మెల్యే శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, సీఎం రేవంత్ రెడ్డి, పరిగి తాండూర్ ఎమ్మెల్యేలు వెంటనే స్పందించి పాడైన రోడ్లను వెంటనే బాగు చేయించాలని రోడ్ ప్రమాదంలో చనిపోయిన కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయాలని ఆయా గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. లేని జిల్లావ్యాప్తంగా ఆందోళన పోరాటాల కొనసాగిస్తామని ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా సభ్యులు సుదర్శన్ సతీష్ నవీన్ నాయకులు అక్బర్ లక్ష్మయ్య ప్రశాంత్ శ్రీనివాస్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాన్సీరామ్ వర్ధంతి వేడుకలు



**నేటి సాక్షి, నారాయణపేట, అక్టోబర్ 9 :**బహుజన సమాజ్ పార్టీ మక్తల్ నియోజకవర్గం ఆధ్వర్యంలో కాన్షిరాం వర్ధంతి బహుజన సమాజ్ పార్టీ మక్తల్ అసెంబ్లీ అధ్యక్షులు కెవి నరసింహ గురువారం ఉదయం 10 గంటల ప్రాంతంలో బహుజన సమాజ్ పార్టీ మక్తల్ అసెంబ్లీ పరిధిలో అంబేద్కర్ చౌరస్తా దగ్గర వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతితులుగా బహుజన సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జుట్ల నరేంద్ర విశిష్ట అతితులుగా నారాయణ పేట జిల్లా ఇంచార్జి గువ్వల తిరుపతి మరియు జిల్లా కార్యదర్శి బండారి చంద్రశేఖర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమన్ని ఉద్దేశించి జుట్ల నరేంద్ర మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మొత్తం లో కుడా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ లకు జనాభా ప్రతి పదికన సమాన అవకాశం కల్పించి పార్టీ ఏదైనా ఉందా అంటే బహుజన సమాజ్ పార్టీ అని మనం నిక్కసుగా చెప్పుకునే బహుజన సమాజ్ పార్టీ పితమహుడు మాన్యవర్ కాన్షిరాం అని అన్నారు. బండారి చంద్రశేఖర్ మాట్లాడుతూ దేశంలోనే అతి పెద్ద పార్టీని స్థాపించిన బహుజన పితామహుడు మాన్యవర్ కాన్షిరాం అని అలాగే రాబోయే కాలం లో బి ఎస్ పి అధికారం లో రాబోతుంది అని అన్నారు. కవి నరసింహ మాట్లాడుతూ ముందుగా మహనీయులు అయినా మన్యవారు కాన్షిరాం చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు అనంతరం నేటి నుండి బహుజన సమాజ్ పార్టీ మక్తల్ అసెంబ్లీ పరిధిలో అన్ని జడ్పీటీసీ ఎంపీటీసీ స్థానాలకు బరిలో నిలవాపోతుంది అని అన్నారు ప్రతి ఒక్కరు కుడా పార్టీని అందరిస్తారని ఈ సందర్భంగా తెలపడం జరిగింది. ఈ కార్యక్రమలో మక్తల్ అసెంబ్లీ ఇంచార్జి పాలెం వెంకటయ్య మక్తల్అసెంబ్లీ ఉపాధ్యక్షులు పరుశు రాం మక్తల్ అసెంబ్లీ కోశాధికారి నేరటి మల్లికార్జున కృష్ణ మండలం అధ్యక్షులు చేగుంట మారెప్ప నర్వ మండలం అధ్యక్షులు కట్ట నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలకు జిల్లా యంత్రాగం సిద్ధం

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్......
- నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్.....



**నేటి సాక్షి, నారాయణపేట, అక్టోబర్ 9 :**స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసిన షెడ్యూల్ ను అనుసరిస్తూ నారాయణ పేట జిల్లాలో తొలి విడత ఎం.పీ.టీ.సీ, జెడ్.పీ.టీ.సీ స్థానాలకు రిటర్నింగ్ అధికారులు గురువారం నోటిఫికేషన్ లు జారీ చేసి, నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. నారాయణపేట జిల్లా పరిధిలోని 8 మండలాలు దామరగిద్ద, నారాయణ పేట, ధన్వాడ, మరికల్, కోస్గి, కొత్తపల్లి, గుండుమల్, మద్దూరు జెడ్పీటీసీ స్థానాలతో పాటు, పై మండలాల పరిధిలోని 82 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ నేపథ్యంలో నారాయణపేట ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన జెడ్పీటీసీ, నారాయణపేట క్లస్టర్ పరిధిలోని పేరపళ్ళ, సింగారం, బైరంకొండ ఎంపీటీసీ నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను, అలాగే నారాయణ పేట మండలం జాజాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జాజాపూర్- 1, జాజాపూర్ - 2, శేర్నపల్లి ఎంపీటీసీ నామినేషన్ కేంద్రాలు, అలాగే దామరగిద్ద మండల కేంద్రంలోని జెడ్పీటీసీ, క్లస్టర్ పరిధిలోని ఎంపీటీసీ స్థానాల నామినేషన్ కేంద్రాలను ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ గురువారం ఆకస్మికంగా సందర్శించి, అందుబాటులో ఉన్న సదుపాయాలు, అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశారా అని పరిశీలించారు. హెల్ప్ డెస్క్, వీడియోగ్రఫీ, పోలీస్ బందోబస్తు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, సపోర్టింగ్ స్టాఫ్ సరిపడా ఉన్నారా అని ఆరా తీశారు. నోటీసు బోర్డులపై నోటిఫికేషన్ పత్రాలను ప్రదర్శించారా? లేదా అని తనిఖీ చేశారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని, నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్ లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. దాఖలైన నామినేషన్లకు సంబంధించిన అఫిడవిట్ లను ఏ రోజుకు ఆ రోజు నోటీసు బోర్డులపై ప్రదర్శిస్తూ, జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలని ఆర్.ఓలను ఆదేశించారు. ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, నామినేషన్ పత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని తెలిపారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా, పై అధికారులను సంప్రదించాలని సూచించారు.

### స్థానిక సంస్థల ఎన్నికలకు జిల్లా యంత్రాంగం సిద్ధం

రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించేందుకు యంత్రాంగం సిద్ధంగా ఉందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడారు. రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ సెప్టెంబర్ 29 వ తేదీన షెడ్యూల్ విడుదల చేసిందని వెల్లడించారు. ఎఫ్ ఎస్ టీ, ఎస్ఎస్ టీ టీంలను విధులు నిర్వర్తిస్తున్నాయని తెలిపారు. అన్ని ఆర్ఓ కార్యాలయాల్లో ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల సహాయార్థం హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలని, ఎన్నికకు సంబంధించిన పూర్తి సమాచారం అందుబాటులో పెట్టాలని, నామినేషన్ల స్వీకరణ ఇతర వివరాలు తెలిపే బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి నారాయణపేట చే జారీ చేయనైనది.

# గొల్లూర్ గ్రామంలో.. బిజెపిలో భారీ చేరికలు



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 9:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని గొల్లూర్ గ్రామంలో.. బిజెపి పార్టీ మండల అధ్యక్షులు యదేశ్ మాట్లాడుతూ.. బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలో నుండి 25 మంది ముఖ్య నాయకులు బిజెపి పార్టీలో చేరారు నాయకులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పి రాజ్ భూపాల్ గౌడ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడారి జంగయ్య యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ కోపన్ చేవెళ్ల పార్లమెంట్ కో కన్వీనర్ కాసుల అనంతయ్య గౌడ్ ఆధ్వర్యంలో పార్టీలో చేరడం జరిగింది.. మహేశ్వరం మండల్ అధ్యక్షులు టి యాదేశ్ మాట్లాడుతూ .. స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో ఆర్ రాము నాయక్, సిద్ధతి మాధవ్ చారి, శ్రీనివాస్, దారా శ్రీనివాస్, దార మధు, ధార నరసింహ, తోపాటు బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# సింగిల్ విండోలో విరివిగా రుణాలు

హరి ప్రసాద్



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి :** సింగిల్ విండో ద్వారా రైతులకు విరివిగా రుణాలు అందిస్తున్నట్లు సింగిల్ విండో చైర్మన్ పగడాల హరిప్రసాద్ అన్నారు ఈ మేరకు గురువారం స్థానిక సింగిల్ విండో కార్యాలయంలో రైతుకు రుణానికి సంబంధించిన చెక్కును అందించారు ఇప్పటివరకు సింగిల్ విండో ద్వారా రూ 45 లక్షల వరకు రుణాలు అందించామని ఆయన అన్నారు స్వల్ప దీర్ఘకాలిక రుణాలపై తక్కువ శాతం వడ్డీతో రుణాలు అందిస్తున్నట్లు వివరించారు రూ 2లక్షల నుంచి 5 లక్షల వరకు రుణాలు అందించడం జరుగుతుందన్నారు సహకార సంఘాల ద్వారా 2015 మార్చి 31 తేదీలోపు పంపిణీ కాబడి నేటికి వాయిదా మీరి ఎన్ పి ఏలుగా మాది నిల్వ ఉన్న స్వల్పకాలిక రుణాలకు ఓటీఎస్ పథకము ప్రవేశపెట్టారన్నారు అదేవిధంగా దీర్ఘకాలిక రుణ బకాయిలను చెల్లించినచో కంతులపై పూర్తిగా అపరాధ వడ్డీ కంతులపై వడ్డీ మాఫీ చేయడం జరుగుతుందన్నారు అంతేకాకుండా గృహ రుణాలు సైతం అందిస్తామన్నారు సింగిల్ విండో ద్వారా మరిన్ని రుణాలు అందిస్తున్నట్లు సమాచారం కోసం స్థానిక కార్యాలయంలో సంప్రదించాలని ఆయన కోరారు ఈ మేరకు చెక్కును రైతుకు అందించారు ఈ కార్యక్రమంలో సీఈవో మునిరాజా రైతులు పాల్గొన్నారు

# ట్రైనీ ఎస్ఐగా మణికంఠేశ్వర రెడ్డి



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి :** చౌడేపల్లి మండల ట్రైనీ ఎస్సైగా మణికంఠేశ్వర రెడ్డి నియమితులయ్యారు అనంతపురం జిల్లా బుక్కరాయసముద్రం మండలానికి చెందిన వి మణికంఠేశ్వర్ రెడ్డి, 2024 బ్యాచ్ సబ్ ఇన్స్పెక్టర్గా సెలెక్ట్ అయ్యి చిత్తూరు జిల్లాకు అలాట్ చేయడం జరిగింది, ప్రస్తుతం ట్రైనీ సబ్ ఇన్స్పెక్టర్గా ఒక నెలరోజుల పాటు స్టేషన్ హౌస్ ఆఫీసర్గా విధులు నిర్వర్తించుటకు గాను చౌడేపల్లి పోలీస్ స్టేషన్కు ఉన్నతాధికారులు పంపించారు, మణికంఠేశ్వర్ రెడ్డి గారి యొక్క క్వాలిఫికేషన్ %దీవవఎష్ట్ర%, గతంలో అనంతపురం జిల్లాలో మణికంటేశ్వర్ రెడ్డి 2018 బ్యాచ్ కానిస్టేబుల్ గా కూడా విధులు నిర్వహించారు. ప్రస్తుతం ఇక్కడ పుంగనూరు రూరల్ సీఐ శ్రీ ఎం రాంభూపాల్ పర్యవేక్షణలో మరియు చౌడేపల్లి సబ్ ఇన్స్పెక్టర్ వి నాగేశ్వరరావు పర్యవేక్షణలో ట్రైనీ సబ్ ఇన్స్పెక్టర్ మణికంఠేశ్వర్ రెడ్డి ఈరోజు నుండి ఒక నెలరోజుల పాటు స్టేషన్ హౌస్ ఆఫీసర్గా విధులు నిర్వహిస్తారు.

# స్టే ఇవ్వడానికి కారణం ప్రతిపక్ష పార్టీలే

కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బొడ్డు సునీల్



**నేటి సాక్షి, గన్నేరువరం, బుర్ర అంజయ్య గౌడ్ :**కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసేందుకు కట్టుబడి ఉందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా కార్యదర్శి బొడ్డు సునీల్ విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఎన్నికలకు హైకోర్టు స్టే ఇచ్చినదానికి కారణం ప్రతిపక్ష పార్టీలు ఈ కేసులో ఇంప్లీడ్ పిటిషన్ లను వేయని కారణంగానే ఎన్నికలకు శ్రేయ ఇవ్వడం జరిగింది ప్రతిపక్ష పార్టీలు ఇంప్లీడు పిటిషన్లు వేసి ఉంటే కోర్టు తీర్పు అనుకూలంగా ఉండి రాష్ట్రంలో ఎలక్షన్లు యధావిధిగా జరిగేవి ప్రతిపక్ష పార్టీలు చేసిన తప్పిదం వల్ల ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో బీసీలందరూ ఇబ్బందుల పాలవుతున్నారు. ఇప్పటికైనా ప్రతిపక్ష పార్టీలు అందరూ బీసీలకు న్యాయం చేసే విధంగా కోర్టులో బీసీలకు 42% రిజర్వేషన్ కు అనుకూలంగా కోర్టులో రిప్లై ఇవ్వాలని బీసీ నాయకులు కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బొడ్డు సునీల్ ప్రతిపక్షాలను కోరారు.

# ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే గిత్త జయసూర్య.




**నేటి సాక్షి నందికొట్కూర్,అక్టోబర్ :9:** నంద్యాల జిల్లా నూతన ఎస్పీ బాధ్యతలు చేపట్టిన సునీల్ షెరాన్ ను నందికొట్కూరు నియోజకవర్గ శాసనసభ్యులు గిత్త జయ సూర్య గురువారం మర్యాదపూర్వకంగా ఎస్పీ కార్యాలయంలో కలిశారు. రాష్ట్ర మైనారిటీ శాఖ మంత్రి ఎన్ ఎం డి పరూక్ తో కలిసి ఎస్పీ ని ఎమ్మెల్యే గిత్త జయ సూర్య శాలువతో పుష్పగుచ్ఛ అందజేసి కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీతో జిల్లా లో నేరాల పై చర్చించారు. రానున్న స్థానిక సంస్థలను దృష్టిలో ఉంచుకొని ముందు జాగ్రత్తగా చర్యలు చేపట్టాలని వారు కోరారు. స్థానిక ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో చూడాలన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
12
గురువారం
9 అక్టోబర్ 2025

# కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలను నమ్మే పరిస్థితుల్లో లేరు

- బిజెపిలో బిఆర్ఎస్, కాంగ్రెస్ ల నుండి భారీగా చేరికలు
- ప్రజలు కాంగ్రెస్ మరియు బిఆర్ఎస్ పార్టీలను నమ్మే పరిస్థితుల్లో లేరు - శ్రీరాములు అందెల



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 9:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల్ గొల్లూరు గ్రామంలో ఈరోజు మండల బిజెపి అధ్యక్షులు యాదీష్ ఆధ్వర్యంలో పలువురు బిఆర్ఎస్ మరియు కాంగ్రెస్ పార్టీల నాయకులు రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ , మరియు రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు సమక్షంలో భారతీయ జనతా పార్టీ లో చేరడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్ మరియు బిఆర్ఎస్ పార్టీలను నమ్మే పరిస్థితుల్లో లేరని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇరు పార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెప్తారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదన్నారు. భారతీయ జనతా పార్టీ నాయకులందరూ కలిసికట్టుగా స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ కో కన్వీనర్ అనంతయ్య గౌడ్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీపీ కుండే వెంకటేష్, మాజీ మండల్ అధ్యక్షులు మాధవచారి, బిజెపి సీనియర్ నాయకులు శ్రీనివాస్ యాదవ్, ప్రభాకర్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు రఘుపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ రిపోర్టర్ కు కేఎల్ఆర్ పరామర్శ



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 9:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలోని ఆకుల మైలారంలో కేఎల్ఆర్ మాట్లాడుతూ..విధి నిర్వాహణలో ఉన్న యాచారం సీనియర్ రిపోర్టర్ కాలె పెంటయ్య ఇటీవల యాక్సిడెంట్ లో గాయపడ్డారు. కాంగ్రెస్ శ్రేణుల ద్వారా విషయం తెలుసుకున్న కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి.... కందుకూరు మండలం ఆకులమైలారం గ్రామంలో రిపోర్టర్ ఇంటికి వెళ్లి పరామర్శించారు.ఆయన కుటుంబానికి భరోసా ఇచ్చిన కిచ్చెన్నగారు.. కాలె పెంటయ్య పూర్తి ఆరోగ్యంగా కోలుకునే వరకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ శ్రేణులతో కలిసి కొంత ఆర్థిక సహాయం అందించిన లక్ష్మారెడ్డి... ఆరోగ్య పరిస్థితిని వాకాబు చేశారు. కుటుంబానికి అండగా ఉండాలని కందుకూరు మండలం ఆకులమైలారం నాయకులకు కేఎల్ఆర్ సూచించారు. రిపోర్టర్ పెంటయ్యను పరామర్శించిన వారిలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, వివిధ విభాగాల నేతలు ఉన్నారు.

# పేకాట స్థావారం పై దాడి

## అరుగురి అరెస్ట్

**నేటిసాక్షి (పెగడపల్లి):** బతిక పెల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారని సమాచారం మేరకు అట్టి స్థావరంపై దాడి చేయగా ఆరుగురు వ్యక్తుల వద్ద నుంచి 8850 రూపాయలు మరియు 6 సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయనైనదని ఎస్ ఐ కిరణ్ కుమార్ తెలిపారు

# నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న టిపిసిసి సభ్యుడు దేప భాస్కర్ రెడ్డి



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 09:** మహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణాపురం డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ పున్నా నిర్మల గణేష్ కుమారుడు పున్న దినేష్,సుస్మితల ఎంగేజ్మెంట్ వేడుక ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,టిపిసిసి సభ్యుడు దేప భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి,గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండి మధుసూదన్ రావు,ఖిల్లా మైసమ్మ దేవాలయం చైర్మన్ సురేష్,బొడ్డుపల్లి మహేందర్, పగడాల ఎల్లయ్య, యూసఫ్ ఖాద్రి, జగన్నాథం,పెద్దవూర సైదులు, వరుణ్,చిలక రాజు సాయి జగదీష్ తదితరులు హాజరయ్యారు.వేడుకలో ఆనందోత్సాహాల నడుమ దంపతులను ఆశీర్వదించారు

# సాయినగర్ ప్రభుత్వ పాఠశాలను ఎంపీపీ,వైస్ ఎంపీపీ ఆకస్మిక తనిఖీ



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** తిరుపతి రూరల్ మండలం సాయినగర్ పంచాయతీ పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను గురువారం ఎంపీపీ మూలం చంద్రమోహన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ విడుదల మాదవరెడ్డి, ఎంఈవో శంకరయ్యతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటించి వారి చదువుల స్థాయిని అంచనా వేశారు. పాఠశాలలోని సమస్యలను ఉపాధ్యాయులు ఎంపీపీ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా తరగతి గదుల కొరతను సూచిస్తూ అదనపు గదుల నిర్మాణం చేయాలని విజ్ఞప్తి చేశారు అదేవిధంగా మరుగుదొడ్లలో నీటి పారుదల సరిగా లేక దుర్వాసన సమస్యలు ఉన్నాయని తెలియజేశారు. ఎంపీపీ స్వయంగా టాయిలెట్ల పరిశుభ్రతను పరిశీలించి సానిటరీ వర్కర్‌తో వివరాలు తెలుసుకున్నారు. టాయిలెట్ మెటీరియల్‌ను కూడా తనిఖీ చేశారు.తరువాత అదే కాంపౌండ్‌లోని అంగన్వాడి సెంటర్‌ను సందర్శించి, పిల్లలకు అందించే బాలామృతం, బియ్యం, రాగి జావా ప్యాకెట్లను పరిశీలించారు.ఈ తనిఖీ సందర్భంగా స్థానిక ఎంపీటీసీ పి. హేమలత భర్త వినోద్ హాజరయ్యారు.


# కుత్బుల్లాపూర్ సర్కిల్‌లో అక్రమ నిర్మాణాల జోరు



- టౌన్ ప్లానింగ్ అధికారుల అవినీతి పరాకాష్టకు చేరిందా?
- ప్రజల ఫిర్యాదులు, మీడియా కథనాలు పట్టించుకోని అధికారులు
- సర్కిల్ 25లో బహిరంగంగా జరుగుతున్న అక్రమ నిర్మాణాలు

**నేటి సాక్షి కుత్బుల్లాపూర్, అక్టోబర్ 09 :** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎంసి) పరిధిలో టౌన్ ప్లానింగ్ విభాగంపై అవినీతి మబ్బులు కమ్ముకున్నాయి. ప్రజాపాలనను అటకెక్కిస్తూ, అక్రమ నిర్మాణాలకు అండగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు అధికారులపై బలంగా వినిపిస్తున్నాయి. ముఖ్యంగా కుత్బుల్లాపూర్ సర్కిల్ 25 పరిధిలో రోజురోజుకూ బహిరంగంగా జరుగుతున్న నిర్మాణాలు ప్రజల్లో తీవ్ర ఆవేదన కలిగిస్తున్నాయి.స్థానికుల కథనం ప్రకారం – అధికార, ప్రతిపక్ష కార్పొరేటర్ల కనుసన్నల్లోనే అక్రమ నిర్మాణాలు కొనసాగు తున్నాయంటూ ప్రజలు మండిపడుతున్నారు. ఫిర్యాదులు చేసినా పట్టించుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు, మీడియా కథనాలను సైతం నిర్లక్ష్యంగా విస్మరించడం ప్రజల్లో అసంతృప్తిని పెంచుతోంది. తమ అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ నోటీసుల పేరుతో కాలయాపన చేసే కొంతమంది అధికారులు, అక్రమ నిర్మాణదారులతో నేరుగా సెట్‌మెంట్‌లు, లావాదేవీలు జరుపుతున్నారన్న ఆరోపణలు తీవ్రంగా మారాయి. చైన్‌మాన్‌లు, జోనల్ కమిషనర్, ఉప కమిషనర్లు కూడా చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహించడం ప్రజల్లో అనుమానాలు రేకెత్తిస్తోంది. స్థానికుల ఆరోపణల ప్రకారం అక్రమ నిర్మాణాలద్వారా కోట్ల రూపాయలు సంపాదిస్తూ పై అధికారులకు వాటాలు చేరుస్తున్నారని, అందువల్లే వ్యవస్థ అంతా మూగ బోయిందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఇక తాజాగా, కుత్బుల్లాపూర్ సర్కిల్ 25వ డివిజన్‌లోని లక్ష్మి శైలజ హాస్పిటల్ పక్కన , ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ మూడు అంతస్తుల కమర్షియల్ భవనం నిర్మాణం కొనసాగుతోంది. సెట్‌బ్యాక్‌లు లేకుండా జరుగుతున్న ఈ నిర్మాణంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయితే అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదు.టౌన్ ప్లానింగ్ అధికారుల అవినీతి తాళలపై ఏసీబీ, విజిలెన్స్ శాఖలు రంగప్రవేశం చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు కర్ణన్ ఆదేశాలు చెత్తబుట్టలో? జిహెచ్ఎంసి కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన తరువాత కర్ణన్ అక్రమ నిర్మాణాలను అరికట్టేందుకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. కానీ సర్కిల్ స్థాయి అధికారులు ఆ సర్క్యులర్‌ను పట్టించుకోకపోవడం ప్రజల్లో నిరాశను కలిగిస్తోంది. ప్రజలు "కర్ణన్ జారీ చేసిన సర్క్యులర్ చెల్లుబాటు కాలేదా?" అని ప్రశ్నిస్తున్నారుముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజల విజ్ఞప్తి: మున్సిపల్ శాఖపై ప్రత్యేక దృష్టి సారించి, టౌన్ ప్లానింగ్ విభాగంలో నెలకొన్న అవినీతిని బట్టబయలు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరుతున్నారు.

# కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కు అలయ్ బలయ్ ఆహ్వానం



- కుల సంఘాలు అన్ని సంఘటితంగా,కలిసి కట్టు గా జరుపుకోవాల్సిన పండుగ ఎమ్మెల్యే కె పి వివేకానంద

**నేటి సాక్షి కుత్బుల్లాపూర్: అక్టోబర్ 09 :** మాదిగల అలయ్ బలయ్ ఆహ్వాన పత్రికను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కె పి వివేకానంద కు ఇచ్చి కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు, సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని సంఘాల నాయకులు ప్రజలు కలిసి కట్టుగా పండగల జరుపుకోవాలని పిలుపు ఇచ్చారు. మాదిగల అలయ్ బలయ్ కార్యక్రమం ప్రతి సంవత్సరం లాగానే అక్టోబర్ 12 న వి ఐ పి ఫంక్షన్ హాల్ సూరారం నందు ఎంతో ఘనంగా జరుపుకుంటున్నాము, కావున పార్టీలకు, సంఘాలకు అతీతంగా ప్రతి మాదిగ బిడ్డ పాల్గొనవలసిన సందర్భం అని మహా ఎమ్ ఆర్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ముత్యపాగ నర్సింగ్ రావ్ మాదిగ అన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు ముత్యపాగ శ్రీశైలం మాదిగ మాట్లాడుతూ మాదిగల ఐక్యత, ఆత్మగౌరవం, సామాజిక సమానత్వం కోసం ప్రతి సంవత్సరం నిర్వహించే "మాదిగల అలయ్ బలయ్" వేడుకలో అన్ని వర్గాల ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని సామాజిక సమరసతను బలోపేతం చేయాలని వారు పిలుపునిచ్చారు. "మాదిగ సమాజ అభివృద్ధి కోసం పోరాటం చేస్తున్న ప్రతి ఒక్కరూ ఈ వేడుకకు రావాలని, ఇది కేవలం సాంస్కృతిక వేడుక మాత్రమే కాక, సమాజ ఐక్యతకు ప్రతీక" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మహా ఎమ్ ఆర్ పి ఎస్ మీడియా ఇంచార్జి రాగాల ఆనంద్ కుమార్ మాదిగ ఎంఆర్‌పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాయిదా పడిన స్థానిక ఎన్నికలు నిరాశ చెందిన ఓటర్లు



**నేటి సాక్షి నారాయణపేట, అక్టోబర్ 9 :** నారాయణపేట జిల్లాలోని పలు మండలాల్లో కొనసాగుతున్న స్థానిక సంస్థలు ఎన్నికలు కోర్టు ఆదేశాల ప్రకారం వాయిదా పడడంతో పేట జిల్లా ప్రజలు నిరాశ చెందారు. ఎన్నికలకు ప్రభుత్వ యంత్రాంగం అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసుకోవడం జరిగింది. కోర్టు వాయిదాతో ఒకపక్క ఓటర్లు ప్రజలు నిరాశ చెందారు. ఎన్నికల ఆదేశాల ప్రకారం జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలకు మండలాల్లో ఎన్నికల అధికారులను సిద్ధం చేసుకోవడం జరిగింది. ఎన్నికల సందర్భంగా మండలాల్లో నామినేషన్ సేకరణ సెంటర్ లు ఏర్పాటు చేయడం జరిగింది. మండలాల్లో ఎన్నికల అభ్యర్థులను నామినేషన్ వేసేందుకు పార్టీల నాయకులు సిద్ధం చేసుకొనే సమయంలోనే . చివరకు స్థానిక ఎన్నికలు కోర్టు ద్వారా వాయిదా వేయడంతో నారాయణపేట జిల్లా ప్రజలు ఆశ్చర్యపోయారు. దీంతో జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలు నిలబడే అభ్యర్థులు ఆశ్చర్యపోయారు. ఇంతకు ఎన్నికలు నిర్వహిస్తారా లేదా అంటూ జిల్లా ప్రజలు ఆలోచనలో పడ్డారు. తీరా రిజర్వేషన్లు మారుతాయా ప్రకటించిన రిజర్వేషన్లే ఉంటాయా అంటూ ప్రజలు చర్చించుకుంటున్నారు.ం

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం
9 అక్టోబర్ 2025


# బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ

- బీసీ సమాజం కు భేషరతుగా క్షమాపణ చెప్పాలి
- బీజేపీ జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి

**నేటి సాక్షి పాలేరు , అక్టోబర్ 09:** కాంగ్రెస్ పార్టీ మరోమారు తెలంగాణ ప్రజలను మోసం చేసిందనీ బీజేపీ నాయకుడు గుండా ఉపేందర్ రెడ్డి ఆరోపించాడు. ఆరు గ్యారెంటీలు 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వాటిని అమలు చేయుటలో వెనకంజ వేస్తున్నది అన్నారు. బీసీల న్యాయబద్ధమైన 42 శాతం రిజర్వేషన్ అమలు చేసే ప్రక్రియలో జీవో నెంబర్ 9 కోర్టులో నిలవదు అని తెలిసినప్పటికీ బీసీ సమాజాన్ని మోసం చేయడమే లక్ష్యంగా జీవో నెంబర్ 9 జారీ చేసి స్థానిక సంస్థల ఎలక్షన్ లకు వెళ్ళటం ఆ పార్టీకి బీసీల పట్ల ఉన్న ప్రేమను తెలియజేస్తుందనీ ఎద్దేవా చేశారు. పైగా స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ అదృష్టాన్ని పరీక్షించుకుందామనుకున్నా అభ్యర్థులను కూడ కాంగ్రెస్ పార్టీ మోసం చేసింది. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ బిసి సమాజమును మోసం చేయకుండా కామారెడ్డి బిసి డిక్లరేషన్ ను చిత్తశుద్ధి గా సుప్రీం కోర్టుకు వెళ్లి అయినా సరే 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాము అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల పేరుతో హడావుడి చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను మరొకసారి నిరాశను మిగిల్చింది . స్థానిక సంస్థలకు ఒక్క రూపాయి కూడా నిధులు ఇవ్వకపోవడం వలన గ్రామపంచాయతీ పరిధిలో ఎక్కడి పనులు అక్కడే నిలిచి పోయినవి. వీధులలో కనీసము బ్లీచింగ్ పౌడర్ కూడా చల్లే పరిస్థితి లేదు. గ్రామపంచాయతీ పరిధిలో వివిధ పనులతో పాటు పారిశుద్ధ్య కార్యక్రమాలు కూడా చేసే పరిస్థితి లేదు. గ్రామ కార్యదర్శుల పై ఆర్థిక భారం పడటం వలన పారిశుద్ధ్య కార్మికులకు కనీసం జీతాలు కూడా చెల్లించలేని స్థితిలో ఉందని , కనీసం వారు పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టుటకు వెనకడుగు వేస్తున్నారు అన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి చిత్తశుద్ధితో బీసీలకు 42 శాతం చట్టబద్ధంగా రిజర్వేషన్ కల్పించి త్వరగా ఎలక్షన్ లు నిర్వహించాలని



అన్నారు.. కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 42 శాతం బీసీ రిజర్వేషన్ బీసీ డిక్లరేషన్ అమలు చేసే బాధ్యత కాంగ్రెస్ పైనే ఉన్నది అని గుర్తు చేశారు.

# కాశీ నుంచి కన్యాకుమారి వరకు వైద్యుల సైకిల్ యాత్ర

- క్యాన్సర్ నివారణ అవగాహనపై కాశీ నుంచి కన్యాకుమారి వరకు వైద్యుల సాహస సైకిల్ యాత్ర అభినందనీయం.
- వైద్యుల సాహస సైకిల్ యాత్రకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఘన స్వాగతం.

**నేటి సాక్షి:నంద్యాల జిల్లా అక్టోబర్ 09 :** ప్రజలను పీడీస్తున్న క్యాన్సర్, బోన్ క్యాన్సర్ నివారణకు ప్రజల్లో అవగాహన పెంచి చైతన్యం కలిగించేందుకు యువ వైద్యుల సాహస ప్రయత్నం గొప్పదని, అందులో ఐదు మంది యువ మహిళా కూడా సైకిల్ తొక్కుతూ పాల్గొనడం అభినందనీయమని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం వారణాసి ( కాశీ ) నుంచి తమిళనాడు రాష్ట్రం కన్యాకుమారి వరకు 15 మంది యువ వైద్యులు, అందులో 5 మంది యువ మహిళా వైద్యులు సాహస సైకిల్ యాత్ర చేస్తూ బోన్ క్యాన్సర్ నివారణపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ గురువారం కర్నూలు నగరంకు చేరుకున్నారు. నేటికీ సుమారు 3 వేల కిలోమీటర్ల దూరం సైకిల్ తొక్కుతూ కర్నూలు టోల్ ఫ్లాజా వద్దకు చేరుకోగానే నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి సాహస వైద్య బృందంకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ బి పి, షుగర్ కన్నా క్యాన్సర్ వ్యాధి ప్రజలను పీడీస్తుందని, కర్నూలు జిల్లాలో అత్యధిక క్యాన్సర్ వ్యాధిగ్రస్థులు ఉండడం ఆందోళన కలిగిస్తుందని, ప్రతి కుటుంబంలో ఒకరు క్యాన్సర్ జబ్బుతో భాద



పడుతున్నారని, కలుషిత ఆహారం, వాతావరణంలో మార్పుల వల్ల క్యాన్సర్ జబ్బులు వస్తున్నాయని, ముందు శరీరంను పరీక్షించి వ్యాధి లక్ష్యణాలు కనబడితే వెంటనే డాక్టర్ వద్ద చికిత్స చేయించుకోవాలనీ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సూచనలు చేశారు. కాన్సర్, బోన్ క్యాన్సర్ వ్యాధి నుంచి ప్రజలు మీకు మీరే కాపాడుకోవాలని, ప్రభుత్వం అందించే ఉచిత వైద్యం సద్వినియోగం చేసుకోవాలని, ముందుగా గుర్తిస్తే వ్యాధి పెరగకుండా అదుపు చేసుకోవచ్చుని, వ్యాధిని నివారించుకోవచ్చుని, దేశ ప్రజలకు అవగాహన కల్పిస్తూ వైద్యులు సాహస సైకిల్ యాత్ర చేయడం గొప్ప విషయం అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.కాశీ నుంచి కన్యాకుమారి వరకు సాహస సైకిల్ యాత్ర చేస్తున్న 15 మంది వైద్య బృందం, వారి సహాయకులకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కర్నూలులోని ఆమె ఇంట్లో గురువారం రాత్రి బస ఏర్పాటు చేశారు. కర్నూలు టోల్ ఫ్లాజా వద్ద వైద్య బృందంకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరితో పాటు కర్నూలు డి ఎస్ పి మహబూబ్ బాషా, టీడీపీ సీనియర్ నాయకులు మల్లెల పుల్లారెడ్డి, వేముల శ్రీధర్ శెట్టి, రాయలసీమ ఉద్యమ నాయకులు సీమ కృష్ణ, నాగభూషణం, గణేష్, కిషోర్ తదితరులు స్వాగతం పలికి కన్యాకుమారి వరకు మీ సాహస యాత్ర దిగ్విజయంగా ముందుకు సాగాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి ఇంటి వరకు వారి వెంట వచ్చారు.

# నిత్య సమాజ సేవకుడు సింగపూర్ డాక్టర్ టేకూరి



- నాగేశ్వరరావు కు ఘనంగా సన్మానం చేసిన ఎడిటర్ తుపాకుల రమేష్.

**నేటి సాక్షి పాములపాడు అక్టోబర్ 09 :** పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామానికి చెందిన సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి. నాగేశ్వరరావు కు జర్నలిస్టు యూనియన్ నాయకుడు & ఎడిటర్ తుపాకుల రమేష్ శాలువా కప్పి, పూలమాల మెడలో వేసి, సొంత గ్రామం మొదలుకొని సింగపూర్ దేశం వరకు చేస్తున్న సమాజ సేవకు గుర్తింపుగా జ్ఞాపికను చేతికి అందించి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పత్రికా సీఈవో & తుపాకుల రమేష్ మాట్లాడుతూ డాక్టర్ టేకూరి. నాగేశ్వరరావు గత 21 సంవత్సరాలుగా పేదరిక నిర్మూలన కోసం బట్టలు పంపిణీ చేయడం, చనిపోయిన వారికి దహన సంస్కారాలకు ఆర్థిక సహకారం చేయడం, గాయాల పాలైన లేక అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఆర్థిక సహకారం అందించడం, గ్రామంలో ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులు చేయడం, తిరుపతి దేవస్థానానికి,బానకచర్ల గ్రామంలో పేద వృద్ధ దంపతులకు ఇంటి నిర్మాణం చేపట్టడం వంటి అనేక సమావేశ సేవ కార్యక్రమాలు నిర్వహించి దేశ విదేశాలలో అందరి అభినందనలు పొందడం జరిగిందన్నారు. మన భారతదేశం లోని, అన్ని రాష్ట్రాల నుండి సింగపూర్ దేశానికి వచ్చిన ముఖ్యమంత్రులకు, కేంద్ర, రాష్ట్ర మంత్రులకు, ఎంపీలకు, ఎమ్మెల్యేలకు, రాజకీయ నాయకులకు కుల మతాలకతీతంగా, రాజకీయాల కతీతంగా అందరికీ ఆహ్వానం పలికి వారికి ఆతిథ్యం ఇవ్వడం చేయడం జరిగిందన్నారు. సింగపూర్ దేశంలో కూడా మన తెలుగు వారి కొరకు అనేక సమావేశ సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. ఆయన సేవలను గుర్తించి సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. అదేవిధంగా ఆయనకు వరల్డ్ హ్యూమన్ రైట్స్ అవార్డు, గౌరవ డాక్టరేట్ కూడా ప్రదానం చేయడం జరిగిందన్నారు. ఇప్పుడు ఆయన అందరికీ అంతర్జాతీయ సమాజ సేవకుడిగా, అందరివాడిగా గొప్ప పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవడం జరిగిందన్నారు. ఆయన రాజకీయాలలో చురుకుగా పాల్గొని, గొప్ప గొప్ప పదవులు పొంది పేదల కోసం ఇంకా మంచి మంచి సేవా కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. మా జర్నలిస్టు యూనియన్ తరపున, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరుల తరపున డాక్టర్ టేకూరి. నాగేశ్వరరావుకు అంతర్జాతీయ బెస్ట్ సోషల్ హీరో గా బిరుదుని ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం లో ఎడిటర్ యమ్మని.శివన్న, ఉమ్మడి కర్నూలు జిల్లా స్టాఫ్ రిపోర్టర్- ఎస్.షర్ఫుద్దీన్ అలి, మీడియా ప్రతినిధులు కలబండి.అంకన్న, డక్క.శ్రీకాంత్, కలబండి.మోసే, వేంపెంట గ్రామ నాయకులు మాజీ ఉప సర్పంచ్ బోనపల్లె.సత్యరాజ్, మాజీ ఎంపీటీసీ-శివకుమార్, జీ.సుబ్బరావు,బొమ్మ.రాజేష్, బోనపల్లె వినయ్ కుమార్, డీలర్-మధు దారజీవన్న, దారప్రసన్న, వేమారెడ్డి ,యువరాజు, కుటుంబరావు, సోమనీ నాయక్, హరికృష్ణ నాయక్,రమేష్ రెడ్డి, బోనపల్లె సురేష్, ముద్దపాటి.ప్రసాద్, బోనాల.భాస్కర్,దార కిరణ్,చంద్ర, రామచంద్రుడు,పెద్ద రాజయ్య, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చలో బస్ భవన్ కి తరలిన బీఆర్ఎస్ నేతలు అరెస్ట్

## ఆర్టీసీ బస్ ధరల పెంపును వ్యతిరేకిస్తూ నిరసన

**నేటి సాక్షి, బెజ్జంకి:**ఆర్టీసీ బస్ ఛార్జీల పెంపును వ్యతిరేకిస్తూ బుధవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన "చలో బస్ భవన్" కార్యక్రమానికి వెళ్తున్న బెజ్జంకి మండల బీఆర్ఎస్ నేతలను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఉచిత బస్ పథకం పేరుతో ఆర్టీసీని నష్టాల్లోకి నెట్టిన ప్రభుత్వంపై నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించి, పురుషులకు రెట్టింపు వసూళ్లు చేయడం వల్ల కుటుంబాలపై ఆర్థిక భారం పడుతోందని తెలిపారు. అలాగే బస్ పాస్ ధరలు 25 శాతం పెంచడాన్ని, ఎల్ అండ్ టీ మెట్రో ప్రైవేటీకరణ చర్యలను నేతలు తీవ్రంగా ఖండించారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న కేటీఆర్, హరీష్ రావులను అరెస్ట్ చేయడం అన్యాయం అని పేర్కొన్నారు. ప్రజలే ఈ



ప్రభుత్వానికి సమాధానం చెబుతారని నేతలు అన్నారు. అరెస్ట్ అయిన వారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు లింగాల లక్ష్మణ్, పాక్స్ వైస్ చైర్మన్ బండి రమేష్, పట్టణ అధ్యక్షులు వంగల నరేష్, కల్లూరి అజయ్ యాదవ్, పొట్లపల్లి శివకృష్ణ తదితరులు ఉన్నారు.

# రాపెల్లి మాల సంఘం అధ్యక్షులు ఉప అధ్యక్షులు ఏకగ్రీవ ఎన్నిక



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి: ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాపల్లి మాల సంఘం అధ్యక్షులు నల్ల విజయ్ ఉప అధ్యక్షులు గడుగు తోమాయ్య గురువారం రోజున ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఉప అధ్యక్షులు మాట్లాడుతూ మా పైన నమ్మకంతో సంఘం అధ్యక్షుని పదవి బాధ్యతలు అప్పగిస్తున్న తోటి మాల సంఘం పెద్దలకు, సంఘ సభ్యులకు, యువతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మాల సంఘం అభివృద్ధి, హక్కులకై కృషి చేస్తానని హామీ ఇచ్చారు

# టాలీవుడ్ డైరెక్టర్ వివి వినాయక్ కు జన్మదిన శుభాకాంక్షలు

## మోకిల తండా బిఆర్ఎస్ యువ నాయకుడు గబ్రు నాయక్



**నేటి సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: ( సుధాకర్ గౌడ్ ముదేలి ) :** టాలీవుడ్ డైరెక్టర్ వివి వినాయక్ జన్మదినం సందర్భంగా గురువారం నగరంలోని ఆయన నివాసంలో శంకర్‌పల్లి మండల మోకిల తండాకు చెందిన బిఆర్ఎస్ యువ నాయకుడు గబ్రు నాయక్ ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి, బొకే ఇచ్చి, శాలువాతో ఘనంగా సత్కరించి, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గబ్రు నాయక్ మాట్లాడుతూ చిత్రసీమలో మరెన్నో సినిమాలకు దర్శకత్వం వహించాలని, ఆయురారోగ్యాలతో సుఖంగా ఉండాలని, మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని, తుల్జాభవాని అమ్మవారి ఆశీస్సులు వివి వినాయక్ కు ఉండాలని కోరుకున్నట్టు పేర్కొన్నారు.

# రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలకు ..

## ఆక్స్ఫర్డ్, అభ్యాస పాఠశాలల విద్యార్థులు ఎంపిక




**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** (అక్టోబర్ 9):జగిత్యాల జిల్లాలోని ఆక్స్ఫర్డ్ మరియు అభ్యాస స్కూల్స్ విద్యార్థులు మోక్షిత్ రావు, సాహిత్, అక్షయ, సంయోగిత, సాత్విక లు మహబూబ్ నగర్ లో జరిగే రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలకు ఎంపిక కావడం జరిగింది. విద్యార్థుల ఎంపిక పట్ల పాఠశాల కరస్పాండెంట్ భోగ రవిప్రసాద్ - శ్రీదేవి గార్లు మరియు అధ్యాపక బృందం పి ఈ టి లు యశ్వంత్, మధుకర్ లు అభినందించడం జరిగింది.

# అయ్యప్ప ఆలయంలో మూడవ రోజు కొనసాగిన అన్నదానం



**నేటి సాక్షి అనంతగిరి :** అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి సూచనల మేరకు.. సూర్యాపేట జిల్లా అనంతగిరి మండల కేంద్రంలోని తెలంగాణ శబరిమల అయ్యప్పస్వామి సన్నిధిలో మూడవ రోజు అన్నదాన కార్యక్రమం ఘనంగా కొనసాగుతుంది. ఈ మేరకు సుమారు 300 మంది అయ్యప్ప స్వామి దీక్ష చేపట్టిన స్వాములు బిక్ష గావించారు. యూఎస్ఏ దేవలపల్లి విజయసింహ దంపతుల అన్నదాన కార్యక్రమానికి దాతలుగా వ్యవహరించారని ఆలయ చైర్మన్ గురుస్వామి కొండపల్లి వాసు తెలిపారు. ఈ కార్యక్రమంలో పందిరి వీరయ్య,ఐ వెంకటేశ్వర్లు,పి నరసింహారావు,కొండపల్లి వేణుగోపాల్,కాక్కిరేణి రామారావు, గాదం శ్రీను,స్వాములు తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# సిజెఐ గవాయ్ పై దాడి-ప్రజాస్వామ్యానికి చీకటి రోజు




ముక్తకంఠంగా ఖండించిన ప్రజా సంఘాలు

**నేటిసాక్షి, మిర్యాలగూడ :** భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సీజే పై దాడి ప్రజాస్వామ్యం పైన జరిగిన దాడిగా పరిగణించాలని జన విజ్ఞాన వేదిక జాతీయ కన్వీనర్ డాక్టర్ మువ్వా రామారావు అన్నారు. పట్టణంలోని బిసి జ్యోతి బా పూలే భవన్ లో కస్తూరి ప్రభాకర్ అధ్యక్షతన గురువారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జన విజ్ఞాన వేదిక జాతీయ కన్వీనర్ డాక్టర్ మువ్వా రామారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ చరిత్రలో అక్టోబర్ 6న జరిగిన దాడి చీకటి రోజుగా మిగిలిపోతుందని, ఒక భారత ప్రధాన న్యాయమూర్తి పై కోర్టులో దాడి జరిగితే, సామాన్య మానవుని పరిస్థితి ఏమిటో ప్రతి ఒక్కరు అర్థం చేసుకోవాలని అన్నారు. అనంతరం విద్యా వికాస వేదిక కన్వీనర్ కస్తూరి ప్రభాకర్ మాట్లాడుతూ, అత్యున్నత న్యాయ స్థానంలో సీజే పై దాడి సరైంది కాదని, విద్యావంతుల వేదిక తెలంగాణ అధ్యక్షులు అంబటి నాగయ్య మాట్లాడుతూ, వందేళ్ళ సనాతన ధర్మం పేరుతో సీజే పై దాడి భారత ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసినట్లు అయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు బీసం రామయ్య, భారత్ బచావో జిల్లా అధ్యక్షురాలు ఉదయ, కెవిపిఎస్ నాయకులు పరశు రాములు, జెవివి జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, డా.రాజు, కందుకూరి సుదర్శన్, రావినాయక్, హరికృష్ణ, తరి యల్లయ్య, ఎంసీపిఐ నాయకులు పి.కాశి కిరణ్మయి, దశరథ నాయక్, రాజారత్నం, కోల సైదులు, స్వామి, మోహన్ రావ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పిడుగు పడి మహిళ మృతి


పరిశీలించిన పేట ఎమ్మెల్యే...



**నేటి సాక్షి,నారాయణపేట అక్టోబర్ 9 :** నారాయణపేట జిల్లా లోని పరిమళాపురం గ్రామానికి చెందిన పద్మమ్మ అనే మహిళ తన పొలంలో గురువారం పత్తి తీస్తుండగా మృతి చెందిందని గ్రామస్తులు వివరించారు. ఈ విషయం తెలుసుకున్న నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి బాధితులను పరామర్శించారు.

# కాల రాత్రి లో బుగ్గారం

వీధి దీపాలు లేక ఇబ్బంది పడుతున్న ప్రజలు



**నేటి సాక్షి,బుగ్గారం అక్టోబర్ 9 :** వీధి దీపాలు లేక కారు చీకటి లో బుగ్గారం ప్రజలు.గత కొన్ని రోజులుగా బుగ్గారం గ్రామంలోని పలు వార్డుల్లో వీధి దీపాలు లేవని రాత్రి అయిందంటే చాలు ప్రజలు బయటకు రావడానికి భయపడుతున్నారు. వీధిదీపాలు లేని విషయాన్ని పంచాయతీ సెక్రెటరీ అక్బర్ దృష్టికి తీసుకు వెళ్దామంటే ఆయన ఫోను లిఫ్ట్ చేయడం లేదని ప్రజలు వాపోతున్నారు. గత మూడు రోజులుగా బుగ్గారం మండల కేంద్రంలోని ప్రజలు వీధి దీపాలు లేక కారు చీకట్లలో ఉంటున్నారు. చిన్నపిల్లలకి వయసైనవారికి రాత్రులలో ఏదైనా ఆరోగ్యానికి సంబంధించి అత్యవసరం ఏర్పడితే బయటకు వెళ్లలేని పరిస్థితి బయటికి వెళ్దామంటే రోడ్ల పైన కుక్కల బెడదా ఉంది అని వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వీధి దీపాలు ఏర్పాటు చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# చిలుకూరు మండల పరిధిలో రోడ్డు ప్రమాదం



**నేటి సాక్షి చిలుకూరు :** కవిత కాలేజీ వద్దలి ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన కారు ద్విచక్ర వాహనం మీద ప్రయాణిస్తున్న వ్యక్తి మృతి మృతుడు బేతవోలు గ్రామానికి చెందిన మదర్ సాబ్(30) గా గుర్తింపు... 108 సహాయంతో కోదాడ గవర్నమెంట్ హాస్పిటల్ కు డెడ్ బాడీని తరలించిన పోలీసులు..

# వార్డు ప్రజలకు అండగా.

..మాజీ కౌన్సిలర్ సాధినేని స్రవంతి శ్రీనివాస్ రావు

ఆపదలో నేనున్నానంటూ భరోసా.....



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** పట్టణంలోని 6వ వార్డుకు చెందిన మాజీ కౌన్సిలర్ సాధినేని స్రవంతి శ్రీనివాస్ రావు ఆ వార్డు ప్రజలకు ఏ కష్టం వొచ్చిన నేనున్నానంటూ భరోసా ఇస్తున్నారు. గురువారం 6వ వార్డు కి చెందిన సాకుంట్ల వెంకటమ్మ అనారోగ్యంతో మరణించారు. సమాచారం అందుకుని సాధినేని స్రవంతి శ్రీనివాస్ రావు, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, అంత్యక్రియలకు ఏర్పాటు చేయించి, అమ్మ నాన్న చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కుటుంబ సభ్యులకు వచ్చిన బంధువులకు 100 మందికి బోజనములు చేయించి, వైకుంఠ రథం ఏర్పాటు చేయించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం




**నేటిసాక్షి : జగదేవపూర్ అక్టోబర్ 09 :** జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ గ్రహీత పి ఆర్ టి యు టి ఎస్ జగదేవపూర్ మండల అధ్యక్షులు చిలుకూరి వెంకట్రాం రెడ్డిని పిఆర్టియూ టీ ఎస్ జగదేవపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం సన్మానం కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆధరాసుపల్లి శశిధర్ శర్మ, మండల ప్రధాన కార్యదర్శి బొద్దునాయక్, నాయకులు రామకృష్ణారెడ్డి, నరేందర్, అసోసియేట్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్, రఘురాములు, రాష్ట్ర ఉపాధ్యక్షులు నర్సింహా రెడ్డి, మహిళా ఉపాధ్యక్షులు సంధ్యా కుమారి, పిఎస్ గొల్లపల్లి ప్రధానోపాధ్యాయులు జ్యోతి, శ్రీనివాస్ రెడ్డి,నాగరాజు, నర్సింలు, శ్రీనివాస్, వాణి, మేనక, విజయలక్ష్మి, శ్రీనివాస్ ,విమల,రజిత, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# అంబులెన్స సిబ్బంది జీతాలు కోసం ఎదురుచూపులు

- 1962 మొబైల్ అంబులెన్స సిబ్బందికి జీతాలు కోసం ఎదురుచూపులు



**నేటి సాక్షి,నారాయణపేట అక్టోబర్ 9 :** నారాయణపేట జిల్లా:సంచార పశు వాహనాల ద్వారా సేవలు అందిస్తున్న 1962 సిబ్బందికి గత మూడు నెలలుగా జీతాలు రాక ఇక్కట్ల పాలవుతున్నారు.ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 1962 వాహనాలు 14 అందుబాటులో ఉన్నాయి ఇవి మూగజీవులకు ఎటువంటి ఆపద వచ్చిన 1962 నెంబర్కు కాల్ చేసిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని అక్కడ ప్రథమ చికిత్స అందించి అవసరమైనటువంటి మందులను అందించి మూగజీవుల పాలిట ఆపద్బా ంధవులుగా ఆదుకుంటున్నారు. ఇందులో పని చేసే సిబ్బందికి గత మూడు నెలలుగా జీతాలు రాక కుటుంబ పోషణ భారమై పిల్లల చదువులకు ఫీజులు చెల్లించలేక ఆర్థికంగా అప్పులలో కూరుకొని పోయి ఉన్నారు. వచ్చే అరకొర జీతాలతో సిబ్బంది అష్ట కష్టాలు పడుతుంటే సమయానికి జీతాలు రాక ఇబ్బందులు పడుతున్నారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి 1962 సిబ్బంది యొక్క 3 నెలల జీతాలను విడుదల చేయాలని సిబ్బంది వేడుకుంటున్నారు.అంబులెన్స్ లో డాక్టర్ మరియు పారవేట్ మరియు కెప్టెన్ హెల్పర్ నలుగురు సిబ్బంది పనిచేస్తున్నారు.ప్రతి నెల క్రమం తప్పకుండా జీతాలు వస్తే ఇబ్బందులు పడకుండా బాధ్యతగా ఉద్యోగం చేసుకోవడానికి అవకాశం ఉంటుందని సిబ్బంది పేర్కొంటున్నారు.ప్రతినెలా సిబ్బందికి జీతాలకు ఇదేవిధంగా ఇబ్బందులకు గురైతే అవసరమైతే మెరుపు సమ్మెకు దిగుతామని సిబ్బంది తెలియజేశారు.తమ యొక్క పరిస్థితిని అర్థం చేసుకొని సరైన సమయంలో ప్రభుత్వం నుంచి జీతాలు ఇవ్వాలని సిబ్బంది ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

# కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల సమయత్త సమావేశం



- జగిత్యాల జిల్లా కేంద్రంలోని దేవిశ్రీ గార్డెన్ లో స్థానిక సంస్థల సమాయుత్త సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి

**నేటిసాక్షి (పూరెల్ల బాపు)జగిత్యాల టౌన్ :**(అక్టోబర్ 9):ఈ సమావేశం లో జీవన్ రెడ్డి మాట్లాడుతూ..ఎంపీటీసీ జడ్పీటీసీ స్థానిక సంస్థల ఎన్నికలలో రిజర్వేషన్ ప్రకారం ఎవరైతే పోటీ చేయాలనుకునే అభ్యర్థులు వారి యొక్క నామినేషన్ ప్రక్రియలో కుల ధ్రువీకరణ పత్రం తప్పకుండా నమోదు చేయాలి. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మేరకు జడ్పిటిసి స్థానాలకు ప్రతి మండలం నుంచి ముగ్గురి పేర్లను కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ప్రతిపాదించడం జరిగినది. కాంగ్రెస్ అధిష్టానం నుండి బీఫామ్ ఏ అభ్యర్థికి అయితే వస్తుందో వారు అధికారికంగా కాంగ్రెస్ పార్టీ నుండి అభ్యర్థిగా ఎన్నికలలో నిలిచి ఉంటారు. ఎవరైతే ఎంపిటిసి ఆశావాహుల అభ్యర్థులు ఉన్నారో ఏకాభిప్రాయానికి వచ్చి నిల్చునే అభ్యర్థిని బలపరచాలి.ఏ రాజకీయ పార్టీలోనైనా క్షేత్రస్థాయి లో కార్యకర్తలు బలంగా ఉంటేనే ఆ పార్టీ బలంగా ఉ ంటుంది. నా నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితంలో నేను రాజకీయంగా బలంగా ఉండటానికి కారణం క్షేత్రస్థాయిలో నా కోసం కష్టపడుతున్న నా పార్టీ కార్యకర్తలు మాత్రమే గతంలో టిడిపి బీఆర్ఎస్ ప్రభుత్వాలు ఉన్నప్పుడు కూడా జగిత్యాల నియోజకవర్గం లో మండల పరిషత్ జిల్లా పరిషత్ మున్సిపాలిటీలలో మనమే గెలిచాం.ఈ వచ్చే ఎన్నికలలో కూడా మనమే గెలవబోతున్నాం అభ్యర్థుల ఎంపిక కూడా కార్యకర్తల సూచన మేరకే జరుగుతుంది.వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో అభ్యర్థులను ఎంపిక చేసుకోవటం మరియు గెలిపించుకోవడం కార్యకర్తల బాధ్యత కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన పథకాలు జనంలోకి తీసుకెళ్ధాం., కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన ప్రజల లోకి తీసుకెళ్తూ స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేసే విదంగా ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కృషి చేయాలి.నా సుదీర్ఘ రాజకీయ జీవితంలో కాంగ్రెస్ కార్యకర్తల బలమే నా బలం.నా రాజకీయ జీవితంలో ఏ నిర్ణయం తీసుకున్న కూడా కార్యకర్తల సూచనల మేరకే నిర్ణయం తీసుకున్నాను.కాంగ్రెస్ కార్యకర్తల హక్కులు నిలబెట్టడమే నా బాధ్యత నా ప్రజా జీవితంలో నాకు ఎలాగైతే ఇన్ని రోజులు మీరు అండగా నిలిచారో మీకు అండగా నిలవాల్సిన బాధ్యత నాపై ఉంది.100కు 100% మన సూచనలకు అభిప్రాయాలకు అనుగుణంగానే నిర్ణయాలు ఉంటాయి.

# గండ్ర రాజు..గట్స్ ఉన్నోడు.!

## కోరుట్లలో గండ్ర రాజు 9 వ వర్ధంతి కార్యక్రమం








**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** కోరుట్ల చరిత్రలో 'గండ్ర రాజు'కంటూ కొన్ని పేజీలు ఉ న్నాయని..'గట్స్' నాయకుడిగా..కీర్తిగడించాడని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జి జువ్వాడి నర్సింగ్ రావు పేర్కొన్నారు.కోరుట్ల పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ గండ్ర రాజనర్సింగ్రావు 9వ వర్ధంతి చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద వారి సతీమణి మాజీ మున్సిపల్ కౌన్సిలర్ గండ్ర శిల్ప ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు రావు పాల్గొని నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గండ్ర రాజనర్సింగ్రావు ఈరోజు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని.. చిన్న వయసులోనే అత్యంత ప్రజాధరణను సంపాదించుకున్న నేతగా రాజు ఎదిగాడన్నారు.ఇంకా మరెన్నో శిఖరాలు అధిరోహించాల్సిన సమయంలో ఆయన అకాల మృతి చెంది మననుండి దూరమై 9వ వర్ధంతి చేసుకుంటున్నామంటే నమ్మలేక పోతున్నాననీ విచారం వ్యక్తం చేశారు. ఇప్పటికీ ఇంకా మన మధ్యనే ఉన్నట్టు వారి జ్ఞాపకాలు మనందరికి మదిలో మెదులుతున్నాయన్నారు.మున్సిపల్ వైస్ చైర్మన్ గా.. ఛైర్మన్ గా..కోరుట్ల అభివృద్ధి చెందడానికి అహర్నిశలు పాటుపడ నాయకుడని గుర్తుచేసుకున్నారు.

గండ్ర రాజు గ్రేట్ : కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్

కోరుట్ల పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ గండ్ర రాజనర్సింగ్రావు 9వ వర్ధంతి కార్యక్రమానికి కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ పాల్గొని నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గండ్ర రాజనర్సింగ్రావు చనిపోయి తొమ్మిదేళ్లయినా జనాల్లో ఇంత ఆదరణ ఉందంటే నిజంగా ఆయన చాలా గ్రేట్ అన్నారు. అతను తాను బతికున్న రోజుల్లో తాను నమ్ముకున్న వారికి ఎంత అండగా ఉన్నారో ఈ ఆదరణను చూస్తే అర్థమవుతోందన్నారు. నిజంగా అతను మన మధ్య లేకపోవడం నమ్మలేకున్నామన్నారు.ఈ కార్యక్రమంలో గండ్ర శిల్ప,ఆయన కూతురు డాక్టర్ దీప్షిక,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, మాజీ కౌన్సిలర్ లు, నాయకులు..అన్నం అనిల్, ఎంబేరి. నాగభూషణం, ఆడెపు మధు రుద్ర శ్రీనివాస్, సోగ్రబి,నాయకులు అక్బర్, ఖయ్యూం,రాజారెడ్డి, సేనాపతి,ఆకుల రంజిత్,గుర్రాల ప్రవీణ్,నయీం, వాసిద్, తెడ్డు విజయ్,ఆనంద్,విజయ్ పసుల కృష్ణ ప్రసాద్, రిజ్వాన్,ముత్యాల నాగరాజు, రఘువరన్, శ్రీకాంత్, వెంకటేష్,రాజు, మనోజ్,ద ారిశెట్టి రాజేష్,అతిక్ తదితరులతో పాటు, కోరుట్లపట్టణ నాయకులు పాల్గొన్నారు.